
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 240 పేజీలు : 10+4 వెల : 6.50


ప్రపంచ ఆవిష్కరణల సూచిలో భారత్ 40వ ర్యాంకు 3లో

చెరుకూరి వీరయ్య అంత్యక్రియలు నేడు 6లో

హైదరాబాద్‌లో వైభవంగా సాగిన గణనాథుల శోభాయాత్ర

వేలాది గణేశ విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకకు అసంఖ్యాకంగా తరలివచ్చిన భక్తజనం

అడుగడుగునా పోలీసు భద్రతతో భారీ ఏర్పాట్లు


గురువారం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో ఘనంగా నిమజ్జనమైన ఖైరతాబాద్ మహాగణపతి

# మహాగణపతి 'సాగర్' శయనం

**హైదరాబాద్, సెప్టెంబరు 28,ప్రభాతవార్త:** వెళ్ళి రావయ్యా గణపయ్య..మళ్ళీ రావయ్య గణపయ్య అంటూ..ఖైరతాబాద్ మహాగణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. పదకొండు రోజులపాటు పూజలు అందుకున్న గణేషుడు తల్లిఒడికి చేరుకున్నారు. అర్ధరాత్రి 2గంటలకు కలశం పూజ నిర్వహించిన తర్వాత గణనాధుడిని ట్రాలిపైకి ఎక్కించే పనులను ప్రారంభించారు. అనంతరం ఉదయం 6.15గంటలకు శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. సుమారు 8గంటల తర్వాత సరిగ్గా 1.28 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో గణనాథుడి నిమజ్జనం పూర్తయ్యింది. మహాగణపతి నిమజ్జన ప్రక్రియను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. దీంతో హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. గణపతి బప్పా మోరియా ..లాలా లడ్డూ చోరియా నినాదంతో భక్తులు పులకరించి పోయారు. గణనాథుడు ఎన్టీఆర్ ≫2

రూ.1.26 కోట్లు పలికిన బండ్లగూడ గణపతి లడ్డూ 3లో

హరిత విప్లవ పితామహుడు

# స్వామినాథన్ ఇకలేరు

మెలిమి వరి వంగడ సృష్టికర్తగా ఖ్యాతి

84 డాక్టరేట్లు పొందిన 'పద్మభూషణు'డు

రామన్ మెగసెసె, ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ పురస్కారాలు అందుకొన్న వ్యవసాయ శాస్త్రజ్ఞుడు

రేపు చెన్నైలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



**చెన్నై, సెప్టెంబరు 28:** హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ (98) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో గురువారం ఉదయం 11 గంటలకు తన నివాసంలో తుది శ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సన్నిహిత వర్గాలు ≫2

# ఆ నలుగురు.. ఎవరో!

బిఆర్ఎస్‌లో పెండింగ్ సీట్లపై తర్జనభర్జన

మూడు, నాలుగు చోట్ల అభ్యర్థుల మార్పు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్28:** బిఆర్ఎస్ ప్రకటించిన అసెంబ్లీ తొలి(115) జాబితాలో ముగ్గురు లేదా నలుగురు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.స్థానికంగా తాజా సర్వేలు, కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను బట్టి మార్చవచ్చునని తెలుస్తోంది. ఇదే సమయంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు స్థానాల అభ్యర్థులను ప్రకటించేందుకు కూడా కసరత్తు జరుగుతోంది. జనగామ,నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి నుంచి బరిలో నిలిచేదెవరు? అనేదానిపై చర్చ జరుగుతోంది. అక్టోబర్ 2వ వారంలోపు అభ్యర్థులపై స్పష్టత ఇచ్చేందుకు అధిష్ఠానం తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. అసంతృప్తులను దారికి తెచ్చుకునేందుకు బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జ్వరం కారణంగా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అక్టోబర్ మొదటి వారంలో ఆయన కోలుకోని ఎన్నికలపై దృష్టి పెట్టనున్నారు. అక్టోబర్ 10 లోపు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈలోగా అసంతృప్తులను దారికి తెచ్చుకునేందుకు మంత్రి కెటిఆర్ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, అభ్యర్థి కడియం శ్రీహరితో చర్చలు జరిపారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చినప్పటికీ రాజయ్య మాత్రం మాట మార్చారు. శ్రీహరితో తనకు చర్చలు జరగలేదని పేర్కొన్నారు. జనగామ సీటును ఇంకా ఖరారు చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఇవ్వాలనే అంశంపై సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డి, టికెట్ ఆశిస్తున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో చర్చించారు. అయితే ఏం చెప్పారనేది ఇప్పటికీ సస్పెన్స్‌గానే మిగిలిపోయింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దాదాపుగా టికెట్ ఖరారైందని తెలుస్తోంది. అయితే ముత్తిరెడ్డిని, రాజయ్యను బుజ్జగించేందుకు సిఎంకెసిఆర్ రాజీ ఫార్ములాను సిద్ధం చేశారని సమాచారం. ఈ మేరకు పల్లా రాజరేశ్వరెడ్డికి ముత్తిరెడ్డితో సయోధ్య కుదుర్చనున్నారు. తర్వాత ముత్తిరెడ్డికి ఆర్టీసి చైర్మన్ పోస్టు, స్టేషన్‌ఘన్‌పూర్ రాజయ్యకు రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవి ఇస్తారని ≫7


గురువారం ఢిల్లీలో మైనంపల్లికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే. చిత్రంలో మాణిక్ ఠాక్రే, రేవంత్ తదితరులు

కాంగ్రెస్‌లో చేరిన

# మైనంపల్లి, వేముల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్28:** ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నేతలు గురువారం కాంగ్రెస్ గూటికి చేరారు. మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాత్రి ఢిల్లీలో ఎఐసిసి జాతీయఅధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎఐసిసి తెలంగాణ వ్యవహారాలఇన్‌చార్జ్ మాణిక్ రావుఠాక్రే తదితరులు పాల్గొన్నారు. తన కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదన్న కారణంతో ≫2

## ఎలాంటి అవకతవకలు జరగలేదు..

గ్రూప్-1 ప్రిలిమ్స్‌పై టిఎస్‌పిఎస్సీ వివరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 28:** జూన్11న జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని టిఎస్ పిఎస్సీ వివరణ ఇచ్చింది. 258 పేపర్లు అదనంగా వచ్చాయన్న ఆరోపణలపై వివరణ ఇస్తూ గురువారం ప్రకటన జారీ చేసింది.' పరీక్ష రోజు కలెక్టర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రకటన ఇచ్చాం. 2,33,248 మంది పరీక్ష రాసినట్లు తెలిపాం. పారదర్శకత కోసం ఇదే విషయం మీడియాకు చెప్పాం.ఓఎంఆర్ స్కానింగ్‌లో 2,33,506 మంది పరీక్ష రాశారని తేలింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ 33 జిల్లాల్లో 994 కేంద్రాల్లో నిర్వహించాం. అనేక జిల్లాల్లో లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. లక్షల మంది రాసినప్పుడు అంకెల్లో స్వల్ప మార్పులు సహజమే.స్కానింగ్ తర్వాత తుది సంఖ్య ప్రకటించాం. పరీక్ష తర్వాత కొన్ని పేపర్లు కలిపేందుకు ఆస్కారమే లేదు. గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణలో ఎలాంటి అవకతవకలు లేవు' అని టిఎస్‌పిఎస్సీ తెలిపింది. ఎంతో పారదర్శకంగా పరీక్షను నిర్వహించామని ప్రకటనలో వివరాలు వెల్లడించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు సబబేనని హైకోర్టు బుధవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గతంలో ప్రశ్నపత్రాల లేకేజీ కారణంగా పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించినప్పుడు మరింత ≫2


రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో కిటెక్స్ పరిశ్రమకు శంకుస్థాన చేసిన మంత్రి కెటిఆర్

మరో రూ.1550 కోట్ల

# భారీ పెట్టుబడులు

రెండు కొత్త పరిశ్రమలకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన

12 వేల మందికి ఉపాధి అవకాశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్28:** తెలంగాణలో మరో రెండు తయారీ యూనిట్లకు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.1200 కోట్ల పెట్టుబడితో కిటెక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ఫైబర్ టు అపారెల్ తయారీ క్లస్టర్‌కు, రూ.350 కోట్ల వ్యయంతో సింటెక్స్ ఆధ్వర్యంలో పైపులు,వాటర్ ట్యాంకుల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన జరిగింది. రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో రోజుకు 7లక్షల దుస్తుల తయారీ సామర్థ్యంతో కిటెక్స్ క్లస్టర్ ఏర్పాటు కానుంది. 250 ఎకరాల విస్తీర్ణంలోని ఈ క్లస్టర్ ద్వారా దాదాపు 11వేల మందికి ≫2


ములుగు జిల్లాలో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు

ఇంటింటికి కెసిఆర్

# సంక్షేమ పథకాలు

కళ్యాణలక్ష్మి పథకానికి ములుగు స్ఫూర్తి

14 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు

రూ. 180 కోట్లతో వైద్య కళాశాల, రూ. 2.36 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మారుమూల గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, అందులో భాగంగానే ములుగు జిల్లాను సిఎం కేసిఆర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ములుగు జిల్లా లో గురువారం ఆయన మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సీతక్క, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి చైర్మన్ వి. ప్రకాశ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలో రూ. 180 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణ పనులు, రూ. 2 కోట్ల 36 లక్షల వ్యయంతో 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.21 కోట్ల 27 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని తంగెడి మైదానంలో లబ్దిదారులు గృహలక్ష్మీ, దళిత బంధు, జంగాలపల్లి గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ, అంగన్‌వాడీ టీచర్లకు పర్సనల్ కిట్ల పంపిణీ, భారీ వర్షాలకు పల్లెల్లో ఉత్తమ సేవలందించిన 11 మంది వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా నేడు సిఎం కేసిఆర్ నేతృత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే సమయంలో జడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీశ్వర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రాజకీయాలకతీతంగా ములుగును జిల్లాగా ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పాటుతో సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, ఎస్పీ భవనం నిర్మాణం, వైద్య కళాశాలను మంజూరు చేశారని, వచ్చే సంవత్సరం నుంచి ములుగు జిల్లాలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ళకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు ఉద్యమ సమయంలో (2002) కేసిఆర్ ములుగు జిల్లా గుర్తూరు తండాకు వచ్చిన సందర్భంగా ఇల్లు కాలిపోయి నష్టపోయిన కీమా నాయక్ బిడ్డ పెళ్లి చేయలేక పోతున్నానని తెలుపగా, కేసిఆర్ తన స్వంత ఖర్చులతో వివాహం జరిపారని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఏర ్పడిన తరువాత ఇప్పటి వరకు 12 లక్షల 71 వేల ఆడపిల్లల పెండ్లి కోసం 11 వేల కోట్ల రూపాయలు వెచ్చించి పెండ్లి కూతురు తల్లి పేరుమీద సిఎం అందజేస్తున్నారని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే సీతక్క, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ అంకిత్, శాసన మండలి సభ్యులు తాత మధుసూదన్, బండ ప్రకాశ్, ఎసీ ్ర గౌస్ ఆలం తదతరులు పాల్గొన్నారు.

# నిధులపైనా నిర్లక్ష్యమా?

60 శాతం ఖర్చు కాని నియోజకవర్గ అభివృద్ధి డబ్బు

కేటాయింపులు: రూ.4,150 కోట్లు

వ్యయం: రూ.1,641 కోట్లు మాత్రమే



**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులకు (సీడీఎఫ్) దిక్కులేకుండా పోతోంది. రాష్ట్రంలో అభివృద్ధి పనుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను ఖర్చు చేయడంలో ఎమ్మెల్యేలు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో అవి ఖర్చు కావడం లేదు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ కేటాయించిన నిధుల్లో కేవలం 40 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లు ప్రణాళికా విభాగం అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనుల కోసం 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు 4,150 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అయితే ఇందులో కేవలం 1,641 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ లెక్కన 60 శాతం నిధులను ఖర్చు చేయకుండా పోయాయి. ఫలితంగా రాష్ట్రంలోని శాసనసభా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి 611 కోట్ల రూపాయల విలువైన 17,683 ప్రాజెక్టులు ఇంకా నిశ్చల స్థితిలోనే ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ కింద రాష్ట్రంలోని ఒక్కో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయల చొప్పున మంజూరు చేస్తోంది. అయితే కొందరు శాసనసభ్యులు రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు రోడ్లు, పైప్‌లైన్లు వంటి కొన్ని రకాల పనులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తుండటం వివాదాస్పదమవుతోంది. తమ తమ నియోజకవర్గాల్లో తాగునీరు, ≫2

## జగిత్యాలలో ఘనంగా వినాయకుల శోభాయాత్ర

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భక్తుల నుండి నవరాత్రులు విశేష పూజలు అందుకున్న గణనాథులకు జగిత్యాలలోని చింతకుంట చెరువు వద్ద మున్సిపల్ ద్వారా ఏర్పాట్లు చేసిన క్రేన్ల ద్వారా వినాయకులను గురువారం భక్తులు గంగమ్మ ఒడికి చేర్చి పోయిరా గణపయ్య మళ్లీ రావయ్య అంటూ ఘనంగా వీడ్కోలు పలికి సాగనంపారు. టవర్ వద్ద గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతులకు స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి మెమోంటోలు అందించారు. మండపాల వద్ద గణేష్ చేతిలో పూజలందుకున్న లడ్డులకు నిర్వాహకులు వేలం పాటలు నిర్వహించారు.మొదటి రోజు బుధవారం 264 గణపతులను నిమజ్జనం చేశారు. జగిత్యాల పట్టణంలోని వాడ,వాడల నుండి అందంగా అలంకరించిన వాహనాల ద్వారా వినాయకుల శోభాయాత్ర పాతబస్టాండ్, తహశీల్ చౌరస్తా,టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు వద్దకు చేరుకోగా అక్కడ ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి పర్యవేక్షణలో సిఐలు,ఎస్సైలు,పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేశారు.చింతకుంట చెరువుతో పాటు జగిత్యాల చుట్టూ పక్క ప్రాంతాల్లోని చెరువుల్లో వినాయకులను గురువారం రెండో రోజు సుమారు 600 పైనే వినాయకులను నిమజ్జనం చేశారు.జగిత్యాల పట్టణంతో పాటు మున్సిపల్ పట్టణాల్లో జిల్లా వ్యాప్తంగా వినాయకుల శోభయాత్ర భక్తుల వివిధ వేషాదారణులు,డప్పు,చప్పుల్లా మధ్య ఘనంగా నిర్వహించి భక్తి,శ్రద్దలతో చివరిసారి పూజలుచేసి జైబోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ భక్తులు చెరువుల్లో నిమజ్జనం చేశారు. తదితరులు గణపతికి చివరి పూజలు చేసి అందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు.


గురువారం జగిత్యాల వీధుల్లో గణేశ శోభాయాత్ర దృశ్యం



ఎంఎస్ స్వామినాథన్‌తో ప్రధాని మోడీ (ఫైల్)

## దేశ 'వ్యవసాయ తలరాత'ను మార్చిన ఘనుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఇసుక నేలల్లోనూ పసిడి రాసులు పండించవచ్చని నిరూపించిన శాస్త్రవేత్త, అధిక దిగుబడులిచ్చే కొత్త వంగడాల సృష్టికర్త. ప్రజలు పస్తులుండే దుస్థితి పోవాలని పరితపించిన వ్యక్తి. రైతులకు గిట్టుబాటు ధర మొదలు వ్యవసాయంలో అధిక దిగుబడులు, మార్కెట్‌లో సంస్కరణలకు నిరంతరం కృషిచేసిన హరిత విప్లవ పితామహుడు. వ్యవసాయ స్వయంసమృద్ధికి నిరంతరం కృషిచేసిన హరిత విప్లవ పితామహుడు. వ్యవసాయ స్వయంసమృద్ధికి నిరంతరం కృషి చేస్తూ దేశ వ్యవసాయ పద్ధతుల ముఖచిత్రాన్నే మార్చిన కర్షక పక్షపాతి. కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచ వ్యవసాయ రంగానికి దశాదిశను చూపిన డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ప్రస్థానం. అధిక దిగుబడులను ఇచ్చే గోధుమ, వరి రకాలను అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించారు. ఆయన చేసిన కృషి భారత్‌లో హరితవిప్లవానికి నాంది పలికింది. భారత వ్యవసాయ పద్ధతుల ముఖచిత్రాన్నే మార్చివేసింది. కోట్ల మందికి ఆహార భద్రతను కల్పించింది. భారత వ్యవసాయ రంగంలో స్వామినాథన్ చూపిన ప్రభావం దేశ సరిహద్దులు దాటింది. ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌డైరెక్టర్ జనరల్‌తో పాటు అనేక వ్యవసాయ ఆధారిత అంతర్జాతీయ కేంద్రాలకు అధిపతిగా పనిచేసిన ఆయన వ్యవసాయంతో పాటు పర్యావరణ సమస్యలపైనా దృష్టి సారించారు. 1970లో భారత వ్యవసాయంలో విప్లవాత్మకమార్పులకు కృషి చేసిన ఆయన్ను ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ఫాదర్ ఆఫ్ ఎకనామిక్ ఎకాలజీగా పేర్కొంది. ప్రపంచ వ్యవసాయ రంగంపై ఆయన చూపిన ప్రభావానికి గాను ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులతో పాటు దాదాపు 84 డాక్టరేట్లు ఆయను వరించాయంటే స్వామినాథన్ ఘనతను అర్థం చేసుకోవచ్చు. ఇలా టైమ్స్ 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతుల్లో టాప్ 20లోనూ ఆయన నిలిచారు. వ్యవసాయం లాభసాటిగా మారాల్సి ఉందని అప్పుడే యువరైతులు ఈ రంగంలో కొనసాగడం, కొత్తవారు ఆకర్షితులవడం జరుగుతుందని ఎంఎస్ స్వామినాథన్ చెబుతుంటారు. వ్యవసాయ విధానాల రూపకల్పన ప్రక్రియలో రైతులు, విధానకర్తల మధ్య తగినంత చర్చ జరగడంలేదన్నది ఆయన అభిప్రాయం. ఇలాంటి చర్యలన్నీ మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కోరుకున్నారు. రైతులకు ఆదాయం సుస్థిరత దక్కేలా చూడటం ముఖ్యమని భావించేవారు. ఇందుకోసం రైతు అనుకూల మార్కెట్ విధానం అవసరమనేవారు. రైతుల బాగోగుల్ని నిర్ణయించేవి రుతుపవనాలు, మార్కెట్‌లేనని డాక్టర్ స్వామినాథన్ బలంగా విశ్వసించారు.

## కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి, వేముల

మైనంపల్లి ఇటీవల బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మైనంపల్లి హన్మంతరావుకు మల్కాజిగిరి అసెంబ్లీ టికెట్, ఆయన కొడుకుకు మెదక్ టికెట్ ఖరారైనట్లు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 27న ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆయన ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌లో చేరారు. ఎంతోకాలంగా కాంగ్రెస్ జెండా మోస్తూ, కేడర్‌ను కాపాడుకుంటూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసి... టికెట్ తమకే వస్తుందన్న ధీమాలోఉన్న కాంగ్రెస్ ముఖ్యనాయకులు పరిస్థితి తాజాపరిణామాలతో ఆగమ్మగోచరంగా మారింది. కొత్త అభ్యర్థులకే కాంగ్రెస్ టికెట్ లభిస్తే ఎన్నికల్లో పోటీ చేయాలని తహతహలాడుతూ దరఖాస్తు చేసిన వారి నుంచి అసమ్మతి ఎగిసిపడే అవకాశాలు ఉన్నాయి. టికెట్ రేసులో ముందు వరుసలో ఉన్న ముఖ్యమైన లీడర్లకు పార్టీ అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పోస్ట్‌ల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి పార్టీ ఖరారు చేసే అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని నచ్చచెబుతున్నట్లు సమాచారం.

### లోకేష్ 'యువగళం'
## పాదయాత్ర వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వాయిదా పడింది. ఈ నెల9వ తేదిన మాజీ సీఎం చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో నిందితునిగా చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. దాంతో నారా లోకేష్ అదే రోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిపివేసారు.

అనంతరం ఆయన ఢిల్లీలో మకాం చేసారు. అక్కడ వివిధ రాజకీయ పక్షాల మద్ధతును చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా కూడకడుతున్నారు. రాష్ట్రపతిని కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసారు. మరో పక్క తండ్రి విడుదల కోసం న్యాయపోరాట అంశాల్లోను ఆయన బిజీగా ఉంటూ వచ్చారు. ఈ క్రమంలో తాను నిలిపివేసిన పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

టీడీపీ రాష్ట్ర పార్టీ ఆయన పాదయాత్రను ఈ నెల 29 రాత్రి 8.15గంటలకు ఆయన ఎక్కడ నుంచి పాదయాత్ర ప్రారంభిసా్తరని షెడ్యూల్ ప్రకటించింది. ఈ పరిణామాల నడుమ అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సీఐడీ ఆయనను 14వ నిందితునిగా చేరుస్తూ న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. నారా లోకేష్ ఇందుకు తాను బెదిరేది లేదని ప్రకటించారు. హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు దాఖలు చేసారు.

ఈ నేపథ్యంలో ఆయనను పాదయాత్రను వాయిదా వేసుకోవాలని టీడీపీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు సూచన చేసింది. పార్టీ అగ్రనేత చంద్రబాబును ప్రభుత్వం ఇబ్బంది పడుతున్నందున ఢిల్లీలో న్యాయవాదులతో లోకేష్ సంప్రదింపులు చేయాల్సిన అవసరం ఉందని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనకు తెలిపింది.

వారి వాదనలతో ఏకీభవించిన నారా లోకేష్ పాదయాత్రను వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు.



గురువారం ముంబయిలో జరిగిన వినాయక శోభాయాత్ర దృశ్యం

## మహాగణపతి 'సాగర్' శయనం

మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్దకు 11.40కి చేరుకోగా గణనాథుడికి చివరి పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఖైరతాబాద్ మహాగణేషుడి శోభాయాత్ర అట్టహాసంగా కన్నుల పండుగగా సాగింది. ఉదయం పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవకమిటీ నిర్వాహకులు కోలాటాలు, డిజె పాటలతోగణేష్ మహారాజ్‌కి జై అంటూ యాత్ర ప్రారంభించారు. అనంతరం 9గంటలకు కు రాజ్‌ధూత్ చౌరస్తాకు ..9.30కు టెలిఫోన్‌భవన్‌కు చేరుకుంది. అనంతరం తెలుగు తల్లి ఫ్లైవర్ సచివాలయం మల్లింపు వద్దకు 10.25కు చేరుకుని అక్కడి నుంచి లుంబినిపార్కు మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది. ఆతర్వాత నిర్వాహకులు పూజలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. కాగా గతంలో ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం చివర్లో జరిగేది. కానీ ఈసారి మాత్రం ముందుగానే నిర్వహించారు.

**నిమజ్జనవేడులో పోలీసుల అదిరిపోయే డాన్స్..**

ఖైరతాబాద్ నిమజ్జన వేడుకల సందర్భంగా ఓఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. మహాగణపతి క్రేన్ నెంబర్ 4కు గణేషుడి శోభయాత్ర చేరుకోగానే నిర్వాహకులు పూజ, వెల్డింగ్ పనులను ప్రారంభించారు. దీంతో నిమజ్జనానికి సుమారు గంటకుపైగా సమయం ఉండటంతో ఉత్సక కమిటీ సభ్యులు డిజెల్లో సాంగ్స్ పెట్టుకుని డ్యాన్సులు చేస్తున్నారు. ఇదే సమయంలో అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు గుంపుగా ఏర్పడి ఉత్సవకమిటీ ప్రతినిధులతో కలిసి స్టెప్పులు వేశారు. దీంతో గణనాథుడి చూడటానికి వచ్చిన భక్తులకు మరింత ఉత్సాహంతో ఈలలు, కేకలు వేశారు. ఇందులో ఓపోలీస్ అధికారి వేసిన స్టెప్పులు హైలెట్‌గా నిలిచాయి. మైకేల్ జాక్సన్‌లా మారి అదిరిపోయే స్టెప్పులు వేశారు. దీంతో పోలీసుల డ్యాన్సుకు సంబంధించి వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మూరింది. వారి డాన్సు చూసిన నెటిజన్లు పోలీసులు స్టెప్పులకు ఫిదా అయ్యారు.

**ఘనంగా బాలపూర్ గణేషుడి నిమజ్జనం ..**

బాలపూర్ గణేషన నిమజ్జనం హుస్సేన్‌సాగర్‌లో ఘనంగా పూర్తి చేశారు. క్రేన్‌నెంబర్ 13వద్ద బాలపూర్ గణేషుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్‌రెడిడన ఆలయ కమిటీ సభ్యులు నిమజ్జనం చేశారు. గురువారం ఉదయం నుంచి దాదాపు 20కిలోమీటర్లకుపైగా శోభయాత్ర అనంతరం హుస్సేన్‌సాగర్‌కు చేరుకుని నిమజ్జనం పూర్తిచేశారు.



గురువారం చార్మినార్‌వద్ద గణేశ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి

## హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ ఇకలేరు

వెల్లడించాయి. సుస్థిర ఆహారభద్రతకోసం అవిరళకృషిచేసిన స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకె సాంబశివన్ సర్జన్. మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత స్వామినాథన్ కూడా తండ్రి బాటలోనే మెడికల్ స్కూల్లో చేరారు. కానీ 1943లో బెంగాల్‌లో చోటు చేసుకున్న క్షామన్ని కళ్లారా చూసిన ఆయన, తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగువేశారు. త్రివేంద్రంలోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి డిగ్రీ పట్టా పొందిన ఆయన, ఆ తర్వాత మద్రాసు అగ్రికల్చరల్ కాలేజీలో చేరారు. అగ్రికల్చరల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఎఆర్ఐ)లో పిజి చదివారు. పిజి పూర్తయిన తర్వాత స్వామినాథన్ యుపిఎస్సీ పరీక్ష రాసి ఐపిఎస్‌కు అర్హత సాధించారు. కానీ ఆ అవకాశాన్ని వదులుకుని యునెస్కో ఫెలోషిప్‌తో నెదర్లాండ్స్‌లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చేరారు. అక్కడ బంగాళదుంప జన్యుపరిణామంపై అధ్యయనం చేశారు. అక్కడి నుంచి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేశారు. కొంతకాలం అక్కడ పనిచేసిన ఆయన, 1954లో భారత్‌కు తిరిగొచ్చి ఐఎఆర్ఐలో శాస్త్రవేత్తగా రీసెర్చ్ కొనసాగించారు. 1972-79 మధ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరించారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాలో కీలక పాత్ర పోషించారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను వ్యవసాయ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఆ తర్వాత 1987లో చెన్నైలో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌స్థాపించారు. ఇందుకు ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతి అందుకున్నారు. 84 డాక్టరేట్లు ఉన్న స్వామినాథన్‌కు 1971లో రామన్‌మెగసేసే అవార్డు, 1986లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డును దక్కించుకున్నారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషన్, ఇందిరాశాంతి బహుమతి, ఇందిరా జాతీయ స మైక్యతా పురస్కారాలు కూడా స్వామినాథన్ సొంతం అయ్యాయి. స్వామినాథన్‌కు భార్య మీనా, ముగ్గురు కుమార్తెలున్నారు. వారి పేర్లు సౌమ్య స్వామినాథన్, మధుర స్వామినాథన్, నిత్యాస్వామినాథన్‌లు. హరిత విప్లవ పితామహుడుగా పేరుపొందిన స్వామినాథన్ దేశ ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి ఎంతోకృషిచేసారు. వరి వంగడాల్లో ఎక్కువ దిగుబడి వచ్చే వాటిని సృష్టించారు. దీనితో ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు లేకుండాపోయింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఆహార ఉత్పత్తిలో చాలా వెనకబడి ఉంది. ఆ సమయంలోనే హరిత విప్లవం చేపట్టి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ప్రయోగాలు పరిశోధనలతో సరికొత్త వంగడాలను సృష్టించిన స్వామినాథన్ వ్యవసాయ విధానాల్లో కూడా మార్పులు తెచ్చారు.

**30వ తేదీ చెన్నైలో అంత్యక్రియలు**

హరిత విప్లవ పితామహుడు, సుస్థిర ఆహారభద్రతకు కృషిచేసిన శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు పూర్తి అధికార లాంఛనలతో అంత్యక్రియలు జరుగుతాయని తమిళనాడుప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ ఒక ప్రకటనచేస్తూ తన శాస్త్రవిజ్ఞాన పరిశోధనలతో సుస్థిర ఆహారభద్రతకు కృషిచేసిన మహనీయునికి తమిళనాడు ప్రభుత్వం గౌరవ సూచకంగా పోలీసు లాంఛనాలతో అంతిమ నివాళుల ర్పిస్తుందని తెలిపారు. ఈనెల 30వ తేదీ స్వామినాథన్ అంత్యక్రియలున ఇర్వహించనున్నట్లు స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ అధికారప్రతినిధిప్రకటించారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 98వ ఏట చెన్నైలోని తన నివాసంలో గురువారం ఉదయం 11.20 గంటలకు తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

### మరో రూ.1550 కోట్ల
## భారీ పెట్టుబడులు

ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. అందులో 80శాతం మంది మహిళలే ఉపాధి పొందనున్నారు. 2024 డిసెంబర్ నాటికి మొత్తం రూ.1200 కోట్లతో క్లస్టర్ అభివృద్ధి చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తన పెట్టుబడులను భారీగా విస్తరించి, పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టిన కిటెక్స్ సంస్థకి మంత్రి కెటిఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కిటెక్స్ సంస్థకు అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చందనవెల్లి పారిశ్రామిక పార్కులో రూ.350 కోట్ల పెట్టుబడితో సింటెక్స్ సంస్థ వాటర్ ట్యాంకులు, పీవీసీ పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో సంస్థ ఒప్పందం కుదుర్చుకొంది. యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వివిధ రకాల పీవీసీ పైపులు, ఫిటింగ్స్ తయారీ కోసం రానున్న మూడేళ్లలో కంపెనీ పెట్టుబడి పెట్టనుంది. వెల్‌స్పన్ సంస్థ ఆధ్వర్యంలో సింటెక్స్ తయారీ యూనిట్ ఏర్పాటును మంత్రి కెటిఆర్ స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు వెల్‌స్పన్ సంస్థను కొత్త యూనిట్ ప్రారంభించేలా చేశాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ కేంద్రంగా తమ కార్యకలాపాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వెల్‌స్పన్, వరల్డ్ చైర్మన్ బికె గోయాంక తెలియజేశారు.

## వారం - వర్జ్యం

29-9-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, వర్షఋతువు, బహుళపక్షం
పౌర్ణమి మ.3.27, ఉత్తరాభాద్ర రా.11.18,
వ.ఉ.10.24-11.50,
దు.ఉ.8.22-9.10,
2) మ.12.21-1.09,
శుభసమయం-ఉ.6.30-7.05,
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వారఫలం

**మేషం :** వస్తువులను గానీ, నగలనుగానీ ఇచ్చి పుచ్చుకుంటారు. పనులు సాఫీగా జరుగుతాయి.

**వృషభం :** రహస్య ఒప్పందాలను చేసుకుంటారు. వ్యాపారపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు లాభిస్తాయి. నిదానమే ప్రధానమన్న సూత్రాన్ని పాటిస్తారు.

**కర్కాటకం :** టీం వర్క్‌ను టీం స్పిరిట్‌తోనే పూర్తి చేస్తారు. ఆరోగ్యం నలతగా ఉంటుంది.

**సింహం :** సభలు, సమావేశాలకు ఆహ్వానాలను అందుకుంటారు. ఉద్యోగంలో స్థాయి పెరుగుతుంది.

**కన్య :** తాత్కాలిక ప్రయోజనముల కొరకు కొందరితో కలిసి పనిచేయుట తప్పక పోవచ్చు.

**తుల :** ఆర్థికమైన సర్దుబాట్లను నేర్పుగా చేయగలుగుతారు. లావాదేవీలలో అనుకూలత ఏర్పడుతుంది.

**వృశ్చికం :** వ్యాపార వృత్తి వ్యవహారములు క్షణం తీరిక లేకుండా చేస్తాయి.

**ధనుస్సు :** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. ఆత్మీయులతో సమాలోచనలు సాగిస్తారు.

**మకరం :** రాజకీయాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. మీ శ్రమ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం :** ప్రమోషన్ లేక మీకు అనుకూలమైన బదిలీ లభించే సూచనలున్నాయి.

**మీనం :** విధుల నిర్వహణలో మీరు చూపే శ్రద్ధ పలువురి ప్రశంసలను అందుకుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో0, హైదరాబాద్

### ఎలాంటి అవకతవకలు
## జరగలేదు..

జాగ్రత్తలు తీసుకుని ఉండాల్సిందని, అలా తీసుకున్నట్లు కనిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్ పిఎస్సీ) దాఖలు చేసిన అప్పీలును కొట్టివేసింది. పరీక్షను రద్దు చేసి తిరిగి నిబంధనల ప్రకారం నిర్వహించాలన్న సింగిల్ జడ్జి నిర్ణయం సమర్థనీయమేనని జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌ల ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## నిధులపైనా నిర్లక్ష్యమా?

డ్రైనేజీ పైపులైన్లు, పబ్లిక్ హెల్త్ కేర్ భవనాలు, పాఠశాల భవనాలు, ట్యాంకులు, సిసి రోడ్లు, సిసిటివిలు, హరితహారం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, వీధిలైట్లు తదితర పనులను నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి చేపట్టే వీలుంది. ఎమ్మెల్యేలకు మంజూరైన మొత్తంలో 40 శాతం హరితహారానికి, మరికొంత ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే తరచుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఉండటం లేదని ప్రణాళికా విభాగం అధికారులు అసంతృప్తితో ఉన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 105 కోట్ల రూపాయలు, 2021-22 సంవత్సరంలో 195 కోట్ల రూపాయలు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 161 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఇంకా చేపట్ట లేదు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంకో 11 కోట్ల రూపాయలు ఇంకా ఖర్చు చేయకుండా పెండింగ్‌లో ఉంచడం విశేషం. దీంతో నియోజకవర్గ అభివృద్ధి నిధుల వినియోగం అవుతున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తం చేపట్టే పనులు సంబంధిత జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందాల్సి ఉంది. మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి శాసనసభ్యులు తమ ప్రతిపాదనలను సమర్పించినప్పుడు మెజారిటీ పనులు పూర్తి కాలేదని అధికారుగు చెబుతున్నారు. చాలా మంది శాసనసభ్యులు తమ ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడంలో విఫమవుతున్నారని, కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను సైతం పర్యవేక్షించడం లేదని అంటున్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/09/23

**DAY - SINGAM SERIES Dr No:206**
1st Prize Rs.100000/- 497223
2nd Prize Rs.7000/- 83308
3rd Prize Rs.3500/-
09583 22072 34517 40982 42510
44832 53292 57988 62674 89738
4th Prize Rs.200/-
0974 2489 2824 3596 5374 5706 8549
8555 9569 9662
5th Prize Rs.100/-
0827 4304 4848 6023 7472 7480 7683
7807 8173 9218
6th Prize Rs.50/-
0036 1142 2767 3910 5820 8218 9177
0108 1148 2826 3989 5836 8310 9238
0246 1154 2964 4142 6391 8312 9278
0308 1185 3001 4204 6796 8466 9567
0535 1220 3231 4248 6985 8473 9809
0622 1313 3304 4451 7103 8474 9841
0655 1430 3310 4621 7133 8516 9869
0808 1584 3388 4663 7160 8552 9886
0892 1620 3430 4855 7179 8615 9910
0905 1778 3503 4876 7345 8640 9938
0928 1906 3533 5402 7469 8969
1011 1910 3539 5484 7682 9086
1070 2276 3714 5496 7716 9117
1082 2523 3785 5719 7731 9167
1134 2601 3856 5808 8080 9171

**DAY - KUIL SERIES Dr No:206**
1st Prize Rs.100000/- 374855
2nd Prize Rs.7000/- 88592
3rd Prize Rs.3500/-
01365 11210 11371 30569 36364
59526 65072 95531 96229 98234
4th Prize Rs.200/-
0247 0979 2426 2765 3943 4333 4985
5658 6693 6740
5th Prize Rs.100/-
0301 0461 2117 3174 3734 6064 7110
7227 8035 8925
6th Prize Rs.50/-
0286 1453 2887 4079 5607 7457 8841
0349 1605 2914 4313 5990 7760 9177
0453 1696 2992 4544 6474 7815 9320
0479 1705 3004 4854 6502 7992 9352
0554 1715 3140 4888 6567 8001 9385
0699 2045 3197 4995 6678 8039 9419
0725 2199 3235 5080 6727 8162 9549
0972 2240 3258 5141 6734 8288 9638
1010 2287 3384 5154 6810 8421 9694
1011 2343 3544 5192 7035 8514 9805
1194 2422 3632 5240 7225 8602
1208 2466 3682 5248 7236 8618
1230 2564 3686 5278 7253 8729
1417 2611 3823 5330 7268 8746
1443 2870 3842 5471 7271 8824

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/09/23

**DAY - ROSA SERIES Dr No:206**
1st Prize Rs.100000/- 336760
2nd Prize Rs.7000/- 10504
3rd Prize Rs.3500/-
05663 08932 21481 22897 25835
41586 43833 53457 91286 97181
4th Prize Rs.200/-
0114 4501 5112 6016 7074 7342 7575
8395 9790 9979
5th Prize Rs.100/-
0389 2286 2606 2879 3055 3751 4863
8925 9373 9433
6th Prize Rs.50/-
0038 1930 3843 5203 6185 7674 8924
0181 2121 3845 5339 6202 7926 9048
0265 2378 3892 5479 6241 8043 9074
0316 2379 3946 5517 6258 8128 9559
0581 2408 4127 5635 6448 8144 9604
0734 2741 4187 5643 6499 8148 9646
0847 2792 4228 5673 6567 8229 9652
1083 2806 4341 5753 6762 8299 9756
1230 2908 4459 5847 6776 8460 9771
1555 2967 4693 5881 6795 8489 9991
1584 3171 4751 5883 6993 8528
1772 3274 5095 5919 7306 8570
1784 3309 5168 5988 7618 8815
1828 3562 5175 6035 7630 8824
1916 3755 5192 6049 7638 8850

**DAY - DEAR SERIES Dr No:206**
1st Prize Rs.100000/- 573982
2nd Prize Rs.7000/- 24089
3rd Prize Rs.3500/-
19300 32732 75527 78528 80329
89061 89103 92057 94523 95517
4th Prize Rs.200/-
0585 1672 2316 2818 6003 7066 7508
8575 8816 9252
5th Prize Rs.100/-
0180 0462 0720 1217 3161 5827 7086
7632 9081 9357
6th Prize Rs.50/-
0067 1185 2853 4431 5553 7616 9208
0143 1302 2973 4491 5739 7635 9230
0149 1310 3033 4519 5755 7847 9381
0205 1312 3045 4526 6112 8082 9577
0520 1422 3109 4657 6136 8146 9680
0567 1549 3131 4722 6153 8153 9691
0580 1676 3163 4856 6240 8202 9725
0587 1739 3429 4869 6380 8348 9759
0704 2159 3494 4902 6457 8513 9806
0768 2314 3899 4916 6477 8522 9900
0873 2321 4088 5131 6494 8637
0882 2502 4274 5159 6813 8645
1039 2592 4323 5252 6873 8677
1118 2652 4363 5325 6909 9010
1167 2771 4390 5414 7511 9170

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/09/23

**DAY - THANGAM SERIES Dr No:206**
1st Prize Rs.100000/- 271312
2nd Prize Rs.7000/- 71732
3rd Prize Rs.3500/-
20950 22114 23686 34683 38856
43752 88061 89093 90969 94437
4th Prize Rs.200/-
1151 1218 4723 4733 5286 6462 6675
6958 6988 8382
5th Prize Rs.100/-
1427 1477 3589 3620 3788 4595 4726
8575 9072 9323
6th Prize Rs.50/-
0033 1106 2961 4720 6530 7664 9009
0260 1212 3013 4744 6771 7839 9048
0293 1216 3032 4877 6868 8045 9056
0302 1237 3089 4932 6878 8308 9121
0438 1648 3757 4935 6907 8485 9172
0469 1858 3786 5065 6928 8511 9316
0484 1930 4003 5474 7001 8578 9464
0497 2005 4034 5556 7162 8599 9710
0742 2074 4055 5629 7225 8653 9849
0982 2096 4152 5698 7305 8674 9910
0987 2264 4223 5832 7375 8725
1001 2293 4348 5909 7389 8736
1046 2354 4349 5984 7448 8830
1080 2816 4439 5987 7454 8906
1104 2853 4608 6007 7466 8958

**DAY - VAIRAM SERIES Dr No:65**
1st Prize Rs.50000/- 187880
2nd Prize Rs.7000/- 07753
3rd Prize Rs.3500/-
00525 01378 03003 07825 15774
21153 31804 37944 42796 51272
4th Prize Rs.200/-
0867 2901 3386 3759 5798 7211 7810
8931 9417 9443
5th Prize Rs.100/-
1187 2309 3757 5360 6063 6440 7661
7777 9244 9753
6th Prize Rs.50/-
0040 1389 2673 4661 6258 7544 8897
0207 1503 2751 4720 6260 7560 9052
0228 1559 2785 4846 6273 7618 9159
0252 1622 2973 5066 6378 7642 9300
0264 1706 3050 5075 6547 7739 9344
0420 1711 3137 5114 6575 7756 9438
0556 1747 3184 5281 6577 7928 9474
0671 1888 3353 5378 6722 7940 9681
0769 1964 3442 5400 6728 7978 9740
0873 2017 3465 5479 6734 8005 9758
0942 2214 3610 5556 6801 8076
0959 2268 3740 5778 6812 8681
1079 2500 3875 5836 7016 8761
1104 2512 4606 6119 7348 8814
1368 2573 4615 6222 7368 8853

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/09/23

**DAY - NALLANERAM SERIES Dr No:206**
1st Prize Rs.50000/- 359319
2nd Prize Rs.7000/- 94490
3rd Prize Rs.3500/-
02591 36329 40003 47000 51542
53055 57027 62856 68636 74882
4th Prize Rs.200/-
0065 1398 2383 4654 5094 5882 6648
8719 8970 9204
5th Prize Rs.100/-
0211 0276 0334 2281 4576 4957 5935
6623 7409 7611
6th Prize Rs.50/-
0041 1543 3671 4549 5552 7087 9062
0300 1638 3779 4555 5798 7523 9206
0410 1838 3839 4615 5917 7638 9377
0446 1987 3913 4689 5924 7696 9408
0570 2038 3958 4758 6261 7797 9612
0623 2273 3997 4876 6316 7825 9798
0650 2496 4046 4885 6339 8318 9846
0785 2660 4123 4918 6397 8356 9878
1170 2820 4124 4945 6426 8373 9882
1291 3003 4229 4964 6761 8381 9983
1307 3008 4300 4995 6785 8444
1377 3052 4335 5242 6786 8522
1428 3394 4415 5299 6829 8699
1489 3490 4419 5458 6885 8720
1519 3513 4478 5463 7057 8899

**DAY - MANI SERIES Dr No:65**
1st Prize Rs.50000/- 468738
2nd Prize Rs.7000/- 96971
3rd Prize Rs.3500/-
13063 26692 31239 32055 42645
53660 70958 78922 97194 99133
4th Prize Rs.200/-
0600 1865 2297 3357 4224 4676 6535
7752 8737 9389
5th Prize Rs.100/-
1830 2726 5192 6026 6638 7522 7929
7941 8457 9731
6th Prize Rs.50/-
0133 1818 3550 4660 5957 7606 8670
0229 1846 3607 4696 5985 7632 8773
0282 2064 3710 4767 6114 7655 8838
0296 2114 3778 4790 6276 7701 9099
0423 2166 3844 4924 6505 7969 9250
0499 2271 3997 5064 6542 8009 9292
0633 2318 4060 5152 6558 8092 9395
0866 2775 4098 5179 6586 8107 9401
1056 2776 4099 5313 6748 8213 9677
1135 2993 4149 5378 6863 8275 9702
1254 3121 4188 5422 6943 8285
1485 3160 4233 5602 6970 8346
1643 3224 4280 5673 7323 8370
1729 3249 4312 5674 7408 8432
1792 3441 4319 5718 7504 8555

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/09/23

**DAY - KUMARAN SERIES Dr No:206**
1st Prize Rs.50000/- 957213
2nd Prize Rs.7000/- 53396
3rd Prize Rs.3500/-
17939 41638 56429 63684 66977
72367 75902 87684 88556 90397
4th Prize Rs.200/-
0402 1717 2619 4531 5416 5659 6004
7332 7342 9303
5th Prize Rs.100/-
0509 6900 6972 7212 7472 8309 8791
9269 9866 9890
6th Prize Rs.50/-
0039 0870 2255 3980 5617 7222 9133
0254 0909 2352 3992 5749 7251 9138
0282 0961 2411 4072 5955 7550 9236
0291 1347 2708 4164 6145 8244 9248
0388 1395 2776 4473 6149 8377 9599
0435 1422 2898 4493 6268 8411 9601
0491 1538 2946 4580 6319 8413 9605
0598 1644 3036 4600 6401 8426 9705
0686 1648 3060 4675 6515 8478 9783
0701 1790 3066 4681 6582 8510 9802
0730 1793 3173 4922 6652 8583
0769 2068 3296 4938 6808 8594
0799 2100 3543 5010 6942 8744
0812 2167 3613 5220 7070 8852
0840 2221 3826 5540 7076 8899

**DAY - VISHNU SERIES Dr No:206**
1st Prize Rs.50000/- 265547
2nd Prize Rs.7000/- 84700
3rd Prize Rs.3500/-
08787 08999 09693 28823 37890
49791 52735 52834 78503 85791
4th Prize Rs.200/-
0525 1308 1437 2199 3966 4577 4995
6387 6880 8797
5th Prize Rs.100/-
0433 2775 2787 2799 3040 4853 5239
5876 5946 7650
6th Prize Rs.50/-
0385 1997 3122 4004 6464 8473 9473
0451 2011 3161 4117 6471 8502 9565
0482 2090 3197 4292 6485 8509 9599
0547 2461 3227 4520 6552 8736 9686
0604 2529 3255 4539 6630 8771 9706
1049 2673 3396 4618 6779 8805 9746
1061 2707 3525 4722 6878 8856 9788
1076 2742 3577 4760 6890 9026 9981
1396 2880 3666 5066 7127 9195 9990
1492 2999 3737 5200 7390 9241 9997
1511 3011 3870 5216 7391 9381
1523 3043 3888 5550 7941 9387
1610 3059 3912 5607 8182 9437
1725 3075 3947 6073 8337 9448
1729 3118 3995 6300 8448 9461

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/09/23

**SWARNALAXMI SERIES Dr No:206**
1st Prize Rs.50000/- 546546
2nd Prize Rs.7000/- 68619
3rd Prize Rs.3500/-
24500 35321 35720 46223 46947
57139 57802 79420 81346 92640
4th Prize Rs.200/-
0088 0493 1856 2153 3374 6224 7505
7744 8074 9285
5th Prize Rs.100/-
1969 2504 2619 2794 3918 5527 6939
7097 8553 9380
6th Prize Rs.50/-
0062 1838 3488 4781 6092 7542 8542
0202 1940 3521 4786 6200 7578 8571
0209 2001 3583 4787 6203 7631 8596
0269 2042 3689 4824 6314 7643 9167
0432 2528 3742 4957 6323 7733 9425
0581 2542 3770 5095 6345 7820 9505
0680 2591 3965 5174 6628 7850 9517
0703 2604 3966 5195 6719 7935 9774
0737 2733 4027 5337 7066 8044 9806
0838 2737 4242 5427 7079 8089 9855
0870 2834 4287 5658 7128 8128
0883 2948 4317 5673 7278 8159
0927 2969 4509 5859 7318 8193
1398 2982 4666 5865 7329 8327
1496 3104 4706 5866 7385 8518

**DAY - LION SERIES Dr No:65**
1st Prize Rs.50000/- 434121
2nd Prize Rs.7000/- 56328
3rd Prize Rs.3500/-
12731 23688 34644 45380 45860
56729 67312 78742 89749 91793
4th Prize Rs.200/-
0421 1687 2042 2534 2545 4714 8169
8288 8598 8658
5th Prize Rs.100/-
1851 3414 3937 4900 5384 5785 7634
8222 9504 9837
6th Prize Rs.50/-
0343 1383 2834 4970 6402 7918 9448
0362 1424 2840 5120 6411 7970 9496
0366 1670 2924 5164 6494 8022 9516
0443 1703 3408 5167 6739 8064 9532
0510 1800 3635 5182 6827 8087 9619
0599 1964 3671 5224 6883 8209 9635
0675 2116 3708 5281 6925 8416 9711
0684 2165 3757 5290 7126 8435 9732
0831 2236 3967 5361 7187 8459 9773
0897 2593 4367 5408 7296 8702 9922
0923 2694 4540 5511 7508 9096
1017 2735 4648 5561 7535 9138
1069 2776 4722 5711 7642 9152
1249 2778 4724 5989 7694 9244
1307 2826 4801 6295 7865 9368



## కీర్తినగర్ వడ్రంగులతో రాహుల్ చిట్‌చాట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ రోజు రోజుకూ కొత్తకొత్త అవతారాల్లో కనిపిస్తున్నాడు. ట్రాక్టర్‌తో దుక్కిదున్ని వరి నాట్లు వేసిన రాహుల్ ఇటీవలే రైల్వేస్టేషన్‌లో హమాలీలతో ముచ్చ టించడం తో పాటు కూలీ అవతారం కూడా ఎత్తారు. తాజాగా ఢిల్లీలోని అతి పెద్ద ఫర్నిచర్ మార్కెట్ కృతలి నగర్‌లోపర్యటించారు. అక్కడి వడ్రంగి పనివారిని కలిసి వారితోమాట్లాడారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పనిలో పనిగా ఫర్నిచర్ తయారీలో తాను కూడా ఒక చేయివేసారు. ఈ చిత్రాలను స్వయంగా రాహుల్ తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఈరోజు ఢిల్లీలోని కీర్తినగర్‌లో ఉన్న ఆసియాలోనే అతిపెద్ద ఫర్నిచర్ మార్కెట్‌కువెళ్లి కార్పెంటర్ సోదరులను కలిసాను. వారు చాలాకష్టపడే కార్మికులేకాదు. అద్భుత కళాకా రులు కూడా. వారినుంచి కొన్ని నైపుణ్యాలు, మెళకువలు తెలుసుకోవడంతో పాటు నేర్చుకోడానికి ప్రయత్నించా అని శీర్షికలో రాసారు.కాంగ్రెస్ ఈ చిత్రాల ను పోస్టుచేస్తూ భారత్‌జోడోయాత్ర కొనసాగుతోంది అని క్యాప్షన్ ఇచ్చింది.

## ప్రపంచ ఆవిష్కరణల సూచీలో భారత్‌కు 40వ ర్యాంకు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ప్రపంచస్థాయి కొత్త ఆవిష్కరణల సూచీలో భారత్ 40వ ర్యాంకుకు పెరిగింది. 2015లో భారత్ 81వ ర్యాంక్‌లో కొనసాగు తుండగా 2023నాటికి 40కి పెరిగింది. మొత్తం 132 దేశాల పరంగా 40వ ర్యాంకును నిలబెట్టుకుందని నీటి ఆయోగ్ ప్రకటించింది. ఆవిష్కరణల ర్యాం కింగ్‌లో స్థిరమైన మెరుగదల అపారమైన విజ్ఞాన వనరులు, శక్తివం తమైన పర్యావరణ వ్యవస్థ, ప్రభుత్వ, ప్రైవేటు పరిశోధనా సంస్థలుచేసినఅ ద్భుతమైన పనికారణంగా ఈ ర్యాంకు సాధించినట్లు కేంద్రం ప్రకటించింది. శాస్త్ర సాంకేతిక విభాగం, బయోటెక్నాలజీ, అంతరిక్షశాఖ, అణువిద్యుత్ ఉత్పత్తి విభాగం, మైయిటీ, టెలికమ్యూనికేషన్స్, వ్యవసాయ పరిశోధన విద్యా, ఆరోగ్యపరిశోధన విభాగాలు జాతీయస్థాయిలో ఆవిష్కరణల ప్రతిభా వ్యవస్థను సుసంపన్నంచేయడంలో కీలక పాత్రను పోషించినట్లు తేలింది. విద్యుత్ వాహనాలు, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ, అంతరిక్షం, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు మొదలైన వివిధ రంగాల్లో పాలసీ నేతృత్వంలోని ఆవిష్కరణలను తీసుకురావడానికి జాతీయ ప్రయత్నాల సాధ్యాసాధ్యాలను నిర్ధారించడానికి నీతి ఆయోగ్ అవిశ్రాంతంగా కృషిచేస్తోంది. జిల్లాలు, రాష్ట్రాల్లో పర్యావరణ వ్యవస్థ, మప్రపంచ స్థాయి ర్యాంకింగ్స్‌లో భారత్ స్థానాన్ని పర్యవేక్షించడం, మదింపుచేయడంలో కీలక కృషిచేస్తోంది. భారత పారిశ్రామిక సంఘాల సమాఖ్య (సిఐఐ) కూడా ఈ ఆవిష్కరణ ఆధారిత ఆర్థికవ్యవస్థలవైపు ముందుకుపోయేందుకు నీతి ఆయోగ్‌కు సహకరిస్తోంది. ఈ ఏడాది నీతి ఆయోగ్; సిఐఐ, ప్రపంచ మేధోసంపత్తి సంస్థ భాగస్వామ్యంతో ప్రపంచ ఆవిష్కరణలసూచీ 2023 శుక్రవారం విడుదలచేస్తోంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖులు అందరూ ఉంటారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ సుమన్ బేరి, సభ్యులు డా.వికె సారస్వత్, సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం, విపో డైరెక్టర్ జనరల్ డబారెన్ ట్యాంగ్; జిఐఐ హెడ్ డా.సచా వున్చ్ విన్సెంట్, సిసిఐ జాతీయ టెక్నాలజీ అవిష్కరణల విభాగం డైరెక్టర్ నౌషాద్ ఫోర్బ్స్, ఐఐఎం బెంగళూరు డైరెక్టర్ ప్రొఫెసర్ రిషీకేశ కృష్ణన్; సిఐఐ నేషనల్ కమిటీ కో ఛైర్మన్ అలోక్‌నందా జిఇ ఇండియా టెక్నాలజీ సెంటర్ సిఇఒ ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

# ఏరియల్ వ్యూ ద్వారా నిమజ్జనం పర్యవేక్షించిన మంత్రులు

- పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు మహమూద్‌అలీ, తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పండుగలు, ఉత్సవాల విశిష్టతను మరింత పెంపొందించే విధంగా ఏర్పాట్లను చేస్తూ ఘనంగా నిర్వహిస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలి పారు. గణేశ నిమజ్జనం సందర్భంగా ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి శోభాయాత్ర, నిమజ్జనాలను పరిశీలించారు. ముందుగా ఖైరతా బాద్ వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం చార్మినార్, మొజంజాహి మార్కెట్, అబిడ్స్ లిబర్టీ, తెలుగుతల్లి ఫ్లైఓవర్‌ల వద్ద శోభా యాత్రగా వస్తున్న విగ్రహాలకు స్వాగతం పలికారు. అనంతరం హుస్సేన సాగర్‌లో బోట్‌లో తిరుగుతూ నిమజ్జ నాన్ని పర్యవేక్షించారు. అదేవిధంగా మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో హోంమంత్రి మహమూద్‌ఆలీ, డిజిపి అంజనీకుమార్, హైదరాబాద్ కమిషనర్ సివి ఆనం ద్, జిహెచ్‌ఎంసి కమిషనర్‌లతో కలిసి ఏరియల్ వ్యూ ద్వారా నగరంలోని గణేశ విగ్రహాల శోభాయాత్ర, హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జనాలు జరుగుతున్న



ఏరియల్ వ్యూ ద్వారా గణేశ నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న మంత్రులు మహమూద్‌ఆలీ. తలసాని.


తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో నిర్వహించే గణేశ ఉత్స వాలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గణేశ శోభాయాత్ర నిమజ్జ నాల సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సంవత్సరం నగరంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 90వేల విగ్రహాలను ఏర్పాటు చేసారని తెలిపారు. శుక్రవారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా వీక్షించే 68 అడుగుల ఎత్తు గల ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం మధ్యాహ్నం వరకు పూర్తయిందని, భక్తుల అభీష్టం మేరకు ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసిందని వివరించారు. ఎంతో ఉత్సాహంగా భక్తులు విగ్రహాలను నిమజ్జన శోభాయాత్రను నిర్వహిస్తున్నారని అన్నారు.

పోలీసు, టూరిజం, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, ఆరోగ్య తదితర శాఖల అధికారుల సమన్వయంతో వ్యవహరిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని అన్నారు. నగరానికి చెందిన పోలీసు అధికారులు సిబ్బందే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా తీసుకువచ్చి బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోలు రూమ్ ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గొప్పగా నిర్వహించే విధంగా ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.

## స్వామినాథన్ మరణంతో పెద్దదిక్కును కోల్పోయిన దేశ వ్యవసాయ రంగం

**ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 28:** భారత హరిత విప్లవ పితా మహుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త,రామన్ మెగసెసే అవార్డు గ్రహీత,పద్మ విభూషణ్ ఎం.ఎస్ స్వామినాథన్ మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణంతో దేశ వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయిందని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధారిత భారత దేశంలో మెజారిటీ ప్రజల జీవనాధారం, దేశ ప్రజల సాంస్కృతిక జీవన విధానం వ్యవసాయ రంగంతో ముడిపడి వున్నదనే దార్శనికతతో,సాంప్రదాయ పద్దతిలో సాగుతున్న దేశీయ వ్యవసాయాన్ని ఎంఎస్ స్వామినాథన్ వినూత్న పద్దతుల్లో గుణాత్మక దశకు చేర్చారని సిఎం అన్నారు. ఆహారాభివృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించిందంటే అది ఎంఎస్ స్వామినాథన్ కృషితోనే సాధ్యమైందని సిఎం కెసిఆర్ అన్నారు. దేశ ప్రజల ప్రధాన ఆహార వనరులైన వరి,గోధుమ తదితర పంటలపై ఎం.ఎస్.స్వామినాథన్ చేసిన అద్భుతమైన ప్రయోగాలతో భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి హరిత విప్లవాన్ని సాధించిందని సిఎం కెసిఆర్ తెలిపారు. వ్యవసాయ రంగంలో వారు చేసిన పరిశోధనలు,సిఫారసులు దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని సిఎం అన్నారు. దేశ జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార భద్రత దిశగా దార్శనికతతో జీవిత కాలం కృషి చేసిన మొట్టమొదటి వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ అని సిఎం అన్నారు. దేశ జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార భద్రత దిశగా దార్శనికతతో జీవిత కాలం కృషి చేసిన మొట్టమొదటి వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ అని సిఎం అన్నారు. భిన్నమైన భౌగోళిక భూసార పరిస్థితులు కలిగి, దేశంలోని రాష్ట్రాల వారిగా ప్రజలు పండిస్తున్న పంటలపై వాటిని అభివృద్ధిపై విస్తృత పరిశోధనలు చేసిన ఎంఎస్ స్వామినాథన్ ప్రతి భారత రైతు హృదయంలో స్థిరస్థాయిగా నిలిచిపోతాడని సిఎం అన్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఎంఎస్ స్వామినాథన్ రాష్ట్రానికి రావడం,వారితో తాను రాష్ట్ర సచివాలయంలో సమావేశం కావడం మరిచిపోలేనని సిఎం అన్నారు. ఆ సందర్భంగా వారితో జరిగిన విస్తృత స్థాయి చర్చలో వారు చేసిన పలు సూచనలు అమూల్యమైనవని సిఎం తెలిపారు. ఉచిత విద్యుత్, ఎత్తిపోతలతో సాగునీటి రంగాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణను వారు ఎంతగానో ప్రశంసించారని సిఎం గుర్తు చేసుకున్నారు. రైతు సంక్షేమం కోసం,సమ్మిళిత వ్యవసాయ రంగ సుస్థిరాభివృద్ధి కోసం ఎంఎస్ స్వామినాథన్ చేసిన సిఫార్సులు వారి దార్శనికత ఒక రైతు బిడ్డగా తనను ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. ఒకనాడు ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యంతో,కరువు తాండవమాడిన తెలంగాణ నేలన నేడు పసిడి పంటలు పండుతుండటం వెనక,వ్యవసాయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణలో,పంటల ఉత్పత్తిలో తెలంగాణ నేడు దేశానికి ఆదర్శంగా నిలవడం వెనక ఎంఎస్ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం తెలిపారు. తెలంగాణ నేలలు అత్యంత సారమంతవైనవని, పాలకులు సరియైన దృష్టి సారిస్తే తెలంగాణ దేశానికే విత్త భాండాగారంగా విలసిల్లుతుందని చెప్పిన స్వామినాథన్ ఆకాంక్షలను ప్రభుత్వం నిజం చేసి చూపించిందన్నారు. వీలు చూసుకుని తెలంగాణ పర్యటనకు వస్తానని మాట ఇచ్చిన స్వామినాథన్ వారి ఆకాంక్ష తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం బాధను కలిగిస్తున్నదని సిఎం విచారం వ్యక్తం చేశారు. వారి మన్ననలు పొందడం రైతుబిడ్డగా, ముఖ్యమంత్రిగా తనకెంతో గర్వకారణమని సిఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



తన ఇంట్లోనే ప్లాస్టిక్ తొట్టిలో మట్టి గణేశ విగ్రహాన్ని వుంచి దానిపై నీళ్లు పోసి నిమజ్జనం చేసిన సిటీ కొత్వాల్ ఆనంద్

## ఇంట్లోనే గణేశ నిమజ్జనం చేసిన కొత్వాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 28: ప్రభాతవార్త:** గణేశ నిమజ్జనం గురించి అంద రికి తెలిసిందే. అంతేసి విగ్రహాలను ప్రతిష్ఠించి వాటిని కలుషితమైన నీరు వున్న ట్యాంక్‌బండ్ సహా ఇతర చెరువుల్లో తీసుకువెళ్లి విసర్జించడం విది తమే. అయితే దీనికి భిన్నంగా కొందరు వినాయక విగ్రహాలను ప్రతి ష్ఠించినచోటే నీటినిచిమ్మి విగ్రహాలపై వున్న మట్టి కరిగిపోయేలా చేయ డం, ఆ నీటిని పక్కనే గల మొక్కలకు అందేలా చేస్తుంటారు. ఇంకొందరు తమ ఇంట్లో ప్రతిష్ఠించే చిన్నపాటి విగ్రహాలను చిన్నపాటి పూలకుండిలో వుంచి నీళ్లుపోసి అందులోనే విగ్రహాలు కరిగిపోయేలా చేసి, ఆ తరువాత ఆ కుండిలో మొక్కలు నాటుతుంటారు. సిటీకొత్వాల్ ఆనంద్ సరిగ్గా ఇలాగేచేసి పౌరులతోపాటు ఇతరులకు సరికొత్త సందేశం ఇచ్చారు. జూబ్లీ హిల్స్‌లో తన ఇంట్లో 11 రోజులపాటు పూజలందుకున్న చిన్నపాటి మట్టి వినాయకుడికి కొత్వాల్ ఆనంద్ గురువారం చివరిసారిగా పూజలు నిర్వ హించారు. ఆ తరువాత ఆ విగ్రహాన్ని చిన్నపాటి కుండిలో వుంచి నీళ్ల పోశారు. ఆ విగ్రహం కొంత సమయం తరువాత పూర్తిగా నీటిలో కరిగి పోయింది. అనంతరం అందులో కమిషనర్ ఆనంద్ ఒక మొక్కను నాటా రు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ట్విటర్‌లో పంచుకున్నారు. సిటీ కొత్వాల్ ఆనంద్ తన ఇంట్లో ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహాన్ని ఇంట్లోనే కుండిలో వుంచి నీళ్లుపోసి నిమజ్జనంచేసి, ఆ కుండీలో మొక్క నాటడం అనేకమందిని ఆలోచింపచేసింది.

# హైటెక్ భద్రత మధ్య సాఫీగా గణేశ నిమజ్జనం

- అడుగడుగున పోలీసు పహారా, ఎక్కడికక్కడ సిసి కెమెరాల ఏర్పాటు
- డిజి కంట్రోల్, కమాండ్ కంట్రోల్ రూంల నుంచి నేరుగా పర్యవేక్షణ.. సాయంత్రం వేళ వర్షంతో ఇక్కట్లు



**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జంటనగరాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగిన సామూహిక వినాయక నిమజ్జనం హైటెక్ భద్రత, అధునా తన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం మధ్య సాఫీగా సాగింది. హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగంగా మారిన గణేష్ నిమజ్జనం వేడుకలకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన భారీ భద్రత, లక్షలాది సిసి కెమెరాల పర్యవేక్షణ, జియో టాగింగ్ పూర్తి స్థాయిలో ఫలితాలను ఇవ్వడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఓవైపు భారీ పోలీసు పహారా మరోవైపు అడుగడుగునా సిసి కెమెరాల పర్యవేక్షణ వున్నా ఏ విగ్రహం ఎక్కడ వుందీ...? ఏ ప్రాంతాల పోలీసులు ఎక్కడ వున్నారు...? అనే అంశాలను తెలు సుకునేందుకు టెక్నాలజి వాడడం వల్ల భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ పోలీసులకు మరింత సులభమైంది. జంట నగరాల విషయం ఇలావుంచితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిమజ్జన దృశ్యాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా డిజిపి కంట్రోల్ రూంలోని అధునాతన వ్యవస్థ ద్వారా డిజిపి అంజనీ కుమార్ సహాఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. కాగా నిమజ్జన దృశ్యాలను హోం మంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, డిజిపి మహేందర్ రెడ్డి, సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్, హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. కాగా సాయంత్రం వేళ రెండు గంటల పాటు భారీ వర్షం నిమజ్జనానికి ఇక్కట్లను కలిగించింది.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, క్రౌడ్ కంట్రోల్ (మూకుమ్మడిగా ప్రజలు తకలి వచ్చినపుడు పరిస్థితులను అదుపులో వుంచడం) వంటి అంశాలలో టెక్నా లజిని వాడుతూ పరిస్థితులను చక్కదిద్దడంలో దేశంలోనే నంబర్ వన్‌గా వున్న తెలంగాణ పోలీసు శాఖ గణేశ నిమజ్జనోత్సవాలు సాఫీగా నిర్వహించి మరోమారు మె రుగైన ఫలితాలను సాధించింది.

జంట నగరాలతో పాటు శివార్లలో ఏర్పాటు చేసిన ఆరు లక్షలకు పైగా సిసి టివిలు, సాంకేతిక పరిజ్ఞానం వల్ల పోలీసుల విధి నిర్వహణ ఎంత సులభమవుతుందో ఈ ఉత్సవాలు తేటతెల్లం చేశాయి. ఆరేళ్ల క్రితం వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ తొలిసారిగా టెక్నాలజిని వాడడం వల్ల మ ంచి ఫలితాలను అందుకుంది. ఆ తరువాత ఇదే పద్ధతిని మరింత విస్తరించడంతో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడడంలో విజయం సాధించసాగారు. ఈ ఏడాది కూడా అదే పంథాను పోలీసులు ఎంచుకుని మరోమారు మెరుగైన ఫలితాలు అందుకున్నారు. టెక్నాలజి వాడడం వల్ల విగ్రహాల ఏర్పాటు మొదలు అవి ని మజ్జనం అయ్యే వరకు ఏం జరుగుతుందనేది బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డిజిపి కంట్రోల్ రూంలో వున్న సిబ్బంది అనుక్షణం తెలుసుకు నేందుకు అవకాశం ఏర్పడింది.

గతంలో ఒక వినాయక విగ్రహం ఎక్కడ వుందనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు నానా తంటాలు పడడం తెలిసిందే. అయితే టెక్నాలజిని వాడడం మొదలు పెట్టిన తరువాత కంట్రోల్ రూంలలోని టివి తెరలపై గణేష్ విగ్రహాల కదలికలను, పోలీసుల పనితీరును వీక్షించేందుకు వీలు కలిగింది. ఇదే సమయంలో పోలీసు అధికారుల కోసం ఏర్పాటు చేసిన యాప్ వల్ల తమ సెల్‌ఫోన్లలో కూడా నిమజ్జనానికి వచ్చిన వినాయక విగ్రహాల కదలికలు నిరంతరం పర్యవేక్షించే అవకాశం కలిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు కూడా ఇదే పద్ధతిని ఎంచుకుని వాటిని డిజి కంట్రోల్ రూం నుంచి అజమాయిషీ చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు తొమ్మిది లక్షలకు పైగా సిసి కెమెరాల ద్వారా గణేష్ ఉత్సవాలను ఆయా ప్రాంతాలలోని కమాండ్ కంట్రోల్‌ల నుంచి అక్కడి అధికారులు పర్య వేక్షించారు. మరోవైపు సాయంత్రం వేళ రెండు గంటల పాటు నగరంలో భారీ వర్షం కురవడంతో గణేష్ శోభా యాత్రం వానలోనే కొనసాగింది. భక్తులతో పాటు నిరా ్వహకులు కూడా వానలో తడుస్తూనే నిమజ్జనంలో పాల్గొన్నారు.

### అడుగడుగున పోలీసుల మోహరింపు..

### మంత్రులు, డిజి, కొత్వాల్ ఏరియల్ సర్వే

ఇదిలావుండగా జంటనగరాలతోపాటు శివార్లలో గణేశ ఉత్సవాలు సాఫీగా సాగేం దుకు నగర వ్యాప్తంగా అడుగడుగునా పోలీసులను మోహరించారు. 40 వేల మ ంది పోలీసు బలగాలను రంగంలో దించగా ఇందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఐదు వేల మంది కూడా వున్నారు. పాతబస్తీలో నాలుగు వేల మంది పోలీసులను మోహరించారు. వీరంతా గణేష్ ఉత్సవాలు ముగిసిన తరువాత రెండు రోజుల పాటు అక్కడే మకాం వేయనున్నారు. గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనల దృష్ట్యా పాతబస్తీ విషయంలో పోలీసు అధికారులు మరిన్ని జాగ్రత్తలు చేబట్టారు. పాతబస్తీ విషయం ఇలావుంటే పశ్చిమ, తూర్పు మండల పరిధుల్లో కూడా భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేశారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేత మోడీ: సాధ్వీ జ్యోతి

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మొట్టమొదటిసారిగా దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నాయకుడని కేంద్ర మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి పేర్కొన్నారు.భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన వినాయక నిమజ్జన శోభయాత్రకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎంజె మార్కెట్ చౌరస్తా వేసిన స్వాగత వేదిక నుంచి ఆమె పాల్గొని మాట్లాడుతూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహిస్తున్న వినాయక నిమజ్జన శోభయా త్ర ఎంతో పేరుందన్నారు.ముఖ్యంగా 33శాతం మహిళా రిజర్వేషన్ ద్వారా రాబోయే కాలంలో మహిళా శక్తిని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్‌గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు, కరోడిమల్, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి ప్రాణాలు కాపాడిన గణేశ నిమజ్జన కమిటీ సిబ్బంది

### అంతలోనే మరో యువకుడి అదృశ్యం

**భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :** గణపతి నిమజ్జనాల సందర్భంగా శ్రీసీతా రామ చంద్రస్వామి వారి పుణ్యక్షేత్రమైన భద్రాద్రికి వందలాది సంఖ్యలో గణ నాధుడు పవిత్ర గోదావరినది తీరానికి నిమజ్జనం నిమిత్తం గురువారం చేరుకున్నారు. అయితే ఇట్టి గణనాధుల నిమజ్జనానికి పోలీసు అధికారులు భారీ ఎత్తున భద్రత ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన గణనాధులను గోదావరి కరకట్ట వద్దనే నిలువరించి భారీ క్రెయిన్‌ల సహాయంతో గోదావరి నది గర్భంలోనికి ఏర్పాటు చేసిన ప్రత్యేక లాంఛీల వద్దకు చేరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణనాధుడిని నిమ జ్జనం నిమిత్తం అధికారులకు అప్పజెప్పిన అనంతరం స్నానఘట్టాలలో పుణ్య స్నానం ఆచరించి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని వెను తిరుగుతున్నారు. ఇదే తరుణంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకుల మండ పంలోని వీర్య తండాలో ఏర్పాటు చేసిన గణనాధుడిని నిమజ్జనం నిమిత్తం భద్రాచలానికి 20 మంది కమిటీ సభ్యులు తీసుకుని వచ్చి నిమజ్జనం అనంతరం గోదావరి పుణ్యస్నానం ఆచరించడానికి స్నానఘట్టాలకు చేరుకున్నారు. ఈ కమిటీ సభ్యుల్లోని బానోత్ రామ్‌చరణ్, బానోత్ గణేష్ అనే సభ్యులు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో కొట్టుకుపోతుండగా సమీపంలో ఉన్న గజ ఈతగాళ్లు గమనించి హుటాహుటిన గోదావరిలోనికి దిగి కాపాడడానికి యత్నించగా ఇట్టి పరిస్థితిని గమనించిన పోలీసు అధికా రులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సభ్యులు ఘటన ప్రదేశానికి చేరుకుని ఇద్దరిని కాపా డారు. ఈ సాహసోపేతమైన ప్రయత్నం చేసినా సిబ్బందిని పై స్థాయి అధికారులు, పట్టణ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. అయితే ఇదే కమిటీకు చెందిన లాకావత్‌గణేశ్(14) అదృశ్యం కాగా, పోలీసు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృం దాలు గోదావరి పరివాహక ప్రాంతం మొత్తం గాలించారు. ఆచూకీ లభించక పోవడంతో అనుమానాస్పద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వ్యవసాయ రంగంపై స్వామినాధన్ చెరగని ముద్ర : పయ్యావుల

**అమరావతి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతనిధి:** భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్ మృతి బాధాకరమని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నివాళులర్పించారు. స్వామి నాధన్, మొక్కలపై, వ్యవసాయరంగంపై వివిధ పరిశోధనలు చేసి వ్యవసాయ రంగంపై చెరగని ముద్ర వేశారన్నారు.. ఆయన విధానాలు, కొత్త వంగడాలు,గోధుమలో కొత్త రకాలను, హైబ్రిడ్ రకాలనుకొనుగొనటం ద్వారా భారత దేశం 1960 నాటి కరువు పరిస్థితులను ఎదుర్కోగలిగిందన్నారు. ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసేస్థాయికి భారత్ ఎదిగిందంటే దాని వెనుక స్వామినాధన్ కృషి ఎంతో ఉందన్నారు.. ఆయన మృతి వ్యవసాయరంగానికి తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని దేవుడ్ని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రూ. 1.26 కోట్లు పలికిన బండ్లగూడ గణపతి లడ్డూ

- రికార్డు స్థాయిలో వేలం పాటలు
- బాలాపూర్‌లో రూ. 27 లక్షలు,
- బడంగ్‌పేటలో రూ. 17 లక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 28,ప్రభాతవార్త:** గణేష్‌నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలు గ్రేటర్‌వ్యాప్తంగా రికార్డు స్థాయిలో నమోదయ్యాయి.రంగారెడ్డి జిల్లా బండ్ల గూడ జాగీర్ కార్పొరేషన్‌లో గణేషుడి లడ్డూ రికార్డు ధర పలికింది. రిచ్మండ్ విల్లాలో ఏర్పాటు చేసిన వేలంపాటలో వినాయకుడి లడ్డూ కోటి 26లక్షలు పలికింది. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిసి ఆలడ్డూను సొంతం చేసుకుంది. రాష్ట్ర చరిత్రలో గణేష్‌లడ్డుకు ఇంత ధర పలకడం ఇదే ప్రథమం. గతేడాది ఒక్కడి లడ్డూ వేలంలో 60లక్షలు 80వేలు పలికింది. అలాగే మైహోమ్ భుజాలో గణేషుడి లడ్డూ రూ.25లక్షల 50వేలకు చిరంజీవిగౌడ్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. గతేడాదికంటే రూ.7లక్షల అధికంగా ధరపలికింది. అలాగే లడ్డూ వేలం నిర్వహణలో విశేష ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణేష్ లడ్డూ ధర ఈ సారి జరిగిన వేలంలో రికార్డు స్థాయిలో పలికింది. బొజ్జ గణపమయ్య చేతిలో లడ్డూకు వేలంలో అక్షరాలా రూ.27 లక్షల ధర వచ్చింది.ఈ సారి జరిగిన వేలంలో హైదరాబాద్ శివార్లలోని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పాటిగూడ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి దాసరి దయానంద్‌రెడ్డి దక్కించుకున్నాడు.



అలాగే నగర శివార్లలోని బడంగ్‌పేట్ గ్రామంలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న వినాయకుడి చేతిలోని లడ్డూ వేలంలో ఏకంగా రూ.17 లక్షల ధర పలికింది. గ్రామ ప్రజల భక్తివిశ్వాసాలకు మారుపేరుగా నిలిచే ఇక్కడి గణేషుని లడ్డూను ఈ సారి వేలంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పెద్దబావి వెంకట్‌రెడ్డి అందరి కంటే ఎక్కువ మొత్తంలో పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. అలాగే నిజాంపేట్ గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘననాథుడి వద్ద జరిగిన వేళం పాటలో 4.74వేలకు రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి దక్కించుకున్నాడు.

వార్త

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.

-రవీంద్రనాథ్ ఠాగూర్

# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకుల మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు.ఇప్పుడే కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండిబాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, హర్షధ్వానాలు వ్యక్తం చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో అవి లక్ష్యానికి దూరమైపోతున్నాయి. ఇప్పటి ప్రభుత్వాలే కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తంతు కొనసాగుతున్నది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. మొన్నటి కరోనా సమయంలో బాలకార్మిక వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో బయటపడింది. పరిశ్రమలు, హోటళ్లు, మరికొన్ని వ్యాపార సంస్థలు లాక్‌డౌన్ కారణంగా ఆనాడు మూతపడడంతో పెద్దఎత్తున బాలకార్మికులు బయటకువచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తమ తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారుపడిన ఆరాటం అంతాఇంతా కాదు. ఇప్పుడు మాములు పరిస్థితులు ఏర్పడడంతో తిరిగి వారు ఆయా ప్రాంతాలకు వలసవెళ్లారు.మళ్లీ అదే వెట్టిలో మగ్గిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలు పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలామంది అధికారులకు ఈ వాస్తవాలు తెలిసినా కాగితాలమీదే రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రధాని నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం లాంటి పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం వయసుకు మించిన పనుల్లో పసిపిల్లలను నియమించరాదని రాజ్యాంగం చెప్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనులు వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరొకచట్టాన్ని తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు,చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోవడం మరింత పెరుగుతుండడంతో 1986లో 57రకాల పనులకు సంబంధించి చిన్న పిల్లలతో చేయించకూడదని ఇంకో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని అతిక్రమించి బాలకార్మికులను పనుల్లో నియమించుకున్నవారిపై కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళన చెందిన కేంద్రపాలకులు పటిష్టమైన చర్యలుఆదేశించారు. బాలకార్మిక వ్యవస్థను 2000 సంవత్సరం నాటికిపూర్తిగా నిర్మూలించగలమని ప్రకటించారు.అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్నచట్టాలతో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు 2006 అక్టోబరు పదిన మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలని నడుం బిగించారు. ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, బార్లు, ఇటుకబట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే కార్మికులకు విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని ఆశించారు. బాలలనుపనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అయినా ఇవేమీ ఈ వ్యవస్థను రూపుమాపలేకపోతున్నాయి. ఇతరరాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు వచ్చి ఎంతో మంది బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న విషయం ఇప్పటికీ తరుచుగా బయటపడుతున్నది. ఆ బాలకార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లితే తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఇటుక బట్టీలు నడిచే పరిస్థితులులేవు. ఒకటేమిటి హోటళ్ల పరిస్థితిఅలాగే ఉంది. చట్టాలు తెచ్చామని సంబరపడిపోతే సరిపోదు అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. వీటన్నింటికి మూలం పేదరికమే. లేతవయసులో చదువుసంధ్యలతో ఆటపాటలతో కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థికపరిస్థితే అన్నది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే చదువులు మాన్పించి వెట్టిలోకి నెట్టేలా చేస్తున్నది. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని సంబరపడడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్యసత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యంఏదో ఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రోరైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ప్రయాణికులందర్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రేమించుకున్న యువతీయువకులు కొంత మంది వారు ఇంట్లో, లేదా ఏదో పబ్లిక్ పార్కులోకి వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు.అలాగే మరికొంత మంది ధూమపానం చేస్తున్నారు. బస్సుల్లో, రైళ్లల్లో ధూమపానం చేయడం నేరం.ఇలా చేయడం వల్ల అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగి రైళ్లలో ప్రయాణించే వారంతా చనిపోయే ప్రమాదముంది. గతకొన్ని నెలలక్రితం ఒడిశా రాష్ట్రంలో రైలు ప్రమాదం జరిగి కొన్ని వేలమంది చనిపోయారు.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### పేద పిల్లల చెంతకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను గుర్తించాలి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### పర్యావరణాన్ని పరిరక్షించాలి

వాతావరణంలో సంవత్సరంసంవత్సరానికి విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎండ, వాన, చలి, అన్నీ సహజ స్వరూపాన్నికోల్పోయి విపరీతపరిణామాలు చూపిస్తున్నాయి.ప్రకృతివైపరీత్యాలు సంభవిస్తున్నాయి. కాలాలు, రుతువులు అన్నీ గతులు మార్చుకుంటూ మన గతిని, ప్రగతిని మార్చేస్తున్నాయి. ఒకరకంగా మాడ్చేస్తున్నాయి. పచ్చని చెట్టు, అనువైనవాతావరణం కరువై మేఘాలు నీరై వర్షించడం మానేసి నిప్పై మెరుపులతో పిడుగుల విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఉప్పెనలై ఊళ్లను ముంచేస్తున్నాయి. ప్రకృతి సమతుల్యాన్ని ప్రశాంతంగా కాపాడేనిశ్చల,నిర్మల సముద్రాలు సైతం అనేక జీవనదుల ద్వారా చేరిన అణు విధ్వంసపు ఆనవాళ్లను, సర్వమానవాళి విసర్జనల వ్యర్థాల వికృతాన్ని మురుగు కాలుష్యాన్ని చివరకు కాటికి చేరే కళేబరాలను సైతం ఉస్సూరంటూ మోస్తూ ఉప్పెనలుసృష్టిస్తూ ఊళ్లకుఊళ్లు నేలమట్టం చేస్తున్నాయి. ఈ విధ్వంసాలలో పశుపక్ష్యాదులు, అనేక జీవరాశులు కూడాప్రాణాలు కోల్పోతున్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### పేదలకు అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### చట్టాల్లో మార్పులు తేవాలి

ప్రజాజీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని, వారు మాట్లాడే విధానం వారు ప్రాతినిధ్యం వహించే ప్రజలపైనా ప్రభావం చూపుతుందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలు నేటి రాజకీయ నాయకులకు సరిగ్గా వరి_స్తాయి. ఈ మధ్యకాలంలో నేతలుఇష్టారాజ్యంగా మాట్లాడడం,అభ్యంతకరమైన పదజాలంతో మాటల తూటాలు పేల్చడం సర్వసాధారణమైపోయింది. ఇటువంటి పదజాలాన్ని వాడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు మార్చాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యావిధానంలో మార్పులు అవసరం

**కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి.భావిభారత పౌరులకు నాణ్య మైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి. అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థంచేసుకోవచ్చు.**

జి.వెంకటేశ్వరరావు

విద్య అనేది ఒక సామాజిక వస్తువు. ఇది సరుకు కాదు. దీనిని మార్కెట్లో అమ్మడం, కొనడం చేయకూడదు. ప్రైవేటీకరణ అనేది విద్యా హక్కును కుదిస్తుంది అంటారు నెల్సన్ మండేలా. 1990లో నూతన ఆర్థిక సంస్కరణల ప్రారంభమైన తర్వాత ప్రభుత్వాలు అన్నిరంగాలతోపాటు విద్యను కూడా తమ పౌరులకు అందించవలసిన సామాజిక బాధ్యత నుండి తప్పుకొని మార్కెట్ శక్తుల చేతిలోకి పూర్తిగా అప్పగించే దిశగా ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే మూడు దశాబ్దాలు దాటింది. భారతదేశంలో 1978లోప్రైవేట్ విద్యా సంస్థలలో 3.4 శాతం ఉన్న విద్యార్థులు 1993 నాటికి 9.2 శాతంగా, 2021-22 యుడిఐఎస్ఇ ప్రకారం 2022 నాటికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు 33శాతానికి పెరిగారు. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 2.3శాతం నుండి నేడు 23 శాతానికి చేరాయి.ఈ గణాంకాలు గత మూడు దశాబ్దాల కాలంలో దేశంలో పాఠశాలవిద్యలో 90ల తర్వాత పెరిగిన ప్రైవేటీకరణ వేగాన్ని తెలియచేస్తుంది.దాదాపు 8కోట్ల 83లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. 35 లక్షల 41వేల మంది ఉపాధ్యాయులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.వీరు మొత్తం ఉపాధ్యాయుల్లో 38శాతం ఉన్నారు.యునెస్కో వారి జిఇఎమ్-2022 నివేదిక ప్రకారం 2014 నుండి స్థాపించిన 97వేల పాఠశాలలో 67వేల పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలున్నాయి యునెస్కో గణాంకాల ప్రకారం 187దేశాలలో పాఠశాల విద్యను ప్రైవేట్‌పరం చేసిన దేశాల్లో 15వస్థానంలో ఉంది అంటే భారత్‌లో పాఠశాల విద్య ఎంతవేగంగా మార్కెట్‌పరం అవుతుందో అర్థంచేసుకోవచ్చు. చైనాలో ప్రాథమిక పాఠశాలలో 8.9శాతం సెకండరీ పాఠశాలలో 14.4 శాతం విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. మన పొరుగునే ఉన్న శ్రీలంకలో సైతం ప్రాథమిక స్థాయిలో 3.2 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని యునెస్కో గణాంకాలు తెలియచేస్తున్నాయి. భారతీయ సమాజంలో పిల్లలను చదివించుకోవాలని ఆకాంక్ష పెరగడం ఒక సానుకూలం అంశం.గతంలో లాగా పిల్లలకు నాలుగు అక్షరముక్కలు వస్తే చాలు అనుకునే దశ నుండి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను స్థాపించి నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం కావడం విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టడానికి ఒకప్రధాన కారణం. యునెస్కో జిఇఎమ్-2022 ప్రకారం ప్రైవేట్‌కు వెళుతున్న విద్యార్థుల్లో 73శాతం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటంలేదని, ఇంగ్లీషు మీడియం విద్య కోసం 12శాతం మంది, 10.2 శాతం ప్రభుత్వ స్కూలు అందుబాటులో లేకపోవడం వలన,4.7 శాతం ఇతర కారణాలు ప్రైవేట్ బాటపడుతున్నారని తెలియచేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతియేడు పాఠశాలలకు ఒక పాఠశాలలో ఐదు తరగతుల వరకు ఒకే ఒక ఉపాధ్యాయుడు బోధిస్తున్నాడు.కానీ ప్రైవేట్ పాఠశాలల్లో 81.4శాతంపాఠశాలలు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు అని అనేక నివేదికలు, ఎన్ఇపి వంటివి సూచించిన ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర పనులతో బోధనా సమయం హరించుకుపోతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యానాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలు సామాన్య ప్రజలను నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ఐదు తరగతులకు ఒకే ఒక ఉపాధ్యాయునిచే బోధించడం అంటే విద్యాహక్కును నిరాకరించడమే అవుతుంది. కేంద్ర విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 1:30 నిష్పత్తిలో 10లక్షల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి మొత్తం ఉపాధ్యాయులు 15.7 శాతం అంటే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాల ప్రేమ అర్థమవుతుంది. జాతీయ విద్యావిధానం 1986 కూడా ప్రాథమికస్థాయిలో మాతృ



భాషలో బోధన క్రీడలకు వ్యాయామానికి సముచితస్థానం లౌకికత మానవత విలువలు పెంపొందించడం, విద్యలో సమాన కారకాలు కల్పించడం వంటి లక్ష్యాలను నిర్దేశించింది. నూతన విద్యావిధానం కూడా దాదాపుగా అదేలక్ష్యాలను సూచించింది.దాదాపుగా దేశంలో సగంమంది పిల్లలు చదువుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వహణ, బోధనా విధానాలపై పర్యవేక్షణ లేకుండా భవిష్యత్తు భారతాన్ని నిర్మించలేరు.ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సామర్థ్యాలు ఆశించిన మేర లేవనేది అసర్ నివేదిక, యునెస్కో జిఇఎమ్ రిపోర్టుల ద్వారా స్పష్టం అవుతుంది.రెండవ తరగతి స్థాయి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన 3వ తరగతి విద్యార్థులు 20.5శాతం, ఐదో తరగతి విద్యార్థులు 42.8శాతం, ఎనిమిదో తరగతి విద్యార్థులు 69.2 శాతంమంది మాత్రమే ఉన్నారు.అంటే ఈ విద్యాసంస్థల్లో నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. విద్యా ప్రైవేటీకరణ విద్యారంగంలో నూతన సవాళ్లను ఎదుర్కోవాల్సివస్తుంది. ప్రైవేటీకరణ విధానాలు పాఠశాలలో పెట్టుబడి పెట్టి నిర్వహించడం వరకే పరిమితం కావడం లేదు.విద్య ప్రాథమిక లక్ష్యాన్ని మరిచిపోయేలా నూతన లక్ష్యాలను, నిర్వహణ విధానాలను ప్రవేశపెడుతున్నాయి. ఇవి మార్కెట్ విలువలను పెంచే విధంగా విద్యను మార్చి విద్యలో మాధుర్యాన్ని కోల్పోయేలా చేస్తున్నాయి. విద్యాసంస్థల మధ్య లాభాల పోటీలో భాగంగా పాఠశాలల పనివేళలను పెంచడం, పాఠశాల స్థాయిలోనే పోటీ పరీక్షలకు సంసిద్ధులు చేసే పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నాయి. దేశంలో సంఘటిత రంగంలోపనిచేస్తున్న వారు ఆరుశాతం మాత్రమే ప్రస్తుతం ప్రతి సంవత్సరం 24 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం సిద్ధం అవుతున్నారు. కానీ వారిలో అరమిలియన్ మంది మాత్రమే సంఘటిత రంగంలో ఉద్యోగం పొందగలుగుతున్నారు. ఈ సంఘటిత రంగంలో ఉద్యోగం కోసం తల్లిదండ్రులు నాణ్యమైన విద్య అందుతుంది అనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ విద్యాసంస్థలలో లక్షల రూపాయల ఫీజులను చెల్లించి వారి పిల్లలను చేరుస్తున్నారు. కానీ ఈ విద్యాసంస్థలు విద్యార్థుల మానవ మేధస్సుగా కాకుండా ఒక రోల్ నెంబర్‌లాగా చూడడం, ర్యాంకుల యంత్రాలుగా భావించడంతో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడి గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలను కూడా చూడవలసి వస్తుంది.ఎన్‌సిఆర్ఇ గణాంకాల ప్రకారం 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఆత్మహత్యలు 2021 నాటికి మొత్తం ఆత్మహత్యలలో ఎనిమిది శాతానికి చేరాయి.2017 నాటి కంటే 70శాతం పెరిగాయి. ప్రైవేట్ రంగంలో విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రతిరాష్ట్రంలో వేర్వేరు నిబంధనలున్నాయి. మన రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణకు 1993 జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారు. దాని ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ నిష్పత్తి 1:20, ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో 1:40 మించకుండా ఉండాలి. కానీ అనేక అధిక శాతం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యలో 1:30 ఇతర సెక్షన్‌లలో 1:60 అని వేదికలుతెలియచేస్తున్నాయి. 3.75 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం 2025 నాటికి చేరిప్రపంచంలో ఐదు ట్రిలియన్ల డాలర్లతో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ప్రధాని ఘనంగా చెప్పుకుంటున్న దేశంలో భావిభారత పౌరుల విద్యకోసం మూడు శాతంలోపు మాత్రమే ఖర్చు పెడుతూ విద్యను అందించవలసిన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ చేతుల్లో పెట్టడం దేశభక్తి అవుతుందా? విద్యార్థులకు అసమాన అవకాశాలను కల్పించే ఈ విద్యావ్యవస్థను మార్చి కొఠారి కమిషన్ సూచించిన విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేయాలి. కత్తులు దూసే విద్య వ్యాపారంలో బలవుతున్న బాలల జీవితానికి రక్షణ కల్పించాలి. విద్యార్థులకు విరామ సమయం, ఆటలాడుకునే హక్కు, తగిన సౌకర్యాలు విద్యాసంస్థలు కల్పించాలి. విద్యావేత్తలు సూచించిన విధంగా ఏ తరగతి సిలబస్ ఆ తరగతిలో మాత్రమే బోధించేలా చర్యలు తీసుకోవాలి.భావిభారత పౌరులకు నాణ్యమైన జీవనానికి గ్యారెంటీ ఇస్తూ పనిహక్కును అంటే ఉద్యోగ గ్యారెంటీని కల్పించి ఆపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అరికట్టాలి.అప్పుడు మాత్రమే అత్యంత ఆనందదాయకమైన దేశాలసరసన మనదేశం చేరుతుంది. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన ఆనంద దాయక దేశాల జాబితాలో మనదేశం అన్నింటికన్నా చివరిన 136 దేశాలలో 126 వస్థానంలో ఉంది అంటే ఈ దేశంలోనే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ●

# వ్యసనాలకు బానిసవుతున్న యువత

బుగ్గన మధుసూదనరెడ్డి

అతి చిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలు అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణాజ్ఞానం కోల్పోయి చెడు స్నేహాల బారినపడి ఇటు ధూమపానం, అటు మద్యపానం చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీజనకులకు పుట్టెడు దు:ఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. కాయకష్టం చేస్తూ తాము తిని తినగానక తమ పిల్లల ఉన్నత, ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి చక్కటి విద్యాబుద్ధులు చెప్పించడం కోసం పైసా పైసా కూడబెట్టి వారి చేతికి అందిస్తే వారు ఆ పైసలతో సినిమా, షికార్లు అంటూ ఎడాపెడా ఖర్చు చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని అటకెక్కించడం ఏమేరకు భావ్యమో ఒకసారి యువత విచక్షణాజ్ఞానంతో ఆలోచించాలి. అలాకాకుండా చదువు మీద ఏమాత్రం ధ్యాస పెట్టకుండా ఆడింది ఆటగా పాడింది పాటగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూపోతే మాత్రం ఇటు మీ బంగారు భవిష్యత్తు, అటు మీ తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న కోటి ఆశలు ఆడియాశలుగా మారి బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోవడం తథ్యం. ఏది



ఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు, రాబందుల్లా, పిశాచుల్లా పీక్కుతినే అతి క్రూరమైన స్వభావం వీటి సొంతం. అలాగే పొరపాటున, దురదృష్టవశాత్తు ఈ రెండు శాపగ్రస్తం, కుదిబండ వంటి వీటికి లొంగిపోతే యువత తమతోపాటు ఈ ఆరోగ్యకరమైన సమాజాన్ని సైతం భ్రష్టుపట్టించిన వారవుతారు. వీటి బారిన పడినవారు తమ జీవితంలో కోలుకోలేని దెబ్బతింటారు. కాబట్టి ఇప్పటికైనా నిద్రాణావస్థలో ఉన్న యువత అతి తొందరగా మేల్కొని, ఒళ్లుదగ్గర పెట్టుకొని కాస్తంత బాధ్యతతో మెలు గుతూ ఈ రెండు భయంకరమైన విష సర్పాల, క్రూర మృగాల వంటి ధూమపానం, మద్యపానం వంటి వాటికి ఆమడదూరంలో ఉండాలి. వీటికి దూరంగా ఉంటూ తమ విలువైన కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటే మాత్రం నేటి యువత అటు తమ జీవితాలను చక్కబెట్టుకోవడంతోపాటు ఇటు మున్ముందు ఈ దేశాన్ని, వారి తల్లిదండ్రులను సైతం ఉద్ధరించిన వారవుతారు. తోటి వారిని కూడా ఈ అలవాట్లకు దూరంగా ఉంచేలా ప్రయత్నించాలి. తోటి స్నేహితులు ఇలాంటి అలవాట్లకు గురి అయితే వాటి నుండి దూరంగా ఉంచేలా వారిని ప్రోత్సహించాలి. వారి ఉజ్వల భవిష్యత్ అత్యంత తేజోవంతంగా ఒక వెలుగు వెలుగుతుంది. అందుకు ఈ సభ్యసమాజం యావత్తు తీవ్ర కృషి సల్పాలి. ●

# కార్మిక చట్టంలో సవరణలు చేపట్టాలి

వి.యస్.బోస్

స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనలో కనీస వేతనాలు, సమగ్ర చట్టంలేక యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కార్మికుల శ్రమను దోచుకునేవారు. అనేక పోరాటాల తర్వాత భారత ప్రభుత్వం 1948లో కనీస వేతనాల చట్టాన్ని తెచ్చింది. ఈ చట్టం ఉద్దేశం చట్టంలో నిర్దేశించిన వేతనాల కన్నా తక్కువ చెల్లించడం నేరం.యాజమాన్యాలు చెల్లించగల శక్తిని బట్టి ఎక్కువ వేతనం చెల్లించితే ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఈ చట్టం లక్ష్యం చాలాస్పష్టంగా ఉంది.ప్రతి కార్మికుడు తన కుటుంబ జీవనానికి అయ్యే ఖర్చులు, పిల్లల చదువులు, వైద్యం, వినోదం, పెళ్లిళ్లు, వృద్ధాప్య అవసరాలకు కావల్సిన డబ్బులు కార్మికుడికి వేతనం ద్వారా యాజమాన్యాలు చెల్లించాలి. అందువలన ఉత్తమ జీవన ప్రమాణాలు కల్పించగలిగిన ఉపాధి కలుగచేయడం ప్రభుత్వానికి రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలలో ఒకటి. అదేరకంగా యాజమాన్యాలు కార్మికులను తమ ప్రయోజనాల కొరకు శ్రమ దోపిడీ చేయకుండా నిరోధించడం ప్రభుత్వ బాధ్యత అని కూడా రాజ్యాంగం ప్రకటించింది. అందుకే కార్మికులకు సాంఘికన్యాయం కల్పించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఈచట్టం అమలు కొరకు లేబర్ అధికారులను నియమించడం కూడా చట్టంలో చెప్పడం జరిగింది. కానీ కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలతోపాటు కనీస వేతనాలచట్టాన్ని కూడా సమూలంగా ఎత్తివేసి వేతనాల పర్యవేక్షకులుగా ఉన్నలేబర్ అధికారులను తీసివేసింది. ప్రధాని చేసిన చట్టాలు ఇంకా మన రాష్ట్రంతోపాటుఅనేక రాష్ట్రాల్లో అమలు కాలేదు. ఒకవేళ ఈ చట్టాలు అమల్లోకి వస్తే వలస పాలనలో కార్మికులు అనుభవించిన బానిస వ్యవస్థను తలపించే కష్టాలను కార్మికులు చవిచూడవలసి వస్తుంది. గతంలో మూడు సంవత్సరాలకొకసారి కనీసవేతనాలు సవరించాలనే నిబంధన ఉన్నప్పటికీ దానిని ఐదు సంవత్సరాలకు పెంచారు. ఈ చట్ట ప్రకారం మన రాష్ట్రంలో గుర్తించబడ్డ 72 షెడ్యూల్ ఇండస్ట్రీలకు మాత్రమే కనీస వేతనాలు వర్తిస్తాయి. షెడ్యూల్‌లో లేని అనేక కొత్త పరిశ్రమలు, కార్ఖానాలు వచ్చినప్పటికీ అందులో పనిచేసే కార్మికులకు ఎలాంటి వేతనభద్రత లేదు.వారి పరిస్థితి దయనీయం.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి70 సంవత్సరాలు దాటినా కార్మికులకు డిఏతో కూడిన వేతనాలు చాలాచోట్ల లేవు. మన రాష్ట్రంలో కనీస వేతనాల పెంపుదలకు ఐదు సంవత్సరాల కాల పరిమితి పెట్టినా అమల్లో 12 సంవత్సరాలు దాటినప్పటికీ కనీస వేతనాల చట్టాల్లో ఎలాంటి మార్పులేదు.కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా 14 సంవత్సరాలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు పరిశ్రమలకు సంబంధించి కనీసవేతనాలు సవరించింది. కానీ కొంత మంది పారిశ్రామికవేత్తలు అభ్యంతరాలు మూలంగా గజిట్‌లో ముద్రించి అమలు చేయకుండా నిలిపివేసింది. కనీస వేతన రంగంలో ఉన్న లక్షలమంది కార్మికులను ప్రభుత్వం లెక్కచేయకుండా పిడికెడు మంది పారిశ్రామికవేత్తల మాటలకు విలువ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడీదారుల పక్షాన నిలబడింది అనేది స్పష్టమైంది. 5జిఓలకు ఈ గతి పడితే 72 షెడ్యూల్ ఇండస్ట్రీలో మిగిలిన వాటి పరిస్థితి అందులో పనిచేస్తున్న కార్మికుల గతి ఏమిటనేది కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. ఈ మొత్తం అస్తవ్యస్త వ్యవహారానికి ప్రభుత్వానిది బాధ్యతా కాదా? ఈ 14 సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేలు,ఎంపిలు మంత్రులు ఎన్నిసార్లు వేతనాలు పెంచుకున్నారో ఎంత పెంచుకున్నారో పరిశీలిస్తే వారి నైతికతను కార్మికులు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.నిర్దిష్టమైన కనీస వేతనాలు లేక బాధపడుతుంటే ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్లు, పార్ట్‌టైం వర్కర్ లాంటి అనేక విధానాలు ప్రవేశపెట్టి కార్మికులకు భద్రతలేని ఉద్యోగం, తక్కువ వేతనాలు పొందే వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇలాంటి కార్మికులు మన రాష్ట్రంలో సుమారు 2.5 లక్షల మంది దేశంలో కోట్లాది మంది ఒక అంచనా ప్రకారం ఉన్నారని తెలుస్తున్నది. 1970 కాంట్రాక్టు చట్టం ప్రకారం కూడా పర్మినెంట్ లక్షణాలు కలిగిన ఉద్యోగాల్లో కాంట్రాక్టు ఇతర పేర్లతో కార్మికులను నియమించడం నిషేధించబడింది. ఈ చట్టప్రకారం ఒక కార్మికుడు 240 రోజులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తే కచ్చితంగా పర్మినెంట్ చేయాలని చట్టం చెపుతుంది.కాంట్రాక్ట్ చట్టంలోని ఈ నిబంధనలు ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా, కాంట్రాక్టు విధానాన్ని విచ్చలవిడిగా అమలు చేస్తూ ప్రభుత్వాలురాజ్యాంగ స్ఫూర్తిని మంటకలిపి శ్రమదోపిడీకి పచ్చజెండా ఊపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 10వ పేకమిషన్ సిఫార్సుల ప్రకారం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 19వేలు కనీస వేతనం చెల్లించాలని, ప్రతి సంవత్సరం 10శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని, మూడు సంవత్సరాల తర్వాత పై గ్రేడ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని సిఫార్సు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ కార్మికులకు పే కమిషన్ సిఫార్సులు అమలు చేసి కాంట్రాక్టు కార్మికులకు మొండిచేయి చూపించింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను ఉపేక్షిస్తూ 2016లో సుప్రీంకోర్టు చెప్పినట్లు 1976చట్టం ప్రకారం సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా కమిటీలు ఇచ్చినటువంటి సిఫార్సులు అమలు చేయకుండా న్యాయబద్ధమైన కనీస వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను విశృంఖలంగా ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటూ అటు పారిశ్రామికవేత్తలు దోచుకోవడానికి అవకాశాలు సృష్టించారు.దోచుకోవడానికి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ లాంటి విధానాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టివాటి అమలు కొరకు కార్మికులను నియమించుకున్నారు. వారికిపెట్టిన పేరు స్కీం వర్కర్లు. వారికి చెల్లించే వేతనం పేరు గౌరవ వేతనం.ఇది ప్రస్తుత కాలంలో ప్రజాప్రతినిధులు లక్షల జీతాలు తీసుకుంటూ వీరికి వేలల్లో జీతాలు చెల్లించడం హాస్యాస్పదం, అమానుషం.వీరందరు న్యాయమైన వేతనాల కోసం, పర్మినెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తూ రిటైర్మెంట్ దశకు చేరుకుంటున్నారు. రిటైర్మెంట్ అయిన స్కీం వర్కర్లకు1972 గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఎలాంటి గ్రాట్యుటీ, పెన్షన్ లేకుండా ఉట్టి చేతులతో కన్నీళ్లతో ఇంటికి చేరవల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ప్రజాసేవ చేస్తామని ముందుకు వచ్చిన రాజకీయ నాయకులు అప్పలంగా పెన్షన్ పొందుతున్నారు. ప్రజాసేవ పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి జీవనం కోసం స్కీం వర్కర్‌గా పనిచేస్తున్న వారికి ఉన్న వ్యత్యాసం పరిశీలిస్తే ఏ మానవ సమాజంలోనూ ఇలాంటి పరిస్థితులు ఉండవనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితులకు కారణమైన రాజకీయ వ్యవస్థను చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా అనే అనుమానం ప్రజలకు కలుగకమానదు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామన్న ప్రభుత్వాలు రద్దు చేయకపోగా కొత్త నియామకాలు కూడా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం దురదృష్టకరం. నైపుణ్యం లేని కార్మికుల నుండి అతి నైపుణ్యం కలిగిన కార్మికుని వరకు ఇంజినీర్, డాక్టర్, టీచర్, ప్రొఫెసర్ అనే తేడా లేకుండా విద్య,వైద్యం, సేవా,ఉత్పత్తి లాంటి అన్ని రంగాలు అన్ని చోట్ల కాంట్రాక్టు విధానం దర్శనమిస్తూ తనవికృత రూపాన్ని ప్రదర్శిస్తూ సభ్య సమాజాన్ని ప్రశ్నిస్తున్నాయి.కార్మికులు ఎన్ని పోరాటాలు చేసినా వేతనాల్లో న్యాయమైన పెంపుదల పొందడం లేదు. వారు సృష్టించిన సమాజ సంపదలో సరైన వాటా పొందలేకపోతున్నారు. ప్రభుత్వాలు దోపిడీ విధానాలను విడనాడి సంక్షేమ విధానాలను అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వాలను మార్చవల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోవాలి. ●

# తొలిప్రధాని నెహ్రూ కాదు నేతాజీ!



## కర్ణాటక ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, సెప్టెంబరు 28:** కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ తన వ్యాఖ్యలతో సంచలనం సృష్టించారు. భారత దేశ తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాదని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రకటించారు. కర్ణాటకలోనిర్వహించిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మనదేశానికి నెహ్రూ తొలిప్రధాని కాదని, సుభాష్‌చంద్రబోస్‌ప్రథమ ప్రధాని అని చెపుతూ నేతాజీ బ్రిటిష్ వారికి భయం రుచిచూపించడంవల్లనే వాళ్లు దేశాన్ని విడిచి వెళ్లిపోయారన్నారు. భారతీయులు చేసే నిఆరాహార దీక్షలవల్ల లేదా సత్యం, ధర్మం అంటూ ఒక చెంపపై దెబ్బకోఒడితే మరో చెంప చూపించడంవల్ల కానీ స్వాతంత్ర్యం రాలేదన్నారు. నేతాజీ వ్యంఇనాయకులు బ్రిటిషర్లను భయపెట్టడం వల్లనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ అంశాన్ని అంబేద్కర్‌కూడా తాను రాసిన ఒక పుస్తకంలో ప్రస్తావించారన్నారు. రరెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాతబ్రిటిష్ వాళ్లు భారత్‌ఖు వదిలి వెళ్లారని దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించినట్లు చెప్పారన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించినా అన్ని ప్రాంతాలవారికి సొంతకరెన్సీ, జెండా జాతీయ గీతం కూడా ఏర్పాటుచేసుకుఏన్నారని,అప్పటికి దేశప్రధాని ఆజ్‌హింద్‌ఫౌజ్‌ను నడిపిస్తున్న నేతాజీ అని అన్నారు. అందుకే మన తొలిప్రధాని నెహ్రూ కాదని, నేతాజీ అని ఆయన ప్రకటించి మరో కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చాము.

# వృద్ధ భారత్‌గా మారుతున్న యువభారత్

## ఐక్యరాజ్యసమితి జనాభా నిధి వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ప్రస్తుతంప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశంగా భారత్ రికార్డుల్లో ఉంది. యువభారతంగా ఉన్న మనదేశం ఈ శతాబ్దంచ ఇవరినాటికివృద్ధులతో నిండిపోతుందని తాజాగా ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో వృద్ధుల జనాభా 10శాతం ఉండగా అది 2099 నాటికి 36శాతానికి చేరుతుందని అంచనావేసింది. ఈక్రమంలోనే ఒకప్పుడు అత్యధిక యువజనాభా ఉన్న చైనా ప్రస్తుతం వృద్ధులతో నిండిపోయింది. భవిష్యత్‌లో భారత్‌లోకూడా అదేపరిస్థితి తలెత్తుతుందనిఐక్యరాజ్యసమితి జనాభా నిధి యుఎన్‌ఎఫ్‌పిఎ తాజాగా నివేదికవిడుదలచేసింది. యువశక్తి ఎక్కువ ఉన్నపుడు ఏదేశం అయిన అభివృద్ధిలో దూసుకుపోతుందని, అదేయువత కొన్నేళ్లుగడిచిన తర్వాత వృద్ధులుగా మారితే వారు దేశానికి భారంగా మారతారని నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అత్యధికవృద్ధులు కలిగి ఉన్న చైనాఅదే సమస్యతో బాధపడుతోంది. ఈక్రమంలోనే ప్రస్తుతం భారత్‌లో వయోధికుల సంఖ్య పెరగడం ప్రారంభం అయింది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధియ ఉఎన్‌ఎఫ్‌పిఎ విడుదలచేసిన నివేదికప్రకారం 2021లో 60 ఏళ్లపైబడిన వృద్ధులు భారత్‌లో 10.1శాంగా ఉన్నారు. అయితే ఈసంఖ్య 2036 నాటికి 15 శాతా నికి చేరుతుంది. 2050లో అయితే ఏకంగా 20.8శాతానికి ఎగబాకుతుందని సమితి నివేదిక అంచనావేసింది. ఇక ఈశతాబ్దం చివరినాటికఅ ంటే 2099 వరకూ ఇది దాదాపుగా దేశంలో ఉన్న జనాభాలో 36శాతానికి చేరుతుందని అంచనావేసింది. 2010 ఏడాదినుంచి 15ఏళ్ల అంతకంటే తక్కువ వయసున్న పిల్లలసంఖ్య క్రమంగా తగ్గింది. వయోధికులు పెరగడం ఆరంభం అయిందని తెలిపింది. ప్రస్తుతం భారత్ వృద్ధా ప్యంవైపు వెళుతోందని చెప్పడానికిఈ గణాంకాలే నిదర్వనమని సమితి నివేదికలో ప్రస్తావించింది. 2050 నాటికి వయోధికుల సంఖ్య చిన్నపిల్లల సంఖ్యను దాటేస్తుందని అంచనా.

ఈప్రకారం 2046 నాటికి భారత్‌లో 14 ఏళ్లలోపు ఉన్న పిల్ల ల సంఖ్యకంటే వృద్ధుల జనాబా ఎక్కువగా ఉంటున్నదని వెల్లడించింది. దీనితోప్రస్తుతంయువభారత్‌గా ఉన్న దేశం కాస్తావృద్ధభారత్‌గా మారుతుందనియుఎన్‌ఎఫ్‌పిఎ తన నివేదికలో క్రోడీకరించింది. దక్షిణభారత్‌లోని అన్ని రాష్ట్రాలతోపాటు ఉత్తరభారతంలోని హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో 2021 జాతీయసగటు కంటే ఆయా రాష్ట్రాల్లో వృద్ధుల సంఖ్య ఎక్కువ ఉందని తెలిపింది. ఈ సంఖ్య 2036నాటికి మరింత ఎక్కువవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాలు చెపుతున్నాయి. ఇక దేశంలో సంతాన సాఫల్యరేటు ఎక్కువ ఉన్న బీహార్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 2021 నుంచి 2036 మధ్య వృద్ధుల జనాభా శాతం జాతీయ సగటుకంటే తక్కువ ఉంటుందని తెలిపింది. 1961 నుంచి ప్రతి పదేళ్లకు వృద్ధ సంఖ్య సాధారణం నుంచి అధికంగా పెరుగుతోందని వెల్లడించింది. 2001 సంవత్సరానికి ముందు ఈ పెరుగుదల నెమ్మదించినా వచ్చే కొన్ని దశాబ్దాల్లో మరింతపెరుగుతుందని తెలిపింది. 2021 జనాభా అంచనాలప్రకారం దేశంలోప్రతి 100 మందిలో 39 మంది వృద్ధులున్నారని తెలిపింది. దక్షిణాది, పశ్చిమభారత ప్రాంతాలతో పోలిస్తే మధ్య, ఈశాన్య భారత ప్రాంతాల్లో యువత ఎక్కువగా ఉన్నారని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి వివరించింది.

# మేం చేసిన ఘోర తప్పిదం క్షమించండి: కెనడా ప్రధాని ట్రూడో



**టొరంటో, సెప్టెంబరు 28:** ఓ వైపో ఖలిస్తానీ అంశంలో భారత్‌తో వివాదం జరుగుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను నాజీ అంశం తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అది ఇప్పటికే తన ప్రభుత్వంలో స్పీకర్ రాజీనామాకు దారితీసింది. ఈ పరిస్థితుల్లో తాజాగా ట్రూడో బహిరంగ క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. అలాగే ఉక్రెయిన్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పేందుకు ఇప్పటికే దౌత్యమార్గాల్లో చర్చలు జరిపారు. రష్యాతో యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల కెనడాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గత శుక్రవారం పార్లమెంట్‌కు వచ్చారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఆంటోనీ రోటా ఉక్రెయిన్ నుంచి వలస వచ్చిన రెండో ప్రపంచ యుద్ధం మాజీ సైనికుడైన 98 యేళ్ల యారోస్లోవ్ హంకాను ఆహ్వానించారు. పార్లమెంట్‌లో జెలెన్‌స్కీ ప్రసంగం అనంతరం స్పీకర్ రోటా స్వయంగా అతడిని పరిచయం చేస్తూ, రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా నుంచి ఉక్రెయిన్‌కు స్వేచ్ఛను అందించడానికి పోరాడిన యోధుడిగా కీర్తించారు. దీంతో అక్కడే ఉన్న ప్రధాని జస్టిన్ ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా అందరూ చప్పట్లు కొడుతూ లేచి నిలబడ్డారు. పార్లమెంట్ గౌరవించిన హంకా రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ పక్షాన పోరాడిన *14వ వాఫన్ గ్రెనేడియర్ డివిజన్‌కు చెందిన వ్యక్తి అని ఆ తర్వాత తేలింది. దాంతో ఈ ఘటనపై ట్రూడో ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. దాంతో మంగళవారం స్పీకర్ రోటా పదవికి రాజీనామా చేశారు. అయినా ఈ వివాదం చల్లారకపోవడంతో ట్రూడో తాజాగా బహిరంగ క్షమాపణలు చెప్పారు.* శుక్రవారం జరిగిన ఘటనకు ఈ సభ తరఫున బేషరతుగా క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఈ విషయంలో ఇప్పటికే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఆ దేశ ప్రతినిధి బృందాన్ని దౌత్యమార్గాల ద్వారా సంప్రదించాం. ఆ రోజున పార్లమెంట్‌కు వచ్చిన వ్యక్తిని గుర్తించడంలో ఘోర తప్పిదం జరిగింది. నాజీ పాలనలో తీవ్రంగా నష్టపోయిన వారి చేదు జ్ఞాపకాలను విస్మరించినట్లయింది' అని ట్రూడో విచారం వ్యక్తంచేశారు. కెనడా పార్లమెంట్‌లో నాజీ సైనికుడికి జరిగిన సత్కారాన్ని రష్యా తీవ్రంగా నిరసించింది. * ఉక్రెయిన్ లక్ష్యాన్ని తప్పుదారి పటినంచేందుకు రష్యా ఈ తప్పిదాన్ని రాజకీయం చేస్తోంది. ఇది నాకు ఇబ్బందిగా ఉంది' అని ట్రూడో ఇప్పటికే ఓ సారి విలేకర్ల వద్ద వాపోయిన విషయం విదితమే.

# కోటాలో ఆగని ఆత్మహత్యలు 26కు చేరిన విద్యార్థుల మరణాలు

**జైపూర్, సెప్టెంబరు 28:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నప్పటికీ తాజాగా మరో మరణం వెలుగుచూసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి కోటాలో సొంతగానే నీట్ కోసం సిద్ధం అవుతున్నాడని తెలిపారు. వివిధ ఎంట్రెన్స్ టెస్టులు, పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన కోటాలో పొరుగు రాష్ట్రం నుంచి ఏటా వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ ఏడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. ఈ క్రమంలోనే అక్కడ విద్యార్థులు ఆత్మహత్యలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది 15 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా, ఈ యేడాది ఆ సంఖ్య పెరుగుతూ వస్తోంది. తాజాగా యూపి విద్యార్థి మరణంతో ఆ సంఖ్య 26కు చేరింది. ఇదిలా ఉంటే ఈ బలవన్మరణాలను నిలువరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో రెండు నెలలపాటు కోటాలోని శిక్షణా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి టెస్టులు నిర్వహించకూడదని స్థానిక యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సెప్టెంబరు, అక్టోబరులో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఇంకోవైపు వసతి గృహాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి వసతి గృహాల యజమానులు ఈ చర్యలు తీసుకొంటున్నారు. భవనాలపై అంతస్తు నుంచి దూకినా గాయ పడకుండా కింద ఆవరణల్లో వలలు కడుతున్నారు.



# అమెరికా వీసాలు 10 లక్షలు.. భారత్‌లో యుఎస్ ఎంబసీ రికార్డ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** భారత్‌లో అమెరికా ఎంబసీ సరికొత్త రికార్డ్ సృష్టించింది. ప్రస్తుత సంవత్సరంలో అన్నిరకాలు కలిపి మిలియన్ వీసాలను జారీ చేయాలన్న తమ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ ఏడాది ఇప్పటివరకు భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్య 10 లక్షలు దాటింది. ఈ విషయాన్ని అమెరికా రాయబార కార్యాలయం తన అధికారిక సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. భారత్‌లో ఈ యేడాది వీసాల ప్రక్రియలో మేం పెట్టుకున్న మిలియన్ వీసాల జారీ లక్ష్యాన్ని దాటేశాం. అయితే ఇక్కడితో మేం ఆగిపోం. రాబోయే నెలల్లో మరింత వృద్ధి సాధిస్తాం. అమెరికాలో పర్యటించేందుకు మరింత మంది భారతీయులకు అవకాశం కల్పిస్తాం అని అమెరికా ఎంబసీ తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికి ఓ వీడియో కూడా జత చేసింది. ఆ వీడియోలో భారత్‌కు అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ ఈ రికార్డుపై హర్షం వ్యక్తం చేశారు. మా ద్వైపాక్షిక సంబంధాల్లో ముఖ్యమైన దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన బంధం మాది. మా రెండు దేశాల మధ్య భాగస్వామ్యంమరింత బలోపేతమైంది. ఈ బంధాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు రాబోయే రోజుల్లో మరింత మంది భారతీయులకు రికార్డు స్థాయిలో వీసాలు అందిస్తాం అని గార్సెట్టి తెలిపారు. 2022 ఏడాది మొత్తంలో జారీ చేసిన వీసాలను మించి ఈ యేడాది ఇప్పటికే వీసాలు జారీ అయ్యాయని యూఎస్ ఎంబసీ వెల్లడించింది. ఇక 2019 నాటితో పోలిస్తే ఇది 20 శాతం ఎక్కువ అని తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రపంచవ్యాప్తంగా జారీ చేసిన వీసాల్లో 10 శాతం భారతీయులకే దక్కాయి. ఇక విద్యార్థి వీసాల్లో 20 శాతం హెచ్,ఎల్ కేటగిరీ ఉద్యోగ వీసాల్లో 65 శాతం భారతీయులకే జారీఅయ్యాయి.

# మిమ్మల్ని ఇక నుంచి 'డొనాల్డ్ డక్' అంటారు

## ట్రంప్‌పై తోటి నేతల విమర్శలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం రెండోవిడత ప్రాథమిక బహిరంగ చర్చ జరిగింది. వలసలు, చైనా, అమెరికా ఆర్థిక వ్యవస్థ గురించి అభ్యర్థులు వాడివేడిగా చర్చించారు. ఏడుగురు అభ్యర్థులు తమ వాదనలను బలంగా వినిపించారు. ఈ సందర్భంగా వారు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. రెండోసారి జరిగిన చర్చకు ఆయన గైర్హాజరు కావడాన్ని ఎత్తిచూపారు. ఈ సారి రిపబ్లికన్ పార్టీ తరఫున పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ఎనిమిది మంది పోటీ వడుతున్నారు. వారిలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో దూసుకు పోతున్నారు. అయితే ఆయన ఈ బహిరంగ చర్చలకు గైర్హాజరు కావడంపై న్యూజెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ విమర్శలు చేశారు. ట్రంప్ తన గోల్ఫ్ క్లబ్స్ గోడల వెనుక దాక్కుంటున్నారు. మీరు ఈ చర్చా కార్యక్రమాలను పట్టించుకోవడంలేదు. తర్వాత మీకు ఏం జరుగుతుందో నేను చెప్పాను. మీరు ప్రతిసారి ఇలాగే చేస్తే మిమ్మల్ని ఇకముందు ఎవరూ డొనాల్డ్ ట్రంప్ అని పిలవరు. డొనాల్డ్ డక్ అని పిలుస్తాం అని విమర్శించారు.



ఇక ఈ చర్చ జరుగుతోన్న సమయంలో ట్రంప్ మిచిగాన్‌లో ఆటో ఇండస్ట్రీ కార్మికులను కలుసుకున్నారు. ఆయన ఈ రోజు ఈ వేదికపై ఉండాలి. కానీ ఆయన మిస్ అయ్యారు అంటూ మరో అభ్యర్థి ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటీస్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ట్రంప్ పలు కేసుల్లో నేరాభి యోగాలు ఎదు ర్కొంటున్న సంగతి తెలిసిందే. అయినా సరే అభ్యర్థిత్వ రేసులో దూసుకు పోతున్నారు. తాను ఈ బహిరంగ చర్చలకు హాజు కానని ఇప్పటికే చెప్పేశారు.



# భారీ అగ్నిప్రమాదం: 35 మందిని కాపాడిన స్థానికులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** నగరంలోని ఒక భవనంలో మంటలు చెలరేగి భారీ అగ్నిప్రమాదం సంభవిచండంతో స్థానికులు సాహసోతపేతంగా ముందు దిగి 35మందిని కాపాడారు. ఇరుకైన దారుల్లోవెళ్లడానికి అగ్నిమాపక యంత్రాలకు వీలుకాలేదు. స్థానికులు కాపాడిన వారిలో నాలుగేళ్లచిన్నారికూడా ఉంది. ఢిల్లీలోనిముఖర్జీనగర్‌లోనిమహిళల వసతిగృహంలో గురువారం మంటలు చెలరేగాయి. విద్యుత్‌మీటర్లు ఉన్న ప్రాంతంనుంచి ఆ మంటలు వచ్చాయి. అక్కడ పాత ఫర్నిచర్ ఇతర సామాన్లు ఉన్నాయని ఢిల్లీ మున్సిపల్‌కార్పొరేషన్‌ప్రకటించింది. అక్కడప్రారంభం అయిన మంటలు తర్వాతెగువ అంతస్తులకు దూసుకుపోయాయి. దీనిపై సమాచారం అందుకున్న ఫైరింఖున్లశాఖ 20 ఫైరింజన్లను పంపించింది. కానీ ట్రాఫిక్ అంతరాయాలవల్ల ఎనిమిది మాత్రమే అక్కడకు వచ్చాయి.పరిసిథతిని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించారు. లోనల ఉన్నవారిని కాపాడేందుకు తమవంతు ప్రయత్నంచేసారు. ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఘటన దృశ్యాల్లో కొందరు వ్యక్తులు కలిసి లోపలివైపునుంచి తాళం వేసి ఉన్న భవనం గేట్లు తెరవడం కనిపించింది. అగ్నిమాపక సిబ్బందితోకలిసి వారుకూడా వసతిగృహంలోని మహిళలను కాపాడారు. మంటలు ఎగిసిపడుతున్నా భవనం అంతా దట్టుటమైన పొగ అలుముకున్నా వారు డేరిర్గ్‌గా ముందుకెళ్లారు. దాంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఈ ఘటననుంచి 35 మంది సురక్షితంగా బయటపడ్డారు. ముఖర్జీనగర్ ఢిల్లీయూనివర్సిటీకి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ పేయింగ్ గెస్ట్ హాస్టల్స్, కోచింగ్‌సెంటర్లు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ప్రస్తుతం వసతిగృహం నిర్వాహకులపై కేసునమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

# మణిపూర్‌లో మళ్లీ కల్లోలం

## పుల్వామా దర్యాప్తు ఐపిఎస్ అధికారికి పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థుల హత్యతో ఆందోళనలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ ఎస్ఎస్పీ రాకేశ్ బల్వాల్‌ను తన సొంత కేడర్ అయిన మణిపూర్‌కు బదిలీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో అల్లర్ల కట్టడి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌కు చెందిన రాకేశ్ బల్వాల్ 2021 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. మణిపూర్ కేడర్‌లో ఐపిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, 2018లో ఎన్ఐఎలో ఎస్పీగా పదోన్నతి పొందారు. 2019లో పుల్వామాలో జరిగిన భీకర ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ ఘటనను దర్యాప్తు చేసిన ఎన్ఐఎ బృందంలో రాకేశ్ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2021 డిసెంబరులో పదోన్నతిపై అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్ర పాలిత ప్రాంతాలు కేడర్‌కు బదిలీ అయ్యారు. శ్రీనగర్ సీనియర్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా మణిపూర్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన తిరిగి సొంత కేడర్ పంపించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. తాజాగా దీనిపై ఉత్తర్వులు వెలువడ్డాయి.

# పంజాబ్‌లో మూడురోజులపాటు రైతుసంఘాల రైల్‌రోకో



**జలంధర్, సెప్టెంబరు 28:** పంజాబ్‌లోని వివిధ రైతు సంఘాల నాయకులు ఆధ్వర్యంలో తమ డిమాండ్ల పరిష్కారం కోసం వేరువేరుప్రాంతాల్లో రైల్ రోకో నిర్వహించారు. ఇటీవలి వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, పంటలకు ఆహార ఉత్పత్తులకు కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని తమ డిమాండ్లలో కీలకమైనవిగాప్రకటించారు. అలాగే పంటనష్టం సంభవించినందుకు గాను రుణమాఫీని అమలుచేయాలని కోరారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఆధ్వర్యంలో వ ు నిర్వహించే రైల్‌రోకోను అమృత్‌సర్‌లో ప్రారంభించారు. కమిటీ ప్రతినిధి సర్వన్‌సింగ్ పాంధేర్ మాట్లాడుతూ పంజాబ్ రైతులపట్ల ఎవ్వరైనాసరే నిర్లక్ష్యం చూపిస్తే హర్యానుంచి కూడా రైతులు పంజాబ్‌రైతులతో కలిసి చేరి ఉద్యమిస్తారని, దేశవ్యాప్తంగా రైతులంతా సంఘటితం అవుతారని పేర్కొన్నారు. ఉత్తరభారతంలోని 18 యూనియన్లు ఈ ఆందోళనకు పిలుపునిచ్చాయి. హోంమంత్రి అమిత్‌షా అమృత్‌సర్‌కు వచ్చి ఎంఎస్‌పి గ్యారంటీకి చట్టభద్దత కల్పిస్తామని, అయితే కమిటీ ఏర్పాటుచేయాల్సి ఉందని హామీ ఇచ్చారని, అయినా కూడా ఇప్పటికీ పూర్తికాలేదని పాంధేర్ వెల్లడించారు. అలాగే ఢిల్లీలో నిర్వహించిన రైతు అందోళనలపరంగా నమోదయిన కేసులను కూడా ఇప్పటివరకూ ఉపసంహరించలేదని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతునేత పేర్కొన్నారు. అలాగే లఃంపూర్‌ఖేరి సంఘటనలో చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం అందించాలని, ఇప్పటికీ హామీ నెరవేరలేదన్నారు. వరదల నష్టపరిహారం 50 వేలకోట్లు అందించాలని డిమాండ్‌చేసామని, డ్రోన్లద్వారా పంపిణీ అవుతున్న మాదకద్రవ్యాలరవాణాపై సరైన పర్యవేక్షణలేదని, సరిహద్దుల్లో మరింత నిఘా పెంచాలని వారు డిమాడ్‌చేసారు. తమ నిరసన మొత్తం కేంద్రంపైనేనని ఆయన పేర్కొన్నారు. తమ ఆందోళనకు హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్; రాజస్థాన్ రాష్ట్రాలనుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. ఎంఎన్‌రేగా కింద 300 రోజులు పని కల్పించాలని తమ డిమాండ్లుగాపేర్కొంటున్నారు. తమ ఆందోళనలో భాగంగా మోగా, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, బాటాలా రైల్వేస్టేషన్లలో రైల్‌రోకో నిర్వహించారు. జలంధర్‌జిల్లాలో కంటోన్మెంట్, తరన్‌తరన్ స్టేషన్లు, సంగ్రూర్, నభా స్టేషన్లలోను, ఫిరోజ్‌పూర్‌జిల్లాలోని బస్తీ ట్యాంక్‌వాలి, మల్లాన్‌వాలా, భటిండ ఆ జిల్లాలోని ఫిరోజ్‌పూర్, అమృత్‌సర్‌లోని దేవాదాస్‌పురా స్టేషన్లలో రైల్‌రోకో నిర్వహించారు. ఆరు రాష్ట్రాలనుంచి 16 రైతు సంఘాలు ఈ నిరసనకు మద్దతు పలికాయి. పంజాబ్‌లో భగవంత్‌మాన్‌ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను మానుకోవాలని, భారత్‌మాలా ప్రాజెక్టుకింద సేకరించిన భూములకు మార్కెట్ ధరలకు ఆరురెట్లు పరిహారం చెల్లించాలని, లఃంపూర్‌ఖేరి వాసులకు నష్టపరిహారం ఇవ్వాలని ధోషులను చట్టపరంగా శిక్షించాలని రైతు సంఘాలు తమ డిమాండ్లుగా పేర్కొంటున్నాయి.

# డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్ట్

**ఛండీగఢ్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్ ఎమ్మెల్యేను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఓ డ్రగ్స్ సంబంధిత కేసులో భోలాత్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను గురువారం ఉదయం ఛండీగఢ్‌లోని ఆయన నివాసంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా నార్కోటిక్స్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) చట్టం కింద గతంలో నమోదైన కేసులో భాగంలో జలాలాబాద్ పోలీసులు గురువారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో సోదాలు జరిపారు. పోలీసుల తనిఖీల సమయంలో ఎమ్మెల్యే ఖూఐరా ఫేస్‌బుక్‌లో లైవ్ ఏర్పాటు చేశారు. ఈ విడియోలో తనను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని పోలీసులతో సుఖ్‌పాల్ సింగ్ వాగ్వాదానికి దిగారు. అరెస్ట్‌కు సంబంధించి వారెంట్ చూపించాలని అడగటం కూడా కనిపిస్తోంది. అనంతరం పోలీసులు ఎమ్మెల్యే ఖైరాను అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే అరెస్ట్‌ను అతని కుటుంబ సభ్యులు అడ్డుకోగా బలవంతంగా పోలీసులు తమ వాహనంలోకి ఎక్కించారు. అనంతరం జలాలాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే అరెస్ట్‌పై జలాలాబాద్ డీఎస్పీ అర్చు రామ్ శర్మ మాట్లాడుతూ, పాత ఎన్‌డిపిఎస్ కేసులో ఖైరాను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే ఈ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసిందని, అరెస్టును వ్యతిరేకిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# చైనాపై నిరసనల హోరు జిన్‌పింగ్ దిష్టిబొమ్మ దహనం

**ఇటానగర్, సెప్టెంబరు 28:** ఉషు ఆటగాళ్లను ఆసియా క్రీడల్లో పాల్గొనకుండా చేసినందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు అరుణాచల్ ప్రదేశ్‌వాసులు. తమ రాష్ట్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులకు చైనా వీసాలు నిరాకరించడాన్ని నిరసించారు. అఃల భారత విద్యార్థి పరిషత్ లోని లోహిత్ యూనిట్, ఆల్ అరుణాచల్ ప్రదేశ్ యూత్ ఆర్గనైజేషన్ తిరప్, చాంగ్లాంగ్,లాంగ్డింగ్ స్టూడెంట్స్ యూనియన్ సహకారంతో రాష్ట్రంలో ఆందోళన నిర్వహించారు. ముగ్గురు క్రీడాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గురు క్రీడాకారులు ఒనిలుతేగా, నేమన్‌వాంగ్సు, మెపుంగ్ లాంగులకు చైనా వీసాలను రద్దు చేయ డంతో చైనాలో జరిగిన ఆసియా క్రీడలలో పాల్గొనలేక పోయారు.

# డేటా ఉల్లంఘనకు పాల్పడితే రూ.500 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** కేంద్ర ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ చట్టాలు, డేటా పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘనులకు రూ.500 కోట్లవరకూ జరిమానా విధించే ప్రతిపాదనను తీసుకువస్తోంది. డిజిటల్ ఇండియా బిల్లులో ఈ అంశాన్ని ప్రత్యేకించి పొందుపరిచారు. కేంద్రం ఈ బిల్లుకు సంబంధ్ధఇంచి ఏదిని ప్రభుత్వ ఏజెన్సీకి పర్యవేక్షణబాధ్యతలు అప్పగిస్తుందని తెలుస్తోంది. డిజిటల్ డేటా సేకరణ, రద్దీ, రిసీవ్‌చేసుకున్న ట్రాన్స్‌మిట్‌చేసిన గణాంకాలను పరిశీలించి ఉల్లంఘన జరిగితే 500 కోట్లవరకూ కూడా జరిమానా విధించే అవకాశం ఉద్దఇ. అలాగే ముందుగా మొత్తం డిజిటల్ డేటాను నిల్వచేయాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీని పెంచినట్లవుతుంది. అలాగే మాల్‌వేర్ చొరబాటును కూడా నియంత్రించేందుకు వీలుకలుగుతుంది. ఎలక్ట్రానిక్స్, ఐటి (మైయిటీ)శాఖ డిజిటల్ ఇండియా బిల్లుకు సంబంధించి ముసాయిదానురూపొందిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఐటి చట్టాన్ని సవరించి కొత్తగా డిజిటల్ డేటా బిల్లును తెస్తోంది. ఇంటర్నెట్ వచ్చిన తొలినాళ్లలో అంటే 22 ఏళ్లక్రితం ఐటి చట్టాన్ని అమలుచేసారు. ఈ జరిమానా మొత్తం డిజిటల్ ఇండియా బిల్లులోప్రతిపాధించిన అధికారిక అమలు ఏజెన్సీ నిర్ణయిస్తుంది. అయితే జరిమానా విధించేముందు ఉల్లంఘించిన అంశాలను నిశితంగాపరిశీలిస్తుంది. ఉల్లంఘన తీవ్రత, ఎంతమంది వినియోగదారులపై ఈప్రభావం పడింది, ఎంత వ్యవధిలోపు ఎంతమందిపై ఈ ప్రభావం చూపించిందని మదింపుచేస్తుంది. చివరిగా వీటన్నింటినీ మదింపుచేసి జరిమానా మొత్తం నిర్ణయిస్తుంది. ఈ చట్టంపై ఉన్న వివాదాల విచారణపరిధి సివిల్‌కోర్టుల్లో ఉండదని తేలింది. డిజిటల్ ఇండియా అధారిటీ చేసిన తీర్మానాలు సంతృప్తికరంగా లేకపోతే వాటిని సుప్రీంకోర్టులో మాత్రమే సవాల్‌చేసుకోవాల్సి ఉంటుంది. సైబర్ ఉల్లంఘనలను డాక్సింగ్, సైబర్ స్క్వాటింగ్, ఆస్ట్రోటర్ఫింగ్, డాగ్ విజ్లింగ్ వంటి పేర్లను ఈనేరాలకు సూచించారు. ఇవన్నీ కూడా శిక్షార్హమైన ఉల్లంఘనలకిందకే వస్తాయి. ఇటీవల వృద్ధిలోకి వచ్చిన కృత్రిమమేధ ద్వారా వచ్చినసవాళ్లను అధిగమించేందుకు వీలుగాను,సైబర్ చొరబాట్లను నియంత్రించేందుకు ఈ డేటా పరిరక్షణ బిల్లు దోహదంచేస్తుందని కేంద్ర మైయిటీ వెల్లడించింది.

# కావేరి జలాల విడుదలపై నేడు కర్ణాటక బంద్

**బెంగళూరు, సెప్టెంబరు 28:** కావేరి జల వివాదం రెండు దక్షిణాదిరాష్ట్రాలమధ్య ముదురుతోంది. పదివేల క్యూసెక్కుల నీటిని విడుదలచేయాలన్న ఉత్తర్వులపై కర్ణాటకలో రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రెండు దశల బంద్‌ను పాటించాలని కన్నడఒక్కుట అన్న సంస్థ ఇచ్చినపిలుపుమేరకుశుక్రవారం మొత్తంకర్ణాటక బంద్‌కు ఏర్పాట్లుచేస్తున్నారు. కర్ణాటక రక్షణ వేదికే, కన్నడ చలవాలి వివిధ రైతు సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. టౌన్ హాలునుంచి ఫ్రీడమ్ పార్క్‌వరకూ మార్చ్‌ను నిర్వహించాలని ఈ సంఘాలు నిర్ణయించాయి. ప్రజలు, రైతులు, మేధావులు విరివిగా ఈ ర్యాలీలో పాల్గొనాలని సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్త బంద్‌కావడంతో హైవేలు, టోల్‌గేట్‌లు, రైలు సర్వీసులు, ఎయిర్‌పోర్టులు కూడా స్తంభింపచేస్తామని పేర్కొంటున్నారు. కర్ణాటకలోప్రస్తుతం ప్రతిపక్షాలుగా ఉన్న బిజెపి, జెడిఎస్‌లు ఈ ఒబద్‌కు తమ మద్దతుప్రకటించాయి. అలాగే హోటళ్లు, ఆటోరిక్షాల సంఘాలు, వివిధ ప్రైవేటు రవాణా సంస్థలు కూడా బంద్‌లో పాల్గొనేందుకు ముందుకువచ్చాయి. నయందహళ్లినుంచి ఫ్రీడమ్ పార్కువరకూ ర్యాలీ తీస్తామని ఆటోరిక్షా డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు తన్వీర్‌పాషా వెల్లడించారు. అలాగే బృహత్ బెంగళూరు హోటల్ అసోసియేషన్ కూఎడా బంద్‌కు నైతిక మద్దతునుప్రకటించింది. ఇక రాష్ట్ర రవాణాశాఖ అన్ని కార్పొరేషన్లకు సర్క్యులర్‌జారీచేసి యధావిధిగా సర్వీసులు నడపాలని ఆదేశించింది.

# వర్షంలోనూ కొనసాగిన శోభాయాత్ర

## ట్యాంక్‌బండ్ చుట్టూరా జాతరను తలపించిన వైనం



**హైదరాబాద్, సెప్టెంబరు 28: ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం గురువారం గణేశ నిమజ్జన శోభతో ఆధ్యాత్మికంగా కళకళలాడింది. 11 రోజులపాటు సాగిన వినాయక చవితి ఉత్సవాల ముగింపు వేడుకలు ముగిసిన నేపథ్యంలో జరిగిన నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా సాగింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఒపి) విగ్రహాల నిమజ్జనం అప్ప ర్ ట్యాంక్‌బండ్ మార్గంలో జరుగుతుందా? లేదా? అనే అనుమానాలకు చివరి నిమి షంలో తెరపడడంతో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవసమితి సహా ఇతర ధార్మిక సంఘాలు నిరసనను విడడం తెలిసిందే. ట్యాంక్‌బండ్‌లో పిఒపి విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో ఈ విషయమై సర్కారు వేరుగా ఏర్పాట్లు చేయడంతో పరిస్థితులు చక్కబడ్డాయి. పిఒపి విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ పక్కన నెక్లెస్‌రోడ్ సహా పలుచోట్ల 150 కృత్రిమ నీటికొలనులను బల్దియా ఏర్పాటు చేయడంతో ఈ సమస్య చాలావరకు తీరడంతో ఆయాప్రాంతాల ప్రజలు సంబరాలతో ఈ వేడుకలు జరుపు కున్నారు. ఇదే సమయంలో అప్పర్ ట్యాంక్‌బండ్‌పైనా వినాయక విగ్రహాల నిమజ్జనానికి చివరినిమిషంలో అనుమతిఇవ్వడంతో శోభాయాత్ర సాఫీగా సాగింది.

గణేశ నిమజ్జనం అంటేనే ట్యాంక్‌బండ్‌లో వేలాది విగ్రహాలను నీటిలో ముంచడం. ఇందుకోసం ట్యాంక్‌బండ్ చుట్టూ పదుల సంఖ్యలో భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం, వీటి నిర్వహణ కోసం తగినంత మంది మార్బలం ఉండడం విదితమే. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాల నుంచి తరలివచ్చే విగ్రహాలు సవ్యంగా తరలివచ్చేందుకు వీలుగా నిమజ్జనం జరిగే రోజున ప్రధాన మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం పరిపాటి. గణేశ నిమజ్జనం చివరిరోజున హైదరాబాద్ నగరమంతా కోలాహలంగా వుండడం చెప్పుకోదగ్గ అంశం. అప్పర్ ట్యాంక్‌బండ్ మార్గం, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డుతోపాటు పివి మార్గ్‌లోనూ నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇదివరకటితో పోలిస్తే అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వరుసగా రెండవ ఏడాది కూడా భారీ సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనానికి అనుమతించలేదు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఈ నిబంధనలను రూపొందించిన పోలీసులు ఇందుకోసం లిబర్టి, ఇక్బాల్ మినార్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ ప్రారంభ ప్రాంతాలలో ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. విగ్రహాల ఎత్తులను దృష్టిలో వుంచుకుని వాటిని ఎక్కడికి పంపాలనేది పోలీసులు ముందుగానే నిర్ణయం తీసుకున్నారు. దీంతో వరుసగా రెండో యేడాది కూడా ట్యాంక్‌బండ్ చుట్టూ వున్న నాలుగు మార్గాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ట్యాంక్‌బండ్ చుట్టూర వున్న అన్ని మార్గాల్లో ప్రజలు వేల సంఖ్యలో రావడంతో అంతా జాతరలను, తిరునాళ్లను తలపించాయి. నిమజ్జనోత్సవాలను తిలకించేందుకు వచ్చిన వారిలో అనేకమంది విదేశీయులు కూడా వున్నారు. ఇంకొందరు భారీవినాయక విగ్రహాలు, బందోబస్తు కోసం వచ్చిన పోలీసులతో సెల్ఫీలు దిగారు. భక్తులతో పాటు పోలీసులు సైతం డ్యాన్స్‌లు చేయడం విశేషం. కాగా గణేశ నిమజ్జనంసాగే సమయంలో సాయంత్రం ఐదు గంటల తరువాత వర్షం కురిసింది. జంట నగరాలు, శివార్లలోనూ అనేకచోట్ల నిమజ్జనం సాగిన మార్గాలు, చెరువుల వద్ద కూడా వర్షం కురిసింది. ట్యాంక్‌బండ్ చుట్టూరా పలుమార్లు వర్షం కురిసినా నిమజ్జనానికి వచ్చిన వారు తడుస్తూనే ఈ వేడుకలను తిలకించారు.



పార్టీ కండువా కప్పతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## బిజెపిలోకి కొనసాగుతున్న వలసలు

**దుబ్బాక, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని గోసాన్‌పల్లి గ్రామాని చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మనోహర యాదవ్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారం స్థానికి దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్‌రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి తోనే దుబ్బాక అభివృద్ధి చెందుతుందని విశ్వసించే బిజెపిలోకి వివిధ పార్టీల నుండి అధిక సంఖ్యలో వలసలు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల బిజెపి అధ్యక్షుడు అంబటి శివప్రసాద్ గౌడ్, బూత్ అధ్యక్షుడు అక్కదేవి రెడ్డి, గౌతమ్‌గౌడ్, సాయి రెడ్డి, మాడుగుల అశోక్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఐదు రోజులపాటు భారీవర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్టోబరు 2వ తేదీ వరకూ రాష్ట్రంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇక హైదరాబాద్‌లో అయితే తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం కురుస్తుందని వెల్లడించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. మరోపక్క ఉదయం పూట పొగ మంచు కురిసే వీలుందని తెలియచేసింది. దీంతో గరిష్ట ఉష్ణోగ్రతలు 31 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలు ఉండే అకాశం ఉందని వివరించింది. కాగా హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గురువారం ఒక మోస్తరు వర్షం కురిసింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని నిర్మల్, కామారెడ్డి, కొత్తగూడెం, రంగారెడ్డి, సిద్దిపేట్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో చెదురు మదురు నుండి ఒక మోస్తరు వర్షం కురిసింది. కామారెడ్డి జిల్లాలో అయితే అత్యధికంగా వర్షపాతం నమోదు అయింది.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### సిఎస్‌కు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ సిఎస్‌ని కోరింది. ఈమేరకు అసోసియేషన్ అధ్యక్షులు సి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్‌లు సిఎస్ శాంతికుమారికి లేఖ రాశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే తమ ప్రధాన డిమాండ్లు ఈహెచ్‌ఎస్ అమలు, పిఆర్‌సి నియామకం, మధ్యంతర ఉపశమన ప్రకటన, కేంద్ర ప్రభుత్వంతో సమానంగా 2022 జనవరి నుంచి జూలై 2023వరకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఆర్‌లను విడుదల, కమ్యుటేషన్ ఆఫ్ పెన్షన్ విలువ వ్యవధిని 15 ఏళ్ళ నుంచి 13 యేళ్లకు తగ్గించడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. దీనిపై ఇప్పటికే పలువురు అధికారులు, రాష్ట్రప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు లేఖలో పేర్కొన్నారు.

## నేడు చెరుకూరి వీరయ్య అంత్యక్రియలు



**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** నీటిపారుదల రంగ నిపుణుడు, రిటైర్డు ఇంజినీరు చెరుకూరి వీరయ్య(92) కన్ను మూశారు. శుక్రవారం మహా ప్రస్థా నంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. అనారోగ్యానికి గురై నగ రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన విషయం తెలిసిందే. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టుల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. కృష్ణా, గోదావరి జలాలు, నీటి వినియోగం, ఆయ కట్టు అభివృద్ధిపై విశేష అనుభవం గడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా చేరిన వీరయ్య తర్వాత నీటిపారుదల శాఖలో నాగా ర్జున సాగర్, శ్రీశైలం, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ, శ్రీశైలం కుడిగట్టు కాలువ, ఎడమగట్టు కాలువ, ఒడిశాలోని కోలాబ్ నదిపై ఉన్న బలిమెల డ్యామ్‌లో పనిచేశారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజి నీర్‌గా పనిచేస్తూ పదవీవిరమణ చేశారు. అనంతరం ప్రభుత్వంలోనూ, పలు సంస్థల్లోనూ సలహాదారుగా పనిచేశారు. ఎపి ప్రభుత్వానికి జలవనరుల సలహాదారుగా, నిపుణుల కమిటీ సభ్యుడిగా, ఇండో-డచ్ ప్రాజెక్టులో కన్స ల్టెంట్‌గా, ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చేందుకు పాఠ్యాంశాల తయారీ కమిటీలో సభ్యునిగా, కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణ కమిటీ సభ్యునిగా పనిచేశారు. సాగునీటి ప్రాజెక్టులపై ఆయన అనేక పుస్తకాలు రచించారు. శుక్రవారం మహాప్రస్థానంలో వీరయ్య అంత్యక్రియలు జరుగుతాయని ఆయన సన్నిహితులు తెలిపారు.

## భూముల అమ్మకంతో ఖాజాలో రూ.6,806 కోట్లు జమ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** భూముల అమ్మకానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు 6,806 కోట్ల రూపాయల మేర రెవెన్యూ జమ అయింది. ఆర్థిక శాఖ అధికారవర్గాల వివరా ప్రకారం కోకాపేట్‌లో ఎకరం 100 కోట్ల రూపాయలు పలికిన స్థలంతోపాటు, అన్ని ప్లాట్లకు నిర్ణీత గడువులోగా చెల్లింపులు పూర్తి చేశాయి. కోకాపేట్‌లో 45 ఎకరాల విస్తీర్ణంలోని ఏడు ప్లాట్లకు 3,319. 60 కోట్ల రూపాయలు, బుద్వేల్‌లో 100 ఎకరాల విస్తీర్ణంలోని 14 ప్లాట్లకు 3,625.73 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ రెంటి మీద మొత్తంగా 6,945.33 కోట్ల రూపాయలు వాటిని పాడుకున్న రియల్‌ఎస్టేట్ సంస్థలు హెచ్‌ఎండీఏ ఖాతాకు జమ చేశాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 6,945.33 కోట్ల రూపాయల్లో 2 శాతం చొప్పున 138.90 కోట్ల రూపాయలను మినహాయించుకున్న హెచ్‌ఎండీఏ అధికారులు మిగిలిన మొత్తం 6,806.43 కోట్ల రూపాయలను రాష్ట్ర ఖజానాకు జమ చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు వెల్లడించారు.

## మిర్యాలగూడలో ఘనంగా నిమజ్జన వేడుకలు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** వినాయక చవితి నవరాత్రి వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న గణ నాధునికి గురువారం ప్రత్యేక పూజలు చేసిన భక్తులు జైజై గణేశా..బైబై గణేశా..డప్పుచప్పులు మేళాతాళాలు నడుమ అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. వేడుకల్లో భాగంగా మిర్యాగూడ పట్టణంలోని రెడ్డ కాలనీలో నిర్వహించిన లడ్డు వేలం పాటను దాసరాజు దుర్గాప్రసాద్ దంపతులు అత్యధికంగా రూ.3లక్షల 3వేలు పాడారు. గణేష్ మార్కెట్‌లో లడ్డు రూ.1.25.116లకు మామిడి సత్యనారాయణయాదవ్ దంపతులు కైవసం చేసుకున్నారు. చివరి రోజు ఇందిరమ్మకాలనీ, బాపూజీనగర్‌కాలనీలతో పాటు మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో సుమారు 800మందికి టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి సహాకారంతో అన్నదానం చేశారు. కోలాటాలు, డప్పు చప్పుల్లు, నృత్యాల నడుమ నిమజ్జనానికి తరలించారు. మిర్యాలగూడ మండలంలోని 50 వరుకు, పట్టణ పరిధిలోని 70 వరకు విగ్రహాలు ప్రతిష్టించారు.



రూ.3లక్షల 3వేలకు లడ్డు పాట దక్కించుకున్న దుర్గాప్రసాద్ దంపతులు

# అంగట్లో అంగన్‌వాడీ గుడ్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తనిఖీ, పర్యవేక్షణ, అజమాయిషీ లేక పోవడంతో అంగన్వాడీ గుడ్లు అంగట్లో దర్శనమిస్తున్నాయి. అంగన్వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం సరఫరా చేస్తున్న కోడి గుడ్లు పలు చోట్ల లబ్దిదారులకు అందడం లేదు. అంగన్వాడీలకు సరఫరా చేసే గుడ్లు పక్కదారిపట్టకుండా కోడి గుడ్లపై స్టాంపులు వేస్తున్నా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతూనే ఉన్నాయి. గడ్లును లబ్దిదారులకు అందించకుండా మార్కెట్ కొందరు మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు.

### ముద్రలు ఉన్నా మార్కెట్లకు మళ్లింపు

గుడ్లపై స్టాంపులు వేస్తున్నప్పటికీ అవి కిరాణా షాపులు, ఇతర మార్కెట్లకు మళ్లిపోతున్నాయి. ఈ విధంగానే ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రం వడ్డెర కాలనీలోని ఒక దుకాణంలో అంగన్వాడీ గుడ్లు దర్శనమిచ్చాయి. వడ్డెర కాలనీకి చెందిన ఓ మహిళ అక్కడి కిరాణా షాపులో గుడ్లు కొనుగోలు చేయగా, దుకాణదారుడు అంగన్వాడీ స్టాంపులు ఉన్న గుడ్లు ఇచ్చారు. గుడ్లు మీద అంగన్వాడీ స్టాంపులు ఉండటంతో గుర్తించిన సదరు మహిళ ఈ గుడ్లు ఎక్కడివంటూ దుకాణదారుడిని నిలదీసింది. ఈ వివాదంతో చుట్టుపక్కల ఉన్న పలువురు మహిళలు అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వారు గత కొన్ని రోజులుగా తమకు గుడ్లు అందడం లేదని, మీకు అమ్మకానికి ఎలా వచ్చాయని దుకాణదారుని ప్రశ్నించారు. సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులకు ఫిర్యాదు చేయడంతో సూపర్‌వైజర్ అక్కడి చేరుకుని దుకాణదారుడిని గుడ్లు ఎక్కడి నుండి వచ్చాయనే వివరాలను సేకరించింది. తదుపరి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో ఉన్నారని, గుడ్లు బయటకు ఎలా వచ్చాయనేదానిపై పూర్తి విచారణ జరిపి అధికార్లకు నివేదిక ఇస్తామని తెలిపారు.

# వక్రతుండ మహాగణపతికి ఘనంగా వీడ్కోలు

### కొత్తగూడెంలో అంబరాన్నంటిన శోభాయాత్ర

### గంగమ్మ ఒడికి చేరిన విఘ్నేశ్వరుడు

**కొత్తగూడెం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తొమ్మిది రోజులు పూజలందుకున్న విఘ్నేశ్వ రుడు వెళ్లిరావయ్య... మళ్లీ రావయ్య అంటూ జిల్లా ప్రజలు గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. ముందుపూజలు అందుకునే వక్రతుండ గణనాథుడికి తొమ్మిది రోజులు పూజలు చేసిన భక్తులు చివరిరోజు గురువారం భక్తిశ్రద్దలతో సాగనంపారు. గంగమ్మ ముద్దుల తనయుడు గణపయ్యను గంగమ్మ వొడికి చేర్చారు. వాడవాడలా వెలిసిన గణపయ్యను మంటపాల నుంచి తీసి ప్రత్యేక వాహనాల్లో కూర్చోబెట్టి డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను ప్రకాశం స్టేడియం వద్ద నిర్వహించిన శోభాయాత్ర వద్దకు తరలించి ఒకే వరుసలో విగ్రహాలన్నింటినీ తరలించారు. దీంతో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టేజి పై నుంచి నాయకులు విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి వీడ్కోలు పలికారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఎంజీరోడ్ మీదుగా విగ్రహాలన్నింటినీ లక్ష్మీదేవిపల్లి, ఇల్లెందు క్రాస్‌రోడ్, పాల్వంచ మీదుగా భద్రాచలం గోదావరి నదికి తరలించి అక్కడ విగ్రహాలను నిమజ్జనం చేశారు.



గోదావరిలో నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక విగ్రహాలు



సిరిసిల్లలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా గణేశ నిమజ్జనం

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** గత పదకొండు రోజుల పాటు పూజలందుకున్న గణనాధునికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక చవితి పండుగ నుంచి పదకొండు రోజుల వరకు పూజలందుకున్న గణ నాధుడు మానేరు గంగమ్మ ఒడికి చేరాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వినా యకనిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలం కరించిన వాహనాల్లో పెద్దపెద్ద వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసు కెళ్ళారు. డప్పు చప్పుళ్లు, యువకుల నృత్యాలు, చిన్నాపెద్దా తేడా లేకుండ కోలా టాలతో వెళ్లారు. సాయంత్రం నుంచి వినాయకులను తరలించే కార్య క్రమం ప్రారంబం కాగా శుక్రవారం వేకువ జాము వరకు నిమజ్జనం చేశారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు నిమజ్జనం సందర్భంగా మా నేరు వాగులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గాంధీచౌక్‌లో ఉత్సవ కమిటి ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వేదిక ద్వారా శోభయాత్రగా వస్తున్న వినాయకు లకు స్వా గతం పలికారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పా ట్లను చేశారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు.

## డిసెంబరు 4 నుండి జనవరి 20 వరకూ విడతల వారీగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. డిసెంబరు 4 నుండి 2024 జనవరి 20వ తేదీ వరకూ విడతల వారీగా సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొంటారని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ గురువారం ప్రకటించింది. దేశ, రాష్ట్ర, ప్రాంతాల వారీగా ఆందోళనలు జరగనున్నట్లు తెలిపింది. కాగా భారత్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్‌లకు చెందిన ఉద్యోగులు జనవరి 19, 20 తేదీల్లో దేశ వ్యాప్తంగా సమ్మెకు వెళతారని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. అంతకు ముందు పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తదితర బ్యాంకు ఉద్యోగులు డిసెంబరు 4వ తేదీ నుండి 8వ తేదీ వరకూ సమ్మెకు దిగాలని నిర్ణయించారు. డిసెంబరు 11వ తేదీన ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగు సమ్మె చేయనున్నారు. అనంతరం జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకూ కూడా ప్రాంతా వారీగా సమ్మె చేయాని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ నిర్ణయించింది. దీంతో ఉద్యోగులు సమ్మెకు వెళుతున్న ఆయా రోజుల్లో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి.

## టాలీవుడ్ డ్రగ్స్ కేసు..

# లావాదేవీలన్నీ కోడ్ భాషలోనే జరిగాయి!

### పోలీసుల నిర్ధారణ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఇటీవల వెలుగుచూసిన టాలీవుడ్ డ్రగ్స్ దందా అంతా కోడ్ భాషలోనే సాగినట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా వున్న సినీ నిర్మాత వెంకటరమణా రెడ్డి, ఓ ఎంపి కుమారుడు, మరో దళారి ముగ్గురు నైజీరియన్లను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసు లు వీరిని విచారించగా వెలుగులోకి వచ్చిన సమాచారం ఆధారంగా తెలుగు సినీ నటుడు నవదీప్‌ను విచారించడం తెలిసిందే. విచారణలో భాగంగా నవ దీప్ సెల్‌ఫోన్‌ను పోలీసులు జప్తు చేయగా అందులోని సమా చారం అప్పటికే డిలీట్ అయినట్లు తేలింది. ఈ ఫోన్‌లోని సమాచారాన్ని మరోసారి రాబట్టేందుకు పోలీసు లు ఫో రెన్సిక్ లాబ్ అధికారులతో సంప్రదిస్తున్నారు. నవదీప్‌కు రాంచంద్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ అందినట్లు తేలడం విదితమే. అయితే రాంచంద్ చెప్పేవన్నీ అబద్దాల ని నవదీప్ చెబుతున్నాడు. రాంచంద్ తనకు పదేళ్ల నుంచి తెలుసునని, అయితే తాను అతనితో ఎలాంటి డ్రగ్స్ వ్యాపారం చేయలేదని నవదీప్ తెలిపాడు. తాను గతం లో మాదకద్రవ్యాలు వాడిన మాట నిజమేనని, ఇప్పుడు వాటికి దూరంగా వుంటున్నానని అత ను పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. అయితే నవదీప్ చెబుతున్న మా టలను పోలీసులు విశ్వసించడం లేదు. అతని ఫోన్‌లోని సమాచారాన్ని తిరిగి వెలుగులోకి తెచ్చి వాటిద్వారా నవదీప్‌ను మళ్లీ విచారించాలని వారు భావిస్తున్నారు. మ రోవైపు టాలీవుడ్ డ్రగ్స్ దందా అంతా కోడ్ భాషలోనే సాగినట్లు పోలీసులు తేల్చారు. వీరం తా ఎక్కడ డ్రగ్స్ కావాలని, పంపాలని కోరకుండా షెల్ వీ మిట్ అనో, రై టర్ అనో అనే పలురకాల పదాలు వాడుతూ దందాను సాగిస్తున్నారని తేలింది. ఇంకోవైపు టాలీవుడ్ డ్రగ్స్ కేసులోనే నిందితులుగా వున్న కలహార్ రెడ్డి అతని మిత్రు డు సూర్యకాంత్ (ఇతను పబ్ నిర్వాహకుడు) మరో వ్యక్తి పోలీసులు తమను అరెస్టు చేయకుం డా హైకోర్టు నుంచి ముందస్తు బెయిలు పొంది తమపై కేసు నమోదైన గుడిమల్కాపూర్ పోలీసు స్టేషన్‌లో లొం గిపోయారు. వీరి బెయిల్ పత్రాలు పరిశీలించిన తరువాత పోలీసులు వారి వాంగ్మూలం తీసుకుని పంపించి వేశారు.

# తెలంగాణ ఉద్యమంలో విరోచిత పోరాటం గొల్ల కుర్మలదే

- జాతీయ గొల్ల కుర్మల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉడుతల మల్లేశం యాదవ్

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో విరోచింతంగా పోరాడింది గొల్లకుర్మలే అని గొల్లకూర్మలను మరిస్తే ప్రభుత్వాలు పడిపోవల్సిందే అని జాతీయ గొల్ల కూర్మల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉడుతల మల్లేశం యాదవ్ విమర్శించారు. గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో గొల్లకూర్మలు గొర్లతో ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. చాల సేపు వాహనాలు నిలిచిపోయాయి. భూంపల్లి పోలీసుల చోరవతో గొల్లకూర్మలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఉడుతల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ... గొర్రెల కొనుకోలు కోసం ప్రభుత్వం నేరుగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తామని తెలుపడంతో ఆరు నెలల క్రితం డిడిలు కట్టినప్పటికీ నేటికీ గొర్రెల పంపిణీ చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షాలు లేకుండా ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ఒక్క లక్ష 75 వేల రూపాయలు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ళు నిండిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం మూడు వేల పెన్సన్‌తోపాటు ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలని కోరారు. గొర్రెల మేతకు తీసుకువెళ్లడానికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం 20 ఎకరాల భూమి కొనుగోలు చేయడంతో పాటు గొర్రెల షెడ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గొల్ల, కురుపల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

భారీగా ట్రాఫిక్ నిలిచి పోవడంతోపాటు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గొల్ల కుర్మలు తెలంగాణ ఉద్య మంలో విరోచింతగా పోరాడిన చరిత్ర ఉందన్నారు. గొల్లకుర్మలను మరిచిన ప్రభుత్వం పడిపోవల్సిందే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గొల్ల కుర్మకు ఇచిన్న హామీ మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు ఎల్లం, లోకేష్, బొల్లు స్వామి, జిల్లా గొల్ల కుర్మల సెల్ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, గొల్ల కుర్మల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదమల్లు, గొల్ల కుర్మల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండబోయిన రాజు, కోనపురం బాలమల్లు, చిన్ననిజాంపేట కుర్మ సంఘం అధ్యక్షుడు కొనపురం కనకయ్య, ఛౌదర్‌పల్లి పర్శరాములు, ఎనగుర్తి లక్ష్మణ్, నగరం రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. గొల్ల కురుమల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలతో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించిన గొల్ల కుర్మలు

# సాగర్ కింద వానకాలం పంటకు సెలవు!

## యాసంగిలో కూడా తప్పని ఇదే పరిస్థితి

## రిజర్వాయర్ డెడ్ స్టోరేజ్‌తో అధికారుల కీలక నిర్ణయం

## ప్రస్తుత సీజనులో పడావుగా 4.10 లక్షల ఎకరాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ప్రస్తుత సీజనులో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం వానాకాలం సాగుపై తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో తెలంగాణలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో పంటల సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్పడ్డాయి. సాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఎడమ కలువ పరిధిలోని ఆయకట్టుకు ప్రస్తుత వానాకాలం పంటకు నీటిని అందించ లేమని సాగుకు సెలవు ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా రానున్న యాసంగి సీజనులో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని, అప్పుడు కూడా పంటల సాగుకు శెలవ్ తప్పనిసరి కానుందని ధృవీకరించారు. సాగర్ రిజర్వాయర్ స్థాయిలో కనిష్ట డ్రా డౌన్ లెవల్ (ఎమ్‌డిడిఎల్)కి దగ్గరగా ఉన్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు. తగినంత వరద నీటి ఇన్ ఫ్లో లేకపోవడంతో ఎడమ కాలువ కింద ఎట్టి పరిస్థితుల్లోనూ సాగుకు నీటిని ఇవ్వలేమని తేల్చిచెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు పంట పండించకుండా సాగుకు శెలవ్ (క్రాప్ హాలిడే) ఇస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ఇక కృష్ణా పరీవాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిస్తేనే తప్ప యాసంగి సీజనులో కూడా పంటలకు సాగు నీటిని ఇవ్వ లేమని స్పష్టత ఇచ్చారు. సాగర్ రిజర్వాయర్‌లో 21 టిఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉండగా, దాన్ని పూర్తిగా తగు నీటి అవసరాలకే వినియోగించాల్సి ఉంది. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని పంటల భూములకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత సంవత్సరం జూలై 28వ తేదీన ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరు నెలల్లో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని అధికారులు భావించారు. కానీ ఎగువ ప్రాంతాల నుండి చుక్క నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి చేర లేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2 లక్షల ఎకరాల భూముల్లో ఏ పంటలూ సాగు కాలేదు. అగస్టు మొదటి వారం నుండే సాగర్ ఆయకట్టులో డేంజర్ బెల్స్ మోగడం ప్రారంభమయ్యాయి. అగస్టు నెల నాటికి 6.62 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేదు. అప్పటికే వరి నారు మళ్లు వేసిన రైతులు సాగర్ నుండి నీటి విడుదల కోసం పడిగాపులు కాశారు. అయితే కృష్ణా బేసిన్‌లో వానలు పడకపోవడం, శ్రీశైలం రిజర్వాయర్ నుండి వరద నీరు రాకపోవడంతో సాగర్‌లో అనుకున్న స్థాయిలో నీరు చేర లేదు. ఈ నేపథ్యంలో ఈ వానాకాలం సీజనులో 4.10 లక్షల ఎకరాలకు సాటు నీరు లేకపోవడంతో అవి పడావు భూములుగా ఉండిపోయాయి. కనీసం ఇప్పటికైనా వర్షాలు కురిస్తే రానున్న యాసంగి సీజనులో అయినా పంటల సాగుకు నీటిని అందించ వచ్చుని, లేకుంటే అప్పుడు కూడా సాగర్ కింద ఆయకట్టులో సాగుకు సెలవ్ తప్పదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



గురువారం హైదరాబాద్‌లో నిమజ్జనం సందర్భంగా ఖైరతాబాద్ మహాగణపతి శోభాయాత్ర దృశ్యం

# ఏపి సిఎం జగన్‌తో గౌతమ్ అదానీ భేటీ

**విజయవాడ, సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ ఏపీ సీఎం జగన్‌తో బేటీ అయ్యారు. గురువారం సాయంత్రం అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో అదానీ విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరున్నారు.అక ్కడి నుంచి నేరుగా రహదారి మార్గంలో సీఎం జగన్ క్యాంపు కార్యాలయినికి వెళ్ళారు.ఆయన సీఎం జగన్‌పలు కీలకంశాలపై సీఎం జగన్ , అదానీ చర్చించారు.అదాన గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ బేటీ అయ్యారు.అదానీ గ్రూప్ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీరంగంలోను, పోర్టుల అభివృద్ధిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు పెడుతుంది.

ఆయా అంశాలకు సంబంధించి అదాని గ్రూపులకు సంబంధించి ఇప్పటికే ఎంవోయిలు జరిగాయి.అంతేకాకుండా పోర్టుల అంశంలోను అదాని సంస్థలు ఏపీలో పెట్టు ్టబడుకు ముందుకు వచ్చింది.రాష్ట్రంలో పరిశ్రమల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి ఎటువంటి రాయతీలు,స్థల సేకరణ.ఇతన రాయితీలను ప్రభుత్వ అందిస్తోందని తెలిపింది.ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు దశ వారిగా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని గౌతమ్ అదానీ సీఎంకు తెలిపారు.

రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెడతామని స్పష్టం చేసారు.ఈ చర్చల పూర్తి సమాచారం వెలుగులోకి రావాల్సి వుంది.బేటీ అనంతరం సీఎం జగన్.గౌతమ్ అదానీ డిన్నర్ చేసారు.అదానిని సీఎం జగన్ సత్కరరించి జ్ఞాపికను అందజేసారు.

# మనం బ్రిటిష్ కాలంలో జీవించట్లేదు..

## ఆంగ్లంలో డిజిటల్ సైన్‌బోర్డ్

## ఏర్పాటుపై మండిపడ్డ బిహార్ సిఎం నితీష్



**పాట్నా, సెప్టెంబరు 28:** అందరికీ అర్థం కావాల్సిన వాటిపై ఆంగ్ల భాషలో రాయడాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తప్పుపట్టారు. ఓ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడున్న సైన్‌బోర్డ్‌పై ఆంగ్ల పదాలను చూసి మండిపడ్డారు. రాజధాని పాట్నాకు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న బంకా జిల్లాలో సిఎం పర్యటన సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకొంది. పర్యటనలో భాగం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌ను నితీష్ సందర్శించారు. అక్కడున్న గ్రంథాలయం ముందు 'డిజిటల్ లైబ్రరీ' అని ఆంగ్లంలో రాసున్న బోర్డు ఆయన కంటపడింది. దీంతో నితీష్ ఈ బోర్డు హిందీలో ఎందుకు లేదని ప్రశ్నించారు.' మనం బ్రిటీష్ కాలంలో జీవించడం లేదు కదా' అని జిల్లా మేజిస్ట్రేట్ అన్షుల్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ,' నేను ఆంగ్ల భాషకు వ్యతిరేకిని కాను. నా చదువంతా ఆ మాధ్యమంలోనే సాగింది. పార్లమెంట్‌లో జరిగిన చాలా సమావేశాల్లోనూ ఆంగ్లంలోనే మాట్లాడాను. కానీ ఒకనొక సమయంలో నేను మాతృభాషను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నా. అందుకోసం నా సంతకాన్ని కూడా ఇంగ్లిష్‌లో పెట్టడడం మానేశా. దయచేసి ఈ బోర్డును త్వరగా మార్చండి' అని ఆదేశించారు. ఆంగ్ల భాషపై నితీష్ మండిపడడం ఇదే తొలిసారి కాదు. కొన్ని నెలల క్రితం జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో సిఎంను ఉద్దేశించి ఆంగ్లంలో ప్రసంగం ప్రారంభించిన వ్యవసాయ పారిశ్రామికవేత్త అమిత్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర శాసన మండలిలో ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డ్‌పై ప్రదర్శించిన ఆంగ్ల పదాలను చూసి సిఎం మండిపడ్డ విషయం విదితమే. ఇదిలా ఉండగా, జిల్లాలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రిని నితీష్ కుమార్ ప్రారంభించారు. ఇటీవల పునర్నిర్మించిన ఇండోర్ స్టేడియంతో పాటు గత వారం కురిసిన భారీ వర్షాల కారణంగా జాముయ్‌లో దెబ్బతిన్న వంతెనను ఆయన పరిశీలించారు.

# బిఆర్ఎస్ నేతలు మోసగాళ్లు, కెసిఆర్ జీతగాళ్లు

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మరో మోసానికి తెర

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీమంత్రి డికె అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** పాలమూరు రైతులను మోసం చేసేందుకు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా ఒక్క మోటారు ప్రారంభించి ప్రాజెక్టునే ప్రారంభించినట్లు ప్రచారం చేసుకున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ దుయ్యబట్టారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో తొమ్మిదేండ్లలో 9లక్షల కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేంద్రం అమలు చేసిందన్నారు. మోడీ పేరు ఎత్తే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. మోడీ ఎంటో ప్రపంచ దేశాలకు భారత దేశ ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ జీతగాల్లని, మోసగాల్లని ఆరోపించారు. పాలమూరు -రంగారెడ్డి పథకం పేరుతో కాంట్రాక్టర్లకు వేల కోట్లు దోచిపెట్టారని పేర్కొన్నారు. రైతుల నుంచి వేలాది ఎకరాలు భూములకు దోచుకున్నారని చెప్పారు. ముంపు గ్రామాలను పట్టించుకోకుండా, నిర్వాసితులను గాలికి వదిలేసిందన్నారు. కేసీఆర్ అభివృద్ధి పనులు చేయడంలేదని అవినీతి పనులు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను మించి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ముందుకు వచ్చిందని, కర్ణాటకలో ఓ వైపు పథకాలు అమలుచేయలేక చేతులెత్తుస్తున్న కాంగ్రెస్ తెలంగాణలో ప్రజలను మోసం చేసేందుకు తెర లేపారని ప్రజలు గమనించాలన్నారు. అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో జరిగే ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, బండారు శాంతికుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

# ఆ నలుగురు.. ఎవరో!

≫ ప్రచారం జరుగుతోంది.

దాదాపు 40 సంవత్సరాల పాటు బిజెపిలో కొనసాగిన గ్రేటర్ మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆయన సతీమణి బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి ఇటీవలే బిఆర్ఎస్‌లో చేరారు. అంబర్‌పేట అసెంబ్లీ సీటును ఆశించిన వెంకట్‌ంరెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిసి చర్చించేందుకు యత్నించారు. కానీ ఆయన నుంచి సానుకూలత రాకపోవడంతో బిఆర్ఎస్‌లో చేరిపోయారు. ఆయనకు అంబర్‌పేట్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రజా సంబంధాలు ఉన్నట్లుగా బిఆర్ఎస్ భావిస్తోంది. ఈ స్థానాన్ని బిఆర్ఎస్ ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు కేటాయించింది. అయితే స్థానంలో మార్పు ఉంటుందా? అనేది చర్చనీయాంశమైంది. మల్కాజ్‌గిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరేందుకు ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో అక్కడ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బరిలోకి దిగుతారని తెలిసింది. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. పార్టీ అధిష్ఠానం హామీ మేరకే ఆయన ఇటీవల మల్కాజ్‌గిరిలో ర్యాలీ నిర్వహించారని తెలుస్తోంది. ఆయన అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానం ఖరారు చేసే అవకాశం ఉంది. మెదక్ జిల్లా నర్సాపూర్ స్థానానికి అభ్యర్థిత్వాన్ని ఇంకా ఖరారు చేయలేదు. ఈ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొనసాగుతున్నారు. ఈ సెగ్మెంట్‌లో టికెట్‌ను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఆశిస్తున్నారు. మదన్‌రెడ్డి తనకే టికెట్ దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తుండగా, సునీతా లక్ష్మారెడ్డి మంత్రి కెటిఆర్ ద్వారా తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

నాంపల్లి నుంచి ఎవరిని బరిలోకి దించుతారనేది సస్పెన్స్‌గానే మిగిలిపోయింది. ఈ స్థానంలో ఎంఐఎం ఎమ్మెల్యే ఉన్నారు. ఇక్కడి నుంచి కాంగ్రెస్ తరఫున ఫిరోజ్‌ఖాన్ దిగనున్నారని తెలుస్తోంది. ఇక్కడి నుంచి 2018 ఎన్నికల్లో పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు 17వేల ఓట్లు వచ్చాయి.

ప్రస్తుతం బిఆర్ఎస్ తరఫున ఎవరికి అవకాశం ఇస్తారనేది తేలాల్సి ఉంది. గోషామహల్‌లో 2018 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజాసింగ్ గెలుపొందారు. ఇటీవల రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో బిజెపి సస్పెన్షన్ వేటు వేసింది. అయితే ఆయన బిఆర్ఎస్‌లో చేరుతారని ప్రచారం జరిగింది. ఆ మధ్య ఆయన హరీశ్‌రావుతో భేటీ కావడం సంచలనంగా మారింది. తర్వాత ఆయన క్లారిటీ ఇచ్చారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బిజెపిని వీడనని, తనపై సస్పెన్స్ ఎత్తివేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ స్థానం నుంచి విక్రంగౌడ్ బిజెపి టికెట్ ఆశిస్తున్నారు. ఈ నియోజకవర్గం నుంచి గోషామహల్ సెగ్మెంట్ ఇన్‌చార్జి నందకుమార్ వ్యాస్,ఆశీశ్‌కుమార్ యాదవ్ బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగనుండటంతో బిఆర్ఎస్ అధిష్ఠానం అప్రమత్తమైంది.ఇందుకోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పార్టీని సమాయత్తం చేస్తున్నారు. పెండింగ్‌లో పెట్టిన నాలుగు స్థానాలతో పాటు అభ్యర్థులను మార్చే మూడు,నాలుగు చోట్ల ప్రత్యేకంగా సర్వేలు చేయిస్తూ రిపోర్టు తెప్పించుకొని అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. టికెట్ కట్ చేస్తే వారు రెబల్‌గా బరిలోకి దిగకుండా ఉండేందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని కూడా అధిష్ఠానం రూపొందించుకుంటోంది.

# నాలాలో పడి గుర్తుతెలియని మహిళ మృతి

**హైదరాబాద్ (మెట్టుగూడ), సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** మెట్టుగూడ దూద్ బావి రైల్వే ఆర్‌యూబీ వద్ద ఉదృతంగా వస్తున్న నాలాలో పడి గుర్తు తెలియన మహిళ మృతి చెందింది. మృతురాలు నాలాలోకి వెళ్లుతుండగా చూసిన స్థానికులు వద్దని చెప్పినా ఆమె వేగంగా వస్తున్న నాలాలోకి దిగింది. దీంతో ఉదృతి ఎక్కువ అవ్వడంతో ఆమె నాలాలోనుంచి కొట్టుకొని పోయింది. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు ఇది గమనించి జిహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆమె ఆచూకి తెలుసుకున్నారు. బౌద్ధనగర్ డివిజన్ అందర్‌నగర్ నాలావరకు వెళ్లి మృతి చెంది కనిపిం చింది. దీంతో మృత దేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆమె పారుశుద్ధ కార్మికురాలిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# చైనాకు భారీ షాకిచ్చిన తైవాన్

## సొంతంగా సబ్‌మెరైన్ తయారీ!

**తైపీ, సెప్టెంబరు 28:** తైవాన్‌ను ఆక్రమించుకోవాలని కలుల కంటూ బ్లూప్రింట్‌ను విడుదల చేసిన చైనాకు భారీషాక్ తగిలింది. తైవాన్ సొంతంగా తయారు చేసిన తొలి జలాంతర్గామిని ఆవిష్కరించింది. గురువారం పోర్టు సిటీ ఖోషింగ్‌లో ఈ జలాంతర్గామిని అధ్యక్షురాలు త్సాయ్ యింగ్ వెన్ ఆవిష్కరించారు. మరికొన్నేళ్లలో చైనా ఆక్రమిస్తుందని అమెరికా హెచ్చరికలు జారీ చేసిన సమయంలో తైవాన్ సొంతంగా ఆయుధాలు నిర్మించడం



గమనార్హం. ఈ సందర్భంగా తైవాన్ అధ్యక్షురాలు త్సాయి మాట్లాడుతూ చరిత్ర ఈ రోజును ఎప్పటికీ గుర్తుంచుకొంటుంది. గతంలో సొంతంగా జలాంతర్గామి నిర్మించడం దాదాపు అసాధ్యం. కానీ ఇప్పుడు దానిని సుసాధ్యం చేశాము అని గర్వంగా ప్రకటించారు. దాదాపు 1.54 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ డీజిల్ ఎలక్ట్రిక్ జలాంతర్గామి ఆ దేశ నౌకాదళం చేతికి 2024 నాటికి అందుతుంది. ఈ కొత్త సబ్‌మెరైన్‌కు హైకూ అని పేరు పెట్టారు. మరో జలాంతర్గామి నిర్మాణ దశలో ఉంది. కనీసం 10 జలాంతర్గాములను నౌకాదళానికి అందించాలన్నది తైవాన్ లక్ష్యంగా పెట్టుకొంది.

గతవారం తైవాన్ సబ్‌మెరైన్ ప్రోగ్రామ్ అధిపతి అడ్మిరల్ హువాంగ్ సు కువాంగ్ మాట్లాడుతూ చైనా దాడి, నౌకాదళ బ్లాకేడ్‌ను అడ్డుకోవడమే తమ లక్ష్యమని వెల్లడించారు. చైనా చేపట్టే హఠాత్తు దాడిని తట్టుకుని నిలబడటం తైవాన్‌కు కీలకం. కనీసం అమెరికా, జపాన్ దళాలు అక్కడకు వచ్చే వరకైనా అది చైనాను ఆపగలగాలి. ఈ నేపథ్యంలో దాదాపు కొన్నేళ్ల నుంచి సొంతంగా సబ్‌మెరైన్ తయారు చేసుకోవాలని చూస్తోంది. కానీ త్సాయి యింగ్ వెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు వేగవంతమైంది. ఆమె ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేశారు. ఇప్పటికే తైవాన్ చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా యాంటీ సబ్‌మెరైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే తైవాన్ చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా యాంటీ సబ్‌మెరైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. చైనా వద్ద దాదాపు 60 సబ్‌మెరైన్లు ఉన్నాయి.

# గ్రేటర్ పరిధిలో భారీ వర్షం

## రోడ్లపై చేరిన వరద నీరు.. వర్షంలోనే సాగిన గణేశ నిమజ్జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జంట నగరాలలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం లోతట్టు ప్రాంతాలను జలమయం చేయగా ట్రాఫిక్ వ్యవ స్థను కుదేలు చేసింది. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో గంట నుంచి రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షం ధాటికీ రోడ్లన్నీ జలమయమై వర దనీరు ఉధృతంగా ప్రవహించడంతో అనేకచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా గణేష్ నిమజ్జనం సైతం వర్షంలోనే కొనసాగింది. గురువారం మధ్యాహ్నాం వరకు ఎం డలు దంచికొట్టగా సాయంత్రం వేళ ఆకస్మికంగా మేఘాలు కమ్ముకుని ఏకధాటిగా వర్షం కురిసింది. కాగా భారీ వర్షం కారణంగా హైదరాబాద్ నుంచి శంషాబాద్ విమా నాశ్రయానికి వెళ్లే పి.వి నరసింహారావు ఫ్లై ఓవర్ సహా నగరంతో పాటు శివార్లలోని అన్ని ఫ్లై ఓవర్లపై చాలా చోట్ల వరద నీరు నిలిచి పోవడంతో అక్కడ కూడా వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయాయి.

హైదరాబాద్ మహా నగరాన్ని వరుసగా రెండవ రోజూ వర్షం ముంచెత్తింది. ఈ నెల మొదటి వారం నుంచి పలుమార్లు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలను భారీ వర్షాలు ముంచెత్తడం తెలిసిందే. నైరుతి రుతుపవనాల తిరోగమన సమయంలో బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో రాష్ట్రంలో వానలు పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బుధవారం నాడు జంట నగరాలు, శివార్లలో గంట నుంచి రెండు గంటల పాటు కుంభవృష్టి కురవడం విదితమే. ఇక గురువారం ఉదయం వేళ ఆకాశంలో మేఘాలు వున్నా 10 గంటల తరువాత ఎండలు కాశాయి. మధ్యాహ్నాం మూడు గంటల వరకు ఎండలు దంచి కొట్టాయి. నాలుగున్నర గంటల తరువాత ఆకాశంలో ఒక్కసారిగా మార్పులు సంభవించి వున్నట్లుండి మేఘాలు ఏర్పడ్డాయి. ఐదు గంటల తరువాత వర్షం కురవడం మొదలై నిమిషాల వ్యవధిలోనే భారీగా కురిసింది. కొన్నిచోట్ల అరగంట, ఇంకొన్నిచోట్ల గంట పాటు వానలు పడగా మరికొన్నిచోట్ల రెండు గంటలు కురిసింది. కాగా ఈ భారీ వర్షం గ్రేటర్ హైదరాబాద్‌ను నిండా ముంచింది. చిన్నపాటి వర్షానికే సిటీ రహదారులన్నీ చెరువులను తలపించే హైదరాబాద్‌లో వరుసగా రెండు రోజుల పాటు భారీ వానలు కురవడంతో రహదారులన్నీ ఏరులై పారాయి. దీంతో అనేక ప్రాంతాలు భారీ వర్షం వల్ల అనేక చోట్ల కాలనీలు నీట మునగగా పల్లపు ప్రాంతాల్లో వరద నీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వ్యవస్థకు ఇక్కట్లు తప్పలేదు. నగరంలోని ప్రధాన రహదారులతో పాటు సమాంతర మార్గాలు సైతం భారీ వర్షం ధాటికి ఒక్కసారిగా కూనారిల్లాయి. ఇదే సమయంలో వివిఐపిలు, ఐటి కంపెనీలు ఎక్కువగా వుండే మా దాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాలలోనూ వర్షం ధాటికి వరద నీరు రోడ్లను ముంచెత్తింది. దీంతో పాటు మొహదీపట్నం, గచ్చిబౌలి, లింగం పల్లి మార్గం సైతం పూర్తిగా జలమయమయ్యింది. దీంతో పాటు ఇతర ప్రాంతాలలోని సబ్ వేలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది, ఇక హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగళూరు, ముంబాయికి వెళ్లే జాతీయ రహదారులపై పలుచోట్ల వరద నీరు భారీగా చేరింది. కాగా ఈ వానల గురించి వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడం, ప్రజలు అవసరం అనుకుంటేనే బయటకు రావాలని పోలీసులు కోరడం జరుగుతున్నా వ్యాపార వర్గాలు, కూలీలు, తప్పనిసరిగా బయటకు రావాల్సి వుండడంతో వీరంతా ట్రాఫిక్ జాంలో ఇరుక్కు పోయారు. గురువారం నాడు సెలవు దినం కావడంతో రోడ్లు కొంతమేర ఖాళీగా వుండడం గుడ్డిలోమెల్లగా చెప్పాలి. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో ట్రాఫిక్ ఇక్కట్లు, ప్రజల అవస్థలు అప్పటి వరకు తీరేలా లేవు. మరోవైపు భారీ వర్షం కారణ ంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలతో పాటు అండర్ పాస్‌లలోనూ వరదనీరు నిలిచి పోవడంతో ట్రాఫిక్‌జాంలు ఏర్పడ్డాయి. పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే పైనా వరద నీరు నిలిచి పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇతర ప్రాంతాలలోని ఫ్లై ఓవర్లపైనా వరదనీరు భారీగా నిలిచిపోవడంతో వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయా యి. ఇదే సమయంలో పలుచోట్ల అండర్ పాస్‌ల మార్గాలలోనూ వరదనీరు నిలిచిపోయి ట్రాఫిక్ జాంలకు ఆస్కారం ఏర్పడింది.

### వర్షంలోనే కొనసాగిన గణేశ నిమజ్జనం

ఇదిలావుండగా గురువారం నాటి గణేష్ నిమజ్జనం ఉదయం నుంచి సాయంత్రం వరకు సాఫీగా సాగినా ఐదు గంటల తరువాత ఆకస్మికంగా కురిసిన వర్షం శోభా యాత్రలో పాల్గొన్న వారిని ఇబ్బందులకు గురిచేసింది. గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు వర్షంలోనే తడుస్తూ ముందుకు సాగారు. ఇదే సమయంలో గణేష్ విగ్రహాలను వర్షంలో తడుస్తూనే భక్తులు నిమజ్జనం చేయడం గమనార్హం.

# ఆత్మహత్య అని నమ్మించి పరార్

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి జోగి రమేష్ ఫోటోగ్రాఫర్ ఆదినారా యణ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఓ లేఖ రాసి తీవ్ర సంచలనం సృష్టించాడు.అతను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లేఖ రాసిన తరువాత రెండురోజులుగా కన్పించకుండా పోయాడు. అతను నమ్మించి పరారయినట్లు పోలీసులు తాజాగా గుర్తించారు..పెడన నియోజకవర్గంలో ఆదినారా యణ మంత్రి రమేష్‌కు వ్యక్తి ఫోటోగ్రాఫర్‌గా ఉన్నాడు. అతను సుసైడ్ నోట్ రాసి అదృశ్యం కావడంతో అతని కుటుంబసభ్యులు,జోగి రమేష్ అనుచర వర్గంలోను కలవరం కలిగించింది. తీరా పోలీసు విచారణలో ఆదినారాయణ అందరిని నమ్మించి పరారైనట్లు స్పష్టమైంది.

ఆదినారాయణ తాను చనిపోతున్నట్లు,తన శవం కుడా కన్పించ కుండా మరణిస్తానని సూసైడ్ నోట్ రాసాడు.దీంతో ఆదినారాయణ అదృశ్యంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది.పెడన, కోడూరు పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సిసి పూటేజీ పరిశీలనలో ఆదినారాయణ అదిరి పోయే ట్విస్ట్ ఇచ్చాడు.

చిన్నాపురం సీసీ పూటేజీలో అతను మోటారుసైకిల్‌కు బ్యాగ్ తగిలించుకుంటూ నవ్వుతూ కన్పించాడు.ద్విచక్ర వాహనాన్ని ఉల్లిపాలెం వంతెన దగ్గర ఉంచి.అక్కడ సూసెడ్ నోట్ రాసాడు.అక్కడ నుంచి ఆటో ఎక్కి కోడూరు గంగానమ్మ సెంటర్ వద్దకు చేరుకున్నాడు.అక్కడ నైట్ టీషర్టు,షార్ట్ బ్యాగు క్యాప్‌తో పాటు, కనపడకుండా ఉండటానికి మాస్క్ తగిలించుకుని నడుచుకుంటున్న ఆటో కోసం నుంచున్న సిసి పూటేజీ వీడియో సంచలనంగా మారింది.అతను అనేక మంది దగ్గర అప్పులు చేసాడని,అప్పులు ఇచ్చిన వారి నుంచి తప్పించుకోవడానికి ఆత్మహత్య నాటకం ఆడాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.ఆ దిశలో దర్యాపు చేస్తున్నారు.

# పూరి జగన్నాథ్‌కు 'డబుల్ ఇస్మార్ట్' బర్త్‌డే విషెస్

సెన్సేషనల్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ రేసీ స్క్రీన్‌ప్లేతోమాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో దిట్ట... ఉస్తాద్ రామ్ పోతినేనితో ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'..మాస్, యాక్షన్‌నుఇష్టపడే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇస్తుంద.. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌షూటింగ్ శరవేగంగాజరుగుతోంది.. పూరి జగన్నాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



చెబుతూ,డబుల్ ఇస్మార్ట్ టీం పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదలచేసింది.. పోస్టర్‌లోదర్శకుడు, హీరో రామ్ , విలన్ సంజయ్‌దత్‌తో కలిసి చేతిలోడబుల్ బ్యారెల్ గన్‌లు పట్టుకుని కన్పించారు.. ఇందులో రామ్, సంజయ్‌దత్ ట్రెండీ దుస్తుల్లో కన్పించారు. పూరి జగన్నాథ్ తన నటులను అత్యంత స్టైలిష్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తారు.. రామ్, సంజయ్‌దత్ ఇద్దరూ ఇక్కడ స్టైలిష్ బెస్ట్ గెటప్‌ల్లో కన్పిస్తున్నారు.. రామ్, పూరిల కాంబినేషన్‌లోబ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కు ఇది సీక్వెల్‌గా రాబోతోంది..పూరి కనెక్ట్స్ బ్యానర్‌పైపూరి జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ జియాని జియానెల్లి పనిచేస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న మహాశివరాత్రికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'పాపం పసివాడు'కు బిగ్‌బి అండ

యంగ్అండ్ టాలెంటెడ్ సింగర్ శ్రీరామ చంద్ర నటించిన 'ఆహా' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'పాపం పసివాడు' సెప్టెంబర్ 29న స్ట్రీమింగ్ అవుతోంది.. .సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ ఈసిరీస్ మీద ప్రేక్షకుల చూపు పడేలా చేశారు. ఒక్క పోస్టుతో సోషల్‌మీడియాలోసంచలనం సృష్టిం చారు.. ఈ సిరీస్ టీజర్‌ను అమితాబ్ బచచన్ ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాల్లో షేర్ చేశారు. దీంతో పాపం పసివాడుపై అంచనాలు మరింత పెరిగాయి.. ఆహా ఓటిటిలో ఈనెల 29న ప్రీమియర్ కానుంది.. ది వీకెండ్ షో నిర్మించిన ఈ సిరీస్‌లో 5 ఎపిసోడ్స్ ఉన్నాయి. క్రాంతి అనే 25ఏళ్ల యువకుడు ఎదుర్కొనే హృదయ విదారక సంక్లిష్టతలు, ప్రేమచుట్టూ కథ సాగుతుంది.. అతని జీవితం అల్లకల్లోలంగా , అస్తవ్యస్తంగా మారినపూఉడు, వీక్షకులు ఊహించని మలుపులతో కథ సాగుతూ, వినోదం పంచుతుంద.. అతని జీవితంలో ముగ్గురు అమ్మాయిలు ఎవరు? అనేది ఆసక్తికరం.. పాపం పసివాడులో రాశీసింగ్, శ్రీవిద్య మహర్షి తదితరులు నటించారు.










# రణబీర్ కపూర్ 'యానిమల్' టీజర్

రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా క్రేజీ యాక్షనర్ 'యానిమల్'. టీజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రీటీజర్‌తో ఆశ్చర్యపరిచిన మేకర్స్ గురువారం రణబీర్ కపూర్‌పుట్టిన రోజు ప్రత్యేక సందర్భంలో ఈసినిమా టీజర్‌నువిడుదల చేశారు.. పవర్‌ఫుల్ డైలాగులు, అద్భుతమైన విజువల్స్, బ్రిలియంట్ సోకర్,.. వండర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌లతో అలరించింది. టీజర్ సినిమా కథకి ఒక గ్లింప్స్‌గా ఉంది.. ఇది తండ్రీ కొడుకులపాత్రల్లో కన్పించిన అనిల్ కపూర్, రణబీర్‌కపూర్‌ల కథ.. వారిమధ్య చాలా సంక్లిష్టమైన సంబంధం ఉన్నట్టు అన్పిస్తోంది.. తండ్రి తనపై చేయి చేసుకున్న ప్పటికీ హీరో తన తండ్రిని ప్రపంచంలోని ఉత్తమ తండ్రి అని నమ్ముతాడు.. హీరో గ్యాంగ్‌స్టర్‌గా ఎదిగి వెరీ సైలెంట్‌గా మారతాడు.. బాబీ డియోల్ క్లిప్ చివరిలో విలన్‌గా పరిచయమయ్యారు.. పిల్లల గురించి రణబీర్, రష్మిక మందన్నల చర్చతో టీజర్ స్టార్ట్ అవుతుంది.. ఆమె అతనిని ఏదైనా అడగవచ్చు.. అతను నిజాయితీగా ఉంటాడు. కానీ తనతండ్రి గురించి ఎపుడూ మాట్లాడొద్దని చెబుతాడు.. వీరి సంభాషణ జరుగుతున్నపుడు చూపించిన రక్తపాతం, కారు ఛేజింగ్‌లు, ఇంటెన్స్ ఎలిమెంట్స్ చాలా ఎక్స‌యిటింగ్‌గా ఉన్నాయి. యానిమల్‌ను భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి.సిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయళ భాషల్లో విడుదల కానుందఇ.



# 'తంతిరం' పాటకు అనూహ్య స్పందన

కొంత కాలంగా చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలా కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం 'తంతిరం'.. తాజాగా ఈచిత్రంనుంచి ట్రైలర్‌ను విడుదలచేశారు..దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథాచిత్రంగా. భార్య, భర్త మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందించారు. ఈసినిమా



నుంచి తాజాగా రాసాను.. చూడు కన్నీటి పాట ఒకటి.. ను విడుదలచేశారు. మంచి లిరిక్స్‌తో ఈ పాట సాగుతుంది. హృదయం హత్తుకునేలా అజయ్‌అరసడ ఈపాటను కంపోజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. హరిచరణ్ గాత్రం అందించారు. నవతరం నటీనటులతో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్‌పై ఈసినిమాను తెరకెక్కించారు. అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.

# 'భగవంత్ కేసరి' షూటింగ్ కంప్లీట్

గాడ్ ఆఫ్ మాసస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భగవంత్ కేసరి'.. దసరా కానుకగా విడుదల కానుంది.. కాగా సినిమా షూటింగ్ పూర్తయింది.. భగవంత్ కేసరి ప్రయాణం ఒక క్లిప్‌లో చూపించారు. పూజా కార్యక్రమం నుంచి .. నిర్మాణ పనులకు సంబంధించిన కీలక వివరాలను చూపిం చారు. ప్యాషనేట్ టీం 8 నెలలపాటు తీవ్రంగా శ్రమించారు.. 24 అద్భుతమైన ప్రదేశాల్లో , 12 మాసివ్ సెట్లలో షూటింగ్ జరిగింది.. బాలకృష్ణ కొన్ని పవర్‌ప్యాక్డ్ డైలాగులు చెబుతున్నట్టు కూడ వీడియోలో ఉంది.. అనిల్ రావిపూడి, బాలకృష్ణను మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. గెటప్ కూడ పూర్తిగా కొత్తగా ఉంది. గణేష్ చతుర్థి వేడకల్లో సంచలనంగా మారి గణేష్ సాంగ్‌తో ఈసినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌నుస్టార్ట్ చేశారు.. ఆ పాటలో బాలయ్య , శ్రీలీల కలిసి డ్యాన్స్ చేయటం కనులపండువగా ఉంది. సాహు గారపాటి, హరీష్‌పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఇందులో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ నటిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. 'భగవంత్ కేసరి' అక్టోబర్ 19న థియేటర్లలో సందడి చేయనుంది.



# ఛాలెంజ్‌గా చేసిన మూవీ

**యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన న్యూఏజ్ థ్రిల్లర్'పెదకాపు-1'.ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈచిత్రం ఈనెల29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాలతో ఇంటర్వ్యూ విశేషాలు..**



**పెదకాపు-1 లాంటి రా రస్టిక్ సినిమా చేయటానికి కారణం నారప్ప ప్రభావం అనుకోవచ్చా?**
పెదకాపు ఎపుడో చేసుకున్న కథే.. పెద్ద హీరోలతో కొన్ని,.. కొత్తవాళ్లతో కొన్ని కథలు చేసుకోవటం నాకు మొదటి నుంచి అలవాటు.. ముకుందలో కూడ కొంచెం ఈ షేడ్ ఉంటుంది.. అయితే ఇంతకుముందే నారప్ప చేయటం వలన కొంచెం ఆ ప్రభావం అన్పించి ఉంటుంది.

**ఈ సినిమాకు స్ఫూర్తి ఏంటి?**
1982లో రామారావుగారు పార్టీ పెట్టినపుడు మా నాన్నగారు ఊర్లో చాలా క్రియాశీలకంగా ఉండేవారు.. ఒక కొత్తపార్టీ వస్తుందంటే జీవితాల్లో ఏదో కొత్త మార్పు వస్తుందనే ఆశ అందరిలో ఉంటుంది.. .దాదాపు 294 మందిని కొత్తవారిని ఎంపిక చేశారు.. అపుడు వచ్చిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో కొన్ని సంఘటనల ఆధారంగా ఫిక్షన్ జోడించి చేసిన కథ ఇది.. ఒక విధంగా చెప్పాలంటే దీనికి సూర్ఫి మా నాన్నగారే.

**ఈచిత్రానికి హీరోగా ముందు ఎవరినైనా అనుకున్నారా?**
కొత్తవాళ్ల కోసం కొన్ని కథలు రాసుకుంటాను.. అలా రాసుకున్న కథే ఇది.. మల్టీస్టారర్‌గా అన్నయ్ చేద్దామని సన్నాహాలు చేస్తున్నారు.. దానికి ఇంకా సమయం పడుతుంది.. ఇంతలో నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డిగారు పెదకాపు కథ చేద్దామని అన్నారు.. సమయం కూడ కుదురుతుంది కాబట్టే ఈ సినిమా చేయటం జరిగింది... .కొత్తవాళ్లకు సరిపోయే కథ ఇది.. ఈ కథ అనుకున్నపుడే రెండు పార్టులు చేయాలని అనుకున్నాం.. పెదకాపు యూనిక్ స్టోరీ.. ఇందులో వెయిలెన్స్ కాస్త ఎక్కువగానే ఉంటుంది.

**ఇంత మంది కొత్తవాళ్లతో చేయటం సవాల్‌గా అన్పించిందా?**
కొత్తబంగారు లోకం.ముకుందా ఇలా కొత్తవాళ్లతో సినిమా అనుభవం ఉంది.. కొత్తవాళ్లతో చేయటం ఫ్రెష్‌గా బావుంటుంద.. ఒక సవాల్‌గా చేయొచ్చు.

**ఇందులో నటుడిగా కూడ చేశారు.. ఆ పాత్ర చేయటానికి కారణం? అదే పాత్ర ఎందుకు చేయాలని అన్పించింది?**
నిజానికి ఈ పాత్ర కోసం ఒక కేరళ నటుడిని అనుకున్నాం.. అయితే ఆయన ఏవో కారణాల వల్ల రాలేదు.. మరో రోజు వెయిట్ చేశాం.. ఆయనకు కుదరలేదు.. ఇలా ఎదురుచూస్తే ప్రొడక్షన్ ఖర్చు, అప్పటికే నాగబాబుగారు, రావు రమేష్‌గారు చాలా మంది ఆర్టిస్టులతోన కాంబినేషన్ ఉంది.. అందరి డేట్స్ ఇబ్బందిలో పడతాయి. ఇక ఆ పాత్ర నేను చేసేయాలని అనుకున్నాను.. .ఒకసారి అనుకున్న తర్వాత మళ్లీ ఆలోచించలేదు.. ఆ పాత్ర చేయటం చాలా నచ్చింది.. ప్రిమియర్ చూస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను.. అలాగే అందులో తనికెళ్ల భరణిగారి పాత్రతో పాటు అన్ని ప్రధాన పాత్రలకు నా వాయిస్‌తో ఇంట్రో వీడియోలు చేసి విడుదల చేశాం.. వాటికి కూడ స్పందన వచ్చిం ది.. ఇందులో రావు రమేష్, అనసూయ గార్ల పాత్రలు కూడచాలా బలంగా ఉంటాయి.

**సామాన్యుడి ప్రతినిధిగా విరాట్ కర్ణ ఎలా నటించారు?**
విరాట్‌కు ఇది తొలి సినిమా.. మొదటి సినిమాకి కొన్ని కష్టాలు ఉంటాయి.. అయితే తనతో నటింపజేసే బాధ్యత నాది. తనకి ఎలా కావాలో అలా చెప్పించి మంచి నటన రాబట్టుకున్నాను.. తను కూడా చాలా కష్టపడ్డాడు.

**నిర్మాత రవీందర్‌రెడ్డి సపోర్ట్ ఎలా ఉంది?**
కొత్తవాళ్లతో ఇంత భారీ బడ్జెట్ రెండు పార్టులుగా సినిమా చేయటం దర్శకుడిగా నాకు ఒక ఛాలెంజ్.. ఇంత ఖర్చుచేస్తున్నారు.. కాబట్టి తను ఇంకా బాగా చేయాలనేది విరాట్‌కు ఒక ఛాలెంజ్.. ఇన్ని సవాళ్ల మధ్య సినిమా అంత సజావుగా హ్యాపీగా సాగిందంటే కారణం నిర్మాత రవీందర్‌రెడ్డిగారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా చాలా చక్కగా చేశారు.. అలాగే ఈసినిమాకు పనిచేసిన కెమెరామెన్ చోటా.కె.నాయుడుగారు మిగతా టెక్నీషియన్లు , నటీనటులు చాలా సహకరించారు. కథ దానిపని అది చేసుకుంటూ వెళ్లిపోతుందని అన్నారు. అలా ఈ కథే కావాల్సిన అందరినీ సెలెక్ట్ చేసుకుంది.

**తదుపరి చిత్రాలు?**
గీతాఆర్ట్స్‌లో ఒక సినిమా ఉంటుంది.

# 'అలా నిన్నుచేరి..' నుంచి సాంగ్

యంగ్ హీరో దినేష్ తేజ్, అందాల తార హెబ్బాపటేల్ జంటగా నటించిన చినరతం 'అలా నిన్నుచేరి..'. ఈసినిమాతో ఆడియెన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. సినిమాను త్వరలోనే విడుదల చేయబోతున్న క్రమంలో ప్రమోషన్స్‌ను యూనిట్ పెంచింది.. ఇప్పటికే ఈసినిమా నంచి రిలీజ్ చేసిన పోస్టర్, గ్లింప్స్, హీరో బర్త్‌డే స్పెషల్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆ మధ్యన రిలీజ్ చేసిన అలా నిన్నుచేరి.. టైటిల్ సాంగ్ యూట్యూబ్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈమూవీ నుంచి మాస్ బీట్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. యంగ్ టీం అంతా కలిసి ఈ సినిమాను నిర్మించారని తెలిపారు.. యంగ్ టాలెంట్‌ను ప్రేక్షకులు ఎపుడూ ఎంకరేజ్ చేస్తుంటారని తెలిపారు.. కొత్త సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తుంటారని చెప్పారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని అన్నారు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు మాట్లాడుతూ, అతిత్వరలో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.





యవ్వనాన్ని తిరిగి ఇవ్వడంలో సహకరిస్తుంది. చర్మాన్ని తాజాగా మారుస్తుంది. ఈ టూల్‌లోని రోలింగ్ బాల్ కళ్లు, ముక్కు వంటి భాగాల్లోని సున్నితమైన మూలల్లో బాగా పని చేస్తుంది. చేరుకోలేని చిన్నచిన్న భాగాల్లో అది చక్కగా ఉపయోగపడుతుంది. ఈ ట్రీట్‌మెంట్‌ని దినచర్యలో భాగం చేసుకుంటే చర్మం మీద చిన్నచిన్న గీతలు, ముడతలు తగ్గి చర్మం మృదువుగా మారుతుంది.

# ఇలా చేస్తే యవ్వనంగా..

వయసు పెరిగే కొద్ది ముఖమైనా, శరీరమైనా తగిన కొలతలతో, నాజూగ్గా కనిపించాలంటే.. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోక తప్పదు. చర్మం వదులుగా మారిపోకుండా.. బుగ్గలు, మెడ భాగాల్లో కొవ్వు పేరుకుపోకుండా, డబుల్ చిన్ ఏర్పడకుండా కళ్లచుట్టు ముడతలు, వలయాలు పెరిగిపోకుండా జాగ్రత్త వహించాలంటే ఈ స్కిన్ రోలర్ మీ పర్సనల్ బ్యూటీ కిట్‌లో భాగం కావాల్సిందే ! టూల్‌ని గువా షా ఫేషియల్ రోలర్ అని కూడా పిలుస్తారు. గువా షా అంటే చైనీస్ సంప్రదాయ సౌందర్య సాధనం. తేలికపాటి టూల్‌తో ఫేస్ లేదా బాడీ మీద ఆక్యుప్రెజర్ పాయింట్స్‌ని ఉత్తేజపరిచే పద్ధతి. ఈ రోలర్ అలాంటిదే! ఇన్నోవేటివ్ షేప్ డిజైన్‌తో, అల్ట్రా-స్మూత్ జింక్ అల్లాయ్ మెటీరియల్‌తో రూపొందిన ఈ టూల్.. చర్మ ఆకృతిని బిగుతుగా చేస్తుంది. పోగొట్టుకున్న అనవసరమైన కొవ్వు పేరుకుపోదు. కండరాల్లో ఒత్తిడి కూడా తగ్గి ఉపశమనంగా ఉంటుంది. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని, అవసరమైనప్పుడు తీసి మసాజ్ చేసుకుంటూ ఉండాలి. పని పూర్తి కాగానే క్లీన్ చేసి మళ్లీ ఫ్రిజ్‌లో భద్రపరచుకోవచ్చు. ఈ రోలర్‌లో గుండ్రటి బాల్ 300 డిగ్రీలు రొటేట్ అవుతుంది. మధ్యభాగంలో ఒకవైపు వీపు వెనుక, నుదుట మీద మసాజ్ వేసుకోవడానికి.. మరోవైపు బుగ్గలు, మెడ, కాళ్లు, చేతులు వంటి ఒంపులున్న భాగాల్లో మసాజ్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇక కింది భాగంలో చేప తోకలా కనిపిస్తున్న ఆ భాగంతో గడ్డం చుట్టు మసాజ్ చేసుకోవచ్చు. ❑

# వహీదాను వరించిన 'దాదా ఫాల్కే'

డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాను.. సాధారణంగా సెలబ్రిటీల విషయంలో తరచూ వినిపించే మాట ఇది! అలనాటి అందాల తార వహీదా రెహమాన్ కూడా తన కెరీర్ ఇలాగే మలుపు తిరిగిందని ఓ సందర్భంలో పంచుకున్నారు. తండ్రి మరణంతో తప్పని పరిస్థితుల్లో సినిమాల్లోకి అడుగుపెట్టిన ఆమె. తన నట ప్రతిభతో అగ్ర తారగా పేరుతెచ్చుకున్నారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు చిత్రపరిశ్రమ ఏలిన ఈ నటి హీరోయిన్‌గానే కాదు. తల్లిగా, ప్రియురాలిగా, మరదలిగా..ఇలా విభిన్న పాత్రల్లో సినీ ప్రేక్షకుల్ని అలరించారు. ఇలా సుదీర్ఘ కాలం పాటు సినీ రంగానికి సేవలందించిన ఆమె ఖాతాలో మరో అరుదైన అవార్డు చేరింది. చిత్ర రంగంలోనే ప్రతిష్టాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారానికి తాజాగా ఎంపికయ్యారు వహీదా. ఈ నేపథ్యంలో లెజెండరీ నటి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం...

**వైద్య విద్యను పక్కనపెట్టి ...** తమిళనాడులోని చెంగల్‌పట్టులో 1938లో పుట్టారు వహీదా. ఆమెకు ముగ్గురు అక్కలు, డ్యాన్స్‌పై మక్కువతో చిన్నతనం నుంచి భరతనాట్యంలో శిక్షణ తీసుకున్నారామె. తన తండ్రి ఉద్యోగ రీత్యా విశాఖపట్నంలో చదువుకున్న వహీదా.. భవిష్యత్తులో వైద్య వృత్తిలో స్థిరపడాలని కలలు కన్నారు. కానీ ఆమె తండ్రి చనిపోవడం, తల్లి అనారోగ్య సమస్యల కారణంగా.. ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలవడానికే ప్రాధాన్యమిచ్చారామె. ఈ క్రమంలోనే డ్యాన్స్‌లో మరిన్ని మెలకువలు నేర్చుకొని వివిధ వేదికలపై ప్రదర్శనలిచ్చేవారు. ఇలా నృత్యంలో ఆమె నైపుణ్యాలు చూసి ఓ తమిళ చిత్రంలో డ్యాన్సర్ పాత్రలో తొలి అవకాశమొచ్చింది. కానీ 1955లో తెలుగులో ఆమె నటించిన రోజులు మారాయి సినిమా ముందుగా విడుదల కావడంతో కెరీర్‌లో ఇదే తన తొలి చిత్రంగా నిలిచింది. ఇందులో ఏరువాకా సాగారో రన్నో చిన్నన్న పాట ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇలా 16 ఏళ్ల వయసులో సినిమాల్లోకి అరంగేట్రం చేసిన వహీదా.. అసలు చిత్ర రంగంలోకి రావాలని, నటిని కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. వైద్య విద్యనభ్యసించడమే నా లక్ష్యంగా పెట్టుకున్నా. కానీ నాన్న చనిపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించక నా కలను పక్కన పెట్టేశాను అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

**పేరు మార్చుకోనన్నారు...**వహీదా నటించిన తొలి చిత్రం 'రోజులు మారాయి' చిత్ర ప్రిమియర్ చూడ్డానికి హైదరాబాద్ వచ్చారు ప్రముఖ దర్శకనిర్మాత, నటుడు గురుదత్. ఇందులో వహీదా నటన చూసి ముగ్ధులైన ఆయన. తన చీఫ్ అసిస్టెంట్ రాజ్ ఖోస్లా దర్శకత్వం వహించిన 'సిఐడి' చిత్రంలో అవకాశమిచ్చారు. ప్రముఖ నటుడు దేవానంద్ సరసన ఆమె నటించిన ఈ సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారామె. అయితే ఇదే సమయంలో ఈ ఇద్దరు దర్శకులు వహీదాను పేరు మార్చుకోవాల్సిందిగా సూచించారు. కానీ అందుకు ఆమె ససేమిరా అన్నారట! తన తల్లిదండ్రులు తనకు పెట్టిన పేరుతోనే తెరపై కొనసాగుతానని తేల్చి చెప్పేశారట! ఇక గురు దత్‌ను మెంటార్‌గా భావించిన వహీదా ఆయన దర్శకత్వంలో 'ప్యాసా', 'కాగజ్ కే ఫూల్, 'సాహిబ్ బిబి ఔర్ గులామ్', 'ఫుల్ మూన్'.. వంటి సినిమాల్లో నటించారు. ఇవన్నీ ఆమె కెరీర్‌లో హిట్ చిత్రాలుగా నిలిచాయి.



**దుస్తుల్లోనూ సింప్లిసిటీ !..** సాధారణంగా చాలామంది సినిమాల్లో పేరుప్రఖ్యాతులొచ్చాక.. తమ ఆహార్యాన్ని, లైఫ్‌స్టైల్‌ని మార్చుకోవడం చూస్తుంటాం. ఈ క్రమంలో మోడ్రన్ దుస్తులకు ప్రాధాన్యమిస్తుంటారు. కానీ సినిమాల్లోకి రాకముందు, వచ్చాక, పాపులర్ అయ్యాక కూడా సింప్లిసిటీకే ప్రాధాన్యమిచ్చారు వహీదా. తెర వెనుకే కాదు. తెరపైనా పాత్రలకు తగ్గట్లుగా స్లీవ్‌లెస్ దుస్తులు వేసుకోవడానికి ఆసక్తి చూపేవారు కాదామె. ఇలా ఆమె ఇష్టాయిష్టాల్ని అర్థం చేసుకున్న దర్శక నిర్మాతలూ ఈ విషయంలో ఆమెను ఇబ్బంది పెట్టేవారు కాదట! ఇలా తన ప్రతిభతోనే కాదు.. ఆహార్యంతోనూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న విషయాన్ని చెప్పకనే చెప్పారీ లెజెండరీ నటి. ఇప్పటికీ సందర్భమేదైనా సింప్లిసిటీగా చీరకట్టులోనే దర్శనమిస్తుంటారామె.



**విలక్షణ నటి ? ...**వహీదా బాలీవుడ్ నటుడు శశి రేఖిని 1974లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం వీరిద్దరూ సినీ రచయితలుగా కొనసాగుతున్నారు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్ల పాటు సినిమాలకు దూరమైన వహీదా.. ఆపై తిరిగి సినిమాల్లోకి వచ్చారు. ఆ సమయంలో నటిగానే కాదు. తల్లిగా, ప్రియురాలిగా, మరదలిగా.. ఇలా విభిన్నమైన పాత్రలో నటించారామె. 'రేష్మా ఔర్ షేరా' సినిమాలో అమితాబ్ మరదలిగా నటించిన ఆమె.. అదాలత్‌లో ఆయన ప్రియురాలిగా, 'త్రిశూల్'లో బిగ్‌బీ తల్లిగా పాత్రలు పోషించారు. ఇలా తెరపై విభిన్నమైన పాత్రలు చేస్తూ తనలోని విలక్షణమైన నటనను నిరూపించుకున్నారు వహీదా. ఆమె దేవానంద్‌తో కలిసి నటించిన గైడ్‌తో పలు చిత్రాలు హిట్లుగా నిలిచాయి. దీంతో తెరపై వీరిద్దరూ హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ❑

# జలుబు, దగ్గుతో బాధపడుతున్నారా?



మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా దగ్గు, జబులు వంటివిసర్వ సాధారణం. ఈ సమస్య అంత ప్రమాదకరమైనది కానప్పటికీ, ఇది ఒకరి నుంచి మరొకరి అంటుకునే అవకాశం ఉంటుంది. తరచుగా దగ్గు, జలుబు నుంచి వంటింటి చిట్కాలతో సత్వర ఉపశమనం పొందొచ్చు.

- తులసి ఆకుల రసంలో అంతే మొత్తంలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.
- ఓ నాలుగైదు తమలపాకులను వెచ్చచేసి, వాటిని నూరి రసం తీసి, దానిలో అంతే మొత్తంలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు తగ్గుతుంది.
- ఓ రెండు చెంచాల నూనెను కాచి, ఒక పెద్ద చెంచాడు కర్పూరాన్ని పొడిచేసి నూనెలో కలిపి ఒక సీసాలో నిల్వ ఉంచాలి. దీనిని ఛాతీకి, తొంతుకకూ రాస్తే దగ్గు, జలుబు తగ్గుతాయి.
- గుప్పెడు జోయిలు (యూకలిప్టస్) ఆకుల్ని రెండు గ్లాసుల నీళ్లల్లో పోసి అవి మరిగి ఒక గ్లాసు అయ్యేదాకా మరగబెట్టాలి. అనంతరం ఆ నీటిని వడగట్టి అందులో కొంచెం పంచదార కలిపి, రోజుకు మూడుసార్లు తాగితే దగ్గు, జలుబు తగ్గుతాయి. ❑

# పప్పులకు పురుగు పట్టిందా?



ఈ కాలంలో ఆహార పదార్థాలను నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వాటికి ఇట్టే పురుగు పట్టేస్తుంది. ముఖ్యంగా వాతావరణంలో తేమ కారణంగా ఈ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బందిని అధిగమించాలంటే..

- ◆ పప్పులూ, పిండ్లూ, మసాలా పొడులు వంటివాటిని గాలి చొరబడని డబ్బాలో పెట్టాలి. వీటిని అందులో పోసే ముందు లోపల తేమ లేకుండా చూసుకోవాలి. గాజు సీసాలు తేమను లోపలికి చేరనీయవు. వీటి ఎంపిక మేలు.
- ◆ వంటగది కిటికీలు, సింకులు, ట్యాప్‌లకు దగ్గరగా పప్పులు, సుగంధ ద్రవ్యాలు ఉంచకూడదు. ఇవి తేమకు గురయ్యే అవకాశం ఎక్కువ. బదులుగా సూర్యరశ్మి పడని, తేమ చేరని పొడి ప్రదేశాల్లో వీటిని నిల్వ చేయాలి.
- ◆ ఏదైనా పదార్థాలను నిల్వ చేసే ముందు అడుగున ఓ బ్లాటింగ్ పేపర్‌ని వేయండి. అలానే. వాటిని ఓ సారి బాగా ఎండలో ఆరనిచ్చి పెట్టుకుంటే సరి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు నూనె లేకుండా కాస్త వేడి చేసి ఆపై దాచేయండి. వీలైనంతవరకూ వర్షాకాలంలో వస్తువుల్ని నిల్వచేయడం అంత మంచిది కాదు.
- ◆ సుగంధద్రవ్యాలు, బియ్యప్పిండి, గోధుమ పిండివి తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక పొడి గరిటె ఉంచుకోవాలి. ఒకవేళ పురుగులు పట్టినా, తేమగా అనిపించినా పై భాగాన్ని తొలగించి మిగిలిన కింది బాగాన్ని కాసేపు ఎండలో ఆరబెట్టి వేరే డబ్బాలో భద్రపరచాలి.
- ◆ మసాలాలు, పప్పులు, చక్కెర మొలులైనవి డబ్బాలో జాగ్రత్తగా భద్రపరచాలి. ❑

# అందానికి రోటీ ప్యాక్..



**ఉదయం అల్పాహారం లేదా డిన్నర్ కోసం రోటీ తయారుచేసు కొన్నప్పుడు ఒకట్రెండు మిగులుతూ ఉంటాయి. ఈ రోటీలతో ఆరోగ్యాన్నే కాదు, అందాన్నీ.. సంరక్షించుకోవచ్చు.**

రెండు లేదా మూడు రోటీలను ముందుగా మిక్సీలో పొడిగా చేసుకోవాలి. ఇందులో అరచెంచా పసుపు, రెండు మూడు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలపాలి. ముఖాన్ని మురికి లేకుండా శుభ్రపరిచి, ఈ మిశ్రమాన్ని మాస్క్‌లా వేయాలి. మెడకూ రాసి నాలుగైదు నిమిషాలు మృదువుగా రుద్దాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడగాలి. వారానికి రెండు మూడు సార్లు ఈ ప్యాక్‌వేస్తే ముఖం మెరుస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, సెలీనియం సహా పలు పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మృతకణాలను తొలగించడమే కాకుండా ముడతలు, మచ్చలను ఇది మటుమాయం చేస్తుంది. కంటి కింద నల్లని వలయాలను పోగొడుతుంది. తేమని అందించి మృదువుగా మారుస్తుంది.

**గులాబీ నీటితో...** రెండు చపాతీలను మిక్సీలో వేసి మెత్తని పొడి చేసుకోవాలి. ఇందులో చెంచా రోజ్‌వాటర్, పాల మీగడ, పసుపు, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా రద్దాలి. ఆపై పావుగంట సేపు చన్నీళ్లతో కడిగి, మాయిశ్చరైజర్ రాస్తే చాలు. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న పెరుగు చర్మ రంధ్రాల్లోని మురికిని శుభ్రం చేస్తుంది. గులాబీ నీరు చర్మానికి మృదుత్వాన్నిస్తుంది. నేచురల్ ఎక్స్ ఫోలియంట్‌గా పనిచేసే రోటీ పొడి ముఖానికి సహజసిద్ధమైన కాంతిని అందిస్తుంది. ❑

# ఓట్స్, యాపిల్ లడ్డూలు



**కావలసినవి :** యాపిల్- 3 మీడియం సైజ్ (తొక్క, గింజలు తీసి గుజ్జులా చేసుకోవాలి) కొబ్బరి కోరు - 2 కప్పు (నెయ్యితో దోరగా వేయించుకోవాలి) కొబ్బరికోరు-2 కప్పులు, పంచదార-2 టేబుల్ స్పూన్లు, మిల్క్ పౌడర్-3 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు-1టేబుల్ స్పూన్ యాలకులపొడి- అర టీస్పూన్, డ్రై ఫ్రూట్స్ పౌడర్ - గార్నిష్‌కి కొద్ది (అభిరుచిని బట్టి), నెయ్యి-2 లేదా 3 టేబుల్ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో యాపిల్ గుజు , కొబ్బరి కోరు పంచాదార, మిల్క్ పౌడర్ వేసుకుని బాగా కలుపుకోవాలి. తర్వాత కొబ్బరి పాలు, ఓట్స్ పౌడర్, యాలకుల పొడి, నెయ్యి వేసుకుని మరోసారి బాగా కలుపుకోవాలి. తర్వాత చిన్న చిన్న లడ్డూలు తయారు చేసుకోవాలి. వాటిపైన డ్రై ఫ్రూట్స్ పౌడర్ కొద్దికొద్దిగా పెట్టుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

## చెలిచిట్కా



స్వీట్‌కార్న్ ఉడికించాక చెంచా నిమ్మరసం వేస్తే గింజలు రంగుకోల్పోకుండా ఉంటాయి. ❑

# మెరిపించే ఇంటి ఫర్నిచర్

ఎండల నుంచి చినుకుల చిత్తడిలోకి వాతావరణం మారిపోయింది. ఇంటి మేకోవర్‌నూ మార్చాల్సిన సమయం వచ్చింది. సో.. వానాకాలంలో మీ ఇల్లు ఆహ్లాదంగా ఉండేందుకు ఇంటీరియర్ డిజైనర్స్ ఇచ్చే సూచనలు కొన్ని..

- బయట వాతావరణం డల్‌గా ఉంటుంది కాబట్టి బ్రైట్‌గా ఉండే ఫర్నిషింగ్ ఎంచుకోవాలి. అంటే, దిండ్లు, కర్టెన్లు, రగ్గులు వంటి వాటిని ముదరు రంగుల్లో తీసుకుంటే ఇంటి వాతావరణం ఉల్లాసంగా ఉత్తేజంగా ఉంటుంది.



- ఈ కాలంలో వుడెన్ ఫర్నిచర్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఏ కొద్ది తడిసినా, తేమ చేరుకున్నా సమస్యలు తలెత్తుతాయి. అందుకని వానా కాలంలో. ఇంట్లో వీలైనంత వరకు వుడెన్ ఫర్నిచర్‌ను తగ్గిస్తే మంచిది.
- గోడలకు వాల్ పేపర్ లేదా వాల్ ఆర్ట్‌తో ప్రయోగాలు చేయవచ్చు.దీని వల్ల గ్లూమీగా ఉండే వాతావరణం ఒక్కసారి ఆసక్తిగా మారిపోతుంది.
- తేమ ఎక్కువ ఉండే రోజులు కాబట్టి.. ఒక రకమైన తడి వాసన ఇల్లంతా వ్యాప్తిస్తుంది. సువాసన గల కొవ్వొత్తులను ఉంచాలి. లేదా సిట్రస్, లావెండర్ వంటి సువాసనలతో కూడిన ఎసెన్షియల్ ఆయిల్ డిఫ్యూటర్‌లను ఉపయోగించాలి. తాజా వాసన కోసం వార్డ్ రోబ్‌లలో ఎండిన పువ్వులు లేదా సుగంధ మూలికలతో నింపిన సాషేలను వేలాడదీయాలి.
- సువాసనలు గల కొవ్వొత్తులను లివింగ్ రూమ్.. దాని పక్కనే ఉన్న గదుల మధ్యలో ఉంచినట్లయితే అవి మరింత ఆహ్లాదంగా మార్చేసాయి. ❑




# అష్ట ఐశ్వర్యములు ఇచ్చే కల్పవల్లి

ఆధ్యాత్మికం



లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షా లు ఉంటే చాలు.



మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది.

ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటా క్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.

ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళ కరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

ఎల్. ప్రఫుల్ల చంద్ర




## మార్పులు చేర్పులతో ఆసీస్ తుదిజట్టు రెడీ

**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో పాల్గొనే తమజట్టును కొద్దిసేపటి కిందట అధికారికంగాప్రకటించింది. ఈజట్టులో ఊహించిన విధంగానే గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఆస్టన్ అగర్‌కు చోటు దక్కలేదు. ఆతనిస్థానంలో మార్నస్ లబుషేన్ జట్టులోకి వచ్చాడు. గాయంనుంచి కోలుకుంటున్న ట్రావిస్ హెడ్ తన స్థానం దక్కించుకోగలిగాడు.మిగిలిన జట్టు మొత్తం గతంలోప్రకటించిన విధంగానే కొనసాగుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. వరల్డ్‌కప్‌లో ఆసీస్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 8న ఆడుతుంది. చెన్నైలో జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ టీమిండియాను ఢీకొంటున్నది. అంతకుముందు ఆసీస్ రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడుతుంది. సెప్టెంబరు 30న నెదర్లాండ్స్‌తోను, అక్టోబరు 3న పాకిస్థాన్‌తోను కమ్మిన్స్‌సేన తలపడుతుంది. ఆసీస్ తుదిజట్టులో కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్,కేమరూన్ గ్రీన్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టొయినిస్, సీన్ అబ్బట్, మార్నస్ లబుషేన్, అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లిష్, జోష్ హేజిల్‌వుడ్, ఆడమ్ జంపా, మిచెల్ స్టార్క్‌లు ఎంపికయ్యారు.




## వన్డే వరల్డ్‌కప్ జట్టులోకి అశ్విన్

### ఒకే ఒక్క మార్పుతో భారత్‌జట్టు ఫైనల్ టీమ్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌కోసం తొలుత ప్రకటించిన భారత జట్టులో అశ్విన్‌కు చోటు దక్కలేదు. తదనంతరపరిణామాల్లో జట్టులో ఎంపికయన అక్షర్‌పటేల్ గాయపడటం, ఆసీస్‌తో సిరీస్‌కు అశ్విన్ భారత జట్టులోకి రావడం, వచ్చీరావడంతోనే చెలిరేగిపోయి రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీసుకుని సంచలనం చేయడంతో వన్డేవరల్డ్‌కప్‌లో జట్టులోకి వచ్చాడు. అక్షర్‌కు ప్రత్యామ్నాయంగా అశ్విన్‌ను తెచ్చారు. వరల్డ్‌కప్‌లో భారత్ తన తొలిమ్యాచ్‌ను వచ్చేనెలువ తేదీ చెన్నైలో ఆడుతుంది. ఆసీస్‌జట్టుతో తొలిమ్యాచ్, 14న భారత్ పాకిస్థాన్‌తో పోటీపడుతుంది. వీటికిముందు భారత్ రెండు వార్మప్ మ్యాచ్‌లూడుతుంది. సెప్టెంబరు 30న ఇంగ్లండ్‌తోను, అక్టోబరు 3న నెదర్లాండ్స్‌తో రోహిత్ సేన తలపడుతుంది. ఇక భారత్ తుదిజట్టులో మార్పులుచేర్పులకు గురువారమే చివరి తేదీ కావడంతో అశ్విన్‌ను తీసుకువచ్చే ఒక్కమార్పుతోనే తుదిజట్టును వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్, కెఎల్‌రాహుల్; ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉన్నారు.

## శంషాబాద్‌లో పాక్ క్రికెట్ జట్టుకు అపూర్వ స్వాగతం

**హైదరాబాద్:** ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌గడ్డపైకి అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుసభ్యులకు హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. దాయాది పాకిస్థాన్‌కు చెందిన క్రికె టర్లకు మన గడ్డపై అద్భుతమైన అతిథి మర్యాదలు అందుతున్నా యి. వందలాదిమంది ఫ్యాన్స్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగ తలం పలికారు. బస్సులో ఎయిర్ పోర్టునుంచి హోటల్‌కు చేరుకున్నా క హోటల్ సిబ్బందిచప్పట్లతో వారికి స్వాగతం పలికారు. ఈ ఆతిథ్యానికి పాక్ క్రికెటర్లు ఫిదా అయిపోయారు. పాకిస్థాన్ అభిమా నుల సంగతైతే చెప్పనలవికాదు. పాక్‌క్రికెట్‌బోర్డుకూడా ట్విట్టర్ (ఎక్స్)లో ఒకవిడియో పోస్టు చేసిం ది. థ్యాంక్స్ ఇండియా అంటూ పాకిస్థానీలు స్పందిస్తున్నారు.పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌తోపాటు మరి కొందరు పాక్‌క్రికెటర్లకు కాషాయరంగులోని శాలువాలు కప్పి మరీ స్వా గతం పలకడం విశేషం. ఒక పర్యాటక జట్టుకు ఇంతగొప్ప స్వాగతం లభించడం నాజీవితంలో ఎప్పుడూ చూడలేదు. థ్యాంక్స్ ఇండియా 2025లో ఛాంపియన్స్‌ట్రోఫీ ఆడేందుకు మాదేశానికి వచ్చినపుడు కూడా మీజట్టుకు ఇదే తరహాలో అంతే ఎనర్జీతో స్వాగతం అందిస్తాం. మేం ఇపుడు మీకు బాకీ పడ్డాం. మీరాకకోసం ఎదురుచూస్తున్నాం అం టూ ఒక పాక్‌జాతీయుడు ట్వీట్‌చేసారు. కొందరు మాత్రం బాబర్‌ను చూసి మోకరిల్లాలని, బాబరఖ్ పీల్చిన గాలినే భారతీయులంతా పీల్చే అదృష్టం వాళ్లకు వచ్చిందంటూ అతిగా ట్వీట్లుచేసారు. 2016లో టి20 ప్రపంచకప్‌కోసం భారత్‌కు వచ్చిరన పాకిస్థాన్ మళ్లీ ఏడేళ్ల విరామం తర్వాత భారత గడ్డపై ప్రవేశించింది. అక్టోబరు పదవ తేదీవరకూ హైదరాబాద్‌లో ఉంటుంది. శుక్రవారం ఆజట్టు ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అక్టోబరు 3న హైదరాబాద్‌లోనే ఆసీస్‌తో పాక్‌జట్టు వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. అలాగే ఆరవ తేదీ ప్రపంచకప్‌లో తొలిమ్యాచ్ ఇక్కడే నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. పదవ తేదీ హైదరాబాద్‌లోనే శ్రీలంకతో తలప డుతుంది. అక్టోబరు 14న భారత పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలోజరుగుతుంది.







19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలుసుకున్న దృశ్యం

## వార్మప్ మ్యాచ్‌లకు టీమ్‌కెప్టెన్ దూరం

**జోహాన్స్‌బర్గ్:** వన్డే ప్రపంచకప్‌కు ముందు దక్షిణాఫ్రికా జట్టుకు బిగ్‌షాక్ తగిలింది. వ్యక్తిగత కారణాలతో ఆ జట్టు కెప్టెన్ టెంబా బవుమా టీమ్‌ను వదిలి స్వదేశం వెళ్లిపోయాడు. ప్రపంచకప్ నేపథ్యంలోజరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు కూడా టెంబా బవుమా అందుబాటులో ఉండటంలేదు. ఆతని గైర్హాజర్‌తో ఇపుడు ఎయిడెన్‌మార్‌క్రమ్ జట్టును నడిపిస్తున్నాడు.కుటుంబ పరమైన కారణాలతోనే బమవుమా జట్టును వీడినట్లు తెలుస్తోంది. ఆతని కుటుంబంలో ఎవరో తీవ్ర అనారోగ్యానికి గురయినట్లు తేలింది. ఇకప్రపంచకప్ తొలిమ్యాచ్‌లోపు టెంబా బవుమా జట్టుతో కలుస్తాడని క్రికెట్ దక్షిణాఫ్రికా చెపుతోంది. ఆఫ్ఘనిసానంతన్; న్యూజిలాండ్ తోజరిగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లకు టెంబా బవుమా దూరం అయ్యాడు. శుక్రవారం ఆఫ్ఘన్‌తో ఆడే తొలి వార్మప్‌మ్యాచ్ రెండోతేదీ న్యూజిలాండ్‌తో రెండో మ్యాచ్ ఆడుతుంది. వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఢిల్లీ వేదికగా శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే భారత్‌చేరిన దక్షిణాఫ్రికా టీమ్ తిరువనంతపురంలో ముమ్మరసాధనచేస్తోంది. వన్డే కప్‌కోసం దక్షిణాఫ్రికా జట్టును ముందుగా టెంబా బవుమా, గెరాల్డ్ కోయిట్జీ,క్వింటన్ డీకాక్, రీజా హెన్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, ఆండిలే పెహ్లుక్వాయో, కేశవ్‌మహరాజ్, ఎయిడెన్ మార్‌క్రమ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, లిజాడ్ విలియమ్స్, కగిసో రబాడా, టబ్రెజ్ షంసీ, రాసీవన్‌డర్‌డస్సెన్‌లు ఉన్నారు.




## ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరో పతకం

**హ్యాంగ్‌ఝౌ(చైనా):** ఆసియా క్రీడల్లో ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కు మరోప తకం దక్కింది. వ్యక్తిగత డ్రెస్సేజ్ విభాగంలో అనుష్ గార్వాలా కాంస్యపతకంతో విజేతగా వచ్చాడు. ఆసియా క్రీడల్లో వ్యక్తిగత డ్రెస్సేజ్ ఈవెంట్‌లోభారత్‌కు ఇదే తొలిపటకం. ఈక్వెస్ట్రియన్‌లో ఇప్పటికే భారత్ బంగారుపతకం సాధించింద.ఇ సుదీర్తి హాజెలా, హృదయ్ విపుల్ అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతోకూడిన భారత బృందం ఈక్వెస్ట్రియన్‌లో డ్రెస్సేజ్ ఈవెంట్‌లో గెలిచి పసిడిపతకం సొంతంచేసుకున్నారు. ఇక టెన్నిస్‌లో పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాకేత్ మైనేని, రామ్‌కుమార్ రామనాథన్‌లు స్వర్ణపతకానికి అడుగుదూరంలో నిలిచారు. సెమీఫైనల్‌లో కొరియా జోడీ సోనోన్‌వూ క్వాన్, సియోంచన్‌పై 6-1, 6-7,10-0 తేడాతో విక్టరీ నమోదుచేసి ఫైనల్స్‌కు దూసుకువెళ్లింది. కాగా ఆసియా క్రీడల్లో భారత్ ఆరుస్వర్ణపతకాలు సాధించింది. ఎనిమిది సిల్వర్, 11 రజతం పతకాలతో మొత్తం 25 పతకాలతో ప్రకాశిస్తే చైనా మొత్తం 167 పతకాలతోను, కొరియా 86 పతకాలు, జపాన్ 78 పతకాలతో మొదటిమూడుస్థానాల్లో నిలిచాయి.




## వాణిజ్యం

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 28:** దేశీయంగా బంగారం రిటైల్ ధరలు గతంలో ఎన్నడూ చూడని విధంగా గురువారం తగ్గాయి. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.600 తగ్గింది. చెన్నైలో రూ.54,100, ముంబైలో రూ.53,900, ఢిల్లీలో రూ.54,050, కోల్‌కతాలో రూ.53,900, కేరళలో రూ.53,900, వడోదరలో రూ.53,950, జైపూర్‌లో రూ.54,050, కోయంబత్తూరులో రూ.54,100, మధురైలో రూ.54,100, సూరత్‌లో రూ.53,950, నాసిక్‌లో రూ.53,930, బళ్లారిలో రూ.53,900, గురుగావ్‌లో రూ.54,050, నోయిడాలో రూ.54,050 వద్ద రిటైల్ మార్కెట్లలో విక్రయాలు జరిగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.650 మేర తగ్గింది. చెన్నైలో రూ.59,020, ముంబైలో రూ.58,800, ఢిల్లీలో రూ.58,950, కోల్‌కతాలో రూ.58,800, కేరళలో రూ.58,800, వడోదరలో రూ.58,850, జూపూర్‌లో రూ.58,950, కోయంబత్తూరులో రూ.59,020, మధురైలో రూ.59,020, సూరత్‌లో రూ.58,850, నాసిక్‌లో రూ.58,830, బళ్లారిలో రూ.58,800, గురుగావ్‌లో రూ.58,950, నోయిడాలో రూ.58,950 వద్ద ఉన్నాయి. ఎపి, తెలంగాణ నగరాలైన విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, తిరుపతి, విశాఖ, విజయవాడ, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,900లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.58,800లుగా ఉంది. ఇదే క్రమంలో వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి రూ.500 తగ్గి 76,500 రూపాయలుగా కొనసాగుతున్నాయి.



## ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిపివేత

**హాంకాంగ్, సెప్టెంబరు 28:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన చైనా స్థిరాస్తి దిగ్గజం ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్‌ను గురువారం హాంకాంగ్ మార్కెట్లో నిలిపివేశారు. మరో రెండు అనుబంధ సంస్థల షేర్ల ట్రేడింగ్‌ను కూడా సస్పెండ్ చేసినట్లు హాంకాంగ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రకటించింది. భారీ ఎత్తున పేరుకుపోయిన రుణ బకాయిలను కంపెనీ పునర్వ్యవస్థీకరించుకునే అవకాశాలు కన్నగిల్యానే విశ్లేషణలు వెలువడుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. అయితే తాజా సస్పెన్షన్‌కు కారణమేంటనే విషయాన్ని మాత్రం కంపెనీ, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెల్లడించలేదు. జూన్ ముగిసే నాటికి ఎవర్‌గ్రాండ్‌కు 328 బిలియన్ డాలర్ల రుణ బకాయిలున్నాయి. ఈ మేరకు ఆయా రుణదాతలతో జరుపుతున్నా, పునర్వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. విదేశీ రుణదాతలతో జరుపుతున్న చర్చలు డోలాయమానంలో పడ్డాయని గత ఆదివారం కంపెనీ తెలిపింది. చైనాలో కంపెనీకి చెందిన ఓ ప్రధాన అనుబంధ సంస్థలపై ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించడమే అందుకు కారణమని వెల్లడించింది. 'చైనా ఎవర్‌గ్రాండ్ న్యూ ఎనర్జీ వెహికల్ గ్రూప్', 'ఎవర్‌గ్రాండ్ ప్రాపర్టీ సర్వీసెస్ గ్రూప్' షేర్ల ట్రేడింగ్ కూడా తాజాగా నిలిచిపోయాయి. రెండేళ్ల క్రితం ఎవర్‌గ్రాండ్ రుణ చెల్లింపులు చేయలేకపోయింది. దీనిపై ఇటీవలే చైనా పోలీసులు తొలిసారి కంపెనీపై క్రిమికల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది జరిగిన కొన్ని వారాల్లోనే రెండోసారి ఎవర్‌గ్రాండ్ షేర్ల ట్రేడింగ్ నిలిచిపోవడం విశేషం. చైనాలో ఎవర్‌గ్రాండ్ ప్రధాన యూనిట్ అయిన హెంగ్డా రియల్ ఎస్టేట్ ఇటీవల 4 బిలియన్ యువాన్ల చెల్లింపులను చేయలేక చేతులెత్తేసింది. అయితే దీన్ని పరిష్కరించుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి పనిచేస్తున్నట్లు సోమవారం కంపెనీ వెల్లడించింది. ఈ యేడాది తొలి అర్ధభాగంలో ఎవర్‌గ్రాండ్ నష్టాలు గణనీయంగా తగ్గినట్లు ఇటీవలే కంపెనీ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఈ యేడాది ప్రారంభంలో చైనా స్థిరాస్తి విపణిలో వచ్చిన స్వల్పకాలం గిరాకీ వల్లే ఆదాయం పెరిగి నష్టాలు తగ్గాయని కంపెనీ తెలిపింది. కానీ నాటి నుంచి కంపెనీని మళ్లీ ప్రతికూల పరిణామాలు వెంటాడుతూ వస్తున్నాయి. రుణ పునర్వ్యవస్థీకరణ చర్చల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం, ప్రభుత్వ దర్యాప్తులు వంటి పరిణామాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల నుంచి ఒత్తిడి ఎక్కువైంది. కంపెనీ మనుగడ కోసం కొత్త ప్రణాళికలతో ముందుకు రాలేకపోతే, మూసివేయాలని వారంతా ఒత్తిడి చేస్తున్నారు.





## బ్యాంకింగ్ షేర్లు రయ్‌రయ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ రంగబ్యాంకులు తమ పనితీరులో గణనీయమైన పురోగతిని సాధించాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీపడుతూ తమ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తున్నాయి. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం రిస్క్‌తో కూడుకున్నప్పటికీ, ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల షేర్లు గత యేడాది కాలంలో 250 శాతం రాబడిని అందించాయి. ఈ క్రమంలో బ్యాంకు అత్యధిక వడ్డీ రేటును పరిశీలిస్తే 7-8శాతంగా ఉంది. అంటే ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుంటే వడ్డీ తర్వాత కూడా లక్ష రూపాయల వాస్తవ విలువ ఏ మాత్రం మారకుండా లక్షగానే ఉంది. గత యేడాది కాలంలో బ్యాంకు ఆఫ్ బరోడా షేర్లు 55శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. మార్కెట్లో స్టాక్ రూ.214.75 వద్ద ముగిసింది. అంటే ఒక్క యేడాదిలో రూ.లక్ష పెట్టుబడి రూ.1,55,000గా మార్చింది. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాక్ యేడాదిలో 112 శాతం రాబడిని పెట్టుబడిదారులకు అందించింది. అంటే ఒక్క యేడాదిలో లక్ష రూపాయల పెట్టుబడి రూ.2.12లక్షలుగా మారిపోయాయి.




## సెల్లెకార్ గాడ్జెట్స్ లిస్టింగ్ ఖేష్

**ముంబై, సెప్టెంబరు 28:** ఇటీవలి కాలంలో చిన్న చిన్న ఐపిఒలు కూడా ఊహించని రీతిలో మంచి లాభాలను అందిస్తున్నాయి. ఏకంగా తొలిరోజే తమ ప్రతాపం చూపిస్తూ ఇన్వెస్టర్లకు మంచి రాబడిని, విలువను తెచ్చిపెడుతున్నాయి. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ మార్కెట్లో గురువారం ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లో లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర రూ.92 గా నమోదైంది. అరంగేట్రం చేసిన కొద్ది సేపటికే ఇన్వెస్టర్లు కొనుగోలుకు ఎగబడడంతో స్టాక్ ధర 5శాతం పెరిగింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో లిస్టింగ్ అయిన స్టాక్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.87-92గా ఉన్నాయి. ప్రస్తుతం స్టాక్ ధర రూ.96.60 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒ 15 సెప్టెంబరు 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి, సెప్టెంబరు 20న ముగిసింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే పెట్టుబడిదారులు కనీసం రూ. 1,10,400 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.50.77 కోట్లను సమీకరించింది. ఐపిఒ కొనసాగిన తీరును గమనిస్తే, ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన రావడంతో 116 సార్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. సెల్లెకార్ గాడ్జెట్స్ ఐపిఒలో రిటైల్ కోటా 124.08 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 176.54 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 57.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ పూర్తయిన తర్వాత ప్రమోటర్ల వాటా కంపెనీలో 69.95 శాతం నుంచి ప్రస్తుతం 51.54 శాతానికి తగ్గింది.





## అమెజాన్‌కు 'అమెరికా ఎఫ్‌టిసి' షాక్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** ఇ-కామర్స్ దిగ్గజంగా అమెజాన్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అయితే అది కాస్తా ప్రత్యర్థులను అణగదొక్కుతూ గుత్తాధిపత్యాన్ని చలాయిస్తోందని ఆరోపణలు ఇచ్చాయి. ఈ వ్యవహారంపై అమెరికా యాంటీట్రస్ట్ రెగ్యులేటరీ కోర్టులో దావా వేసింది. 'ఆన్‌లైన్ ఇ-కామర్స్ ఇండస్ట్రీలో ఆధిపత్యం కోసం అమెజాన్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతోంది. తన వ్యూహాలతో బలవంతంగా ప్రత్యర్థులను ఇబ్బంది పెడుతోంది. వీటికి సంబంధించిన వివరాలను మా ఫిర్యాదులో పేర్కొన్నాము' అని ఫెడరల్ ట్రేడ్ కమీషనర్ ఛైర్ లీనా ఖాన్ తెలిపారు. తమ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయ్యి, మరో చోట తమ ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తున్న కంపెనీల ర్యాంకింగ్‌ను అమెజాన్ డౌన్ గ్రేడ్ చేస్తోందని ఆమె ఆరోపించారు. ఆయా ప్రొడక్ట్స్‌ను ప్రైమ్ కస్టమర్లకు చూపించేందుకు ఖరీదైన ప్లాన్స్ కోసం సైనప్ చేయాల్సిందిగా విక్రేతలను బలవంతం చేస్తోందని ఎఫ్‌టిసి తన ఫిర్యాదులో వెల్లడించింది. 'యుఎస్ యాంటీట్రస్ట్ చట్టం చరిత్రలో ఒక్క కేసుతో ఎక్కువ మందికి మేలు చేసే సామర్థ్యం ఈ దావాకు ఉంది' అని ఎఫ్‌టిసికి చెందిన బ్యూరో ఆఫ్ కాంపిటీషన్ డిప్యూటీ డైరెక్టర్ జాన్ న్యూమాన్ అన్నారు. అయితే ఈ ఆరోపణలను అమెజాన్ తిరస్కరించింది. పోటీదారుల నుంచి వినియోగదారులను రక్షించాల్సిన తన లక్ష్యాన్ని ఎఫ్‌టిసి విస్మరించిందని అమెజాన్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ జపోల్స్కీ కౌంటర్ ఇచ్చారు.




### ఇన్ఫోసిస్ 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' నేడే షురూ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** దేశంలోని రెండవ అగ్రగామి టక్ కంపెనీల్లో ఒకటి ఇన్ఫోసిస్. ఇందులో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులు కంపెనీ చెప్పిన మాట నిలబెట్టుకుంటుందా, లేదా అనే ఆందోళనలో ఉన్నారు. ఇన్ఫోసిస్ సెప్టెంబరు 29 నుంచి 'ఫెర్ఫార్మెన్స్ రివ్యూ సైకిల్ అక్టోబర్ 2023' ని ప్రారంభించబోతోంది. కంపెనీ మేనేజర్లకు అంతర్గతంగా పంపిన ఇ-మెయిల్ విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల పని తీరున నేటి నుంచి లెక్కించనున్నారు. దీనికి సంబంధించిన రేటింగ్‌లు డిసెంబర్ మొదటి వారంలోపు వ్యక్తిగత ఉద్యోగులకు తెలియ చేయబడతాయి. అయితే గడచిన త్రైమాసికానికి సంబంధించిన జీతాల పెంపులు ఇంకా చెల్లించలేదని కంపెనీకి చెందిన నలుగురు ఉద్యోగులు ఒక కథనంలో




వెల్లడించారు. సెప్టెంబరుతో రెండవ త్రైమాసికం ముగుస్తూ కొత్త అప్రైజర్ సైకిల్ మొదలవుతున్నప్పటికీ, టెక్‌దిగ్గజం గతంలో ఇవ్వాల్సిన హైక్స్, ఇంక్రిమెంట్లను చెల్లించలేదని ఉద్యోగులు వాపోతున్నారు. అక్టోబరు 2021 నుంచి సెప్టెంబరు 2022 వరకు టెక్కీలు జీతం పెంపును పొందలేదు. ఇది కాకుండా పెండింగ్‌లో ఉన్న పెంపు నుంచి వచ్చే డబ్బు రాబోయే ఇంక్రిమెంట్ సైకిల్‌తో కలుపబడుతుందా, లేదా వదిలివేయబడుతుందా అనేదానిపై కూడా ఉద్యోగులకు స్పష్టతలేదు. సాధారణంగా జూన్-జులై నెలల్లో కంపెనీలు పనితీరు ఆధారంగా పెంచిన జీతాలను ఉద్యోగులకు అందిస్తుంటాయి. అయితే ఒక ఉద్యోగి వెల్లడించిన సమాచారం ప్రకారం, సెల్ఫ్ అచీవ్‌మెంట్స్, పర్ఫామెన్స్ త్వరలో అందించాల్సి ఉందని తెలిపారు. గత యేడాది కూడా ఈ ప్రక్రియ జరిగిందని, రేటింగ్స్ కూడా ఇచ్చారని చెప్పాడు. కానీ ఇప్పటి వరకు దానికి సంబంధించిన పెంచిన జీతాలు ఇప్పటి వరకు అందలేదని వెల్లడించాడు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వార్షిక వేతనాల పెంపును పరిశీలిస్తున్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ తెలిపారు. వ్యాపార అనిశ్చితులు, సవాళ్లు కొనసాగుతున్న వేళ మరికొన్నాళ్లు ఐటి పరిశ్రమ ఒడుదుడుకుల్లో ఉంటుందని అన్నారు. కంపెనీల ఆదాయాలు, వ్యాపార మార్జిన్లు కూడా భారీగా ప్రభావితం కావడంతో వేతనాల పెంపులను కంపెనీలు తాత్కాలికంగా వాయిదా వేస్తూ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఈసారైనా ఇచ్చిన మాట కంపెనీలు నిలబెట్టుకుంటుందో లేదో చూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.